

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 258 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, డిసెంబర్,20, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




### అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు

## అసెంబ్లీ ముందు కాంగ్రెస్ నేతల ధర్నా

హైదరాబాద్,డిసెంబర్,19 ,తెలంగాణ పత్రిక : అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరే కి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క.అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. షాను బర్థరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది.

### పార్లమెంట్ వద్ద

# గందరగోళం



- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

**న్యూఢిల్లీ,డిసెంబర్19:** పార్లమెం ట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెల కొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయా లయ్యాయి. ఆయనను హుటా హుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది.

పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈక్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్,ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధానిమోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్‌సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేనుమెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదుచేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేతరాహుల్ గాంధీస్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు.

### 'బలగం' మొగిలయ్య

## కన్నుమూత

బలగం సినిమాతో గుర్తింపు పొందిన జానపద కళాకారుడు మొగిలయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత...



హైదరాబాద్,డిసెంబర్,19 ,తెలంగాణ పత్రిక : 'బలగం' సినిమాతో గుర్తింపు పొందిన జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలియ్య.. వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. కొన్ని రోజులుగా ఆయన గుండె, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దాంతో మొగిలయ్య చికిత్స కోసం నటుడు చిరంజీవి, 'బలగం' మూవీ దర్శకుడు వేణు చేయూత అందించారు. ఇటీవల ఆయన ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని సంరక్ష ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు కన్నుమూశారు. కాగా, 'బలగం' సినిమాలో క్లైమాక్స్‌లో వచ్చే భావోద్వేగభరితమైన పాటను ఆలపించి మొగిలయ్య ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ మూవీ ఘన విజయం సాధించడంతో మొగిలయ్యకు మంచి గుర్తింపు వచ్చింది.

## అప్పులపై బిఆర్ఎస్ చెప్పేవన్నీ అవాస్తవాలే

### - ఉమ ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్,డిసెంబర్,19 ,తెలంగాణ పత్రిక :** అప్పులపై బిఆర్ ఎస్ నేతలు చేబుతున్నవన్నీఅబద్ధాలేనని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.. వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకున్న కెసిఆర్ ప్రభుత్వం వాటిని మాత్రం వెల్లడించడం లేదని చెప్పారు.. ఆర్థిక పరిస్థితిపై నేడు అసెంబ్లీలో నేడు జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్టాడతూ, బిఆర్ఎస్ చేసిన అప్పులపై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పులు రూ 52 వేల కోట్లేనని స్పష్టం చేశారు.బద్ధాలు చెప్పడం బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని,తిమ్మిని బమ్మిని చేయడంలో హరీశ్ రావు సిద్ధహస్తుడంటూ విరుచుకుపడ్డారు భట్టి ..తాము అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆర్థిక పరిస్థి తిపై శ్వేతపత్రం విడుదల చేశామని పేర్కొ న్నారు. రాష్ట్రం మొత్తం అప్పు రూ.6 లక్షల 71 వేల కోట్లు అప్పు ఉందని ఆయన తెలిపారు.అప్పులపై హరీష్‌రావు ఆరోపణలు చేశారని..ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు చెప్పడం ఆయనకే చెల్లిందని ఫైర్ అ య్యారు. కెసిఆర్ ప్రభుత్వం తమకు వారస త్వంగా ఇచ్చిన పెండింగ్ బిల్లుల విలువే రూ.40వేల 150 కోట్లు ఉన్నాయని అన్నారు.

### తెలంగాణ అసెంబ్లీలో

## ఆగని మంటలు..



హైదరాబాద్,డిసెంబర్,19 ,తెలంగాణ పత్రిక : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. అధికార, విపక్ష సభ్యుల మధ్య గురువారం మాటల యుద్ధం కొనసాగింది. సభా కార్యకలాపాలపై సరిగ్గా సమాచారం ఇవ్వడం లేదని.. ఎలాంటి సమాచారం లేకుండానే ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విపక్షాలు తీవ్ర అసహనం వ్యక్తం చేశాయి. సభ నడిపే తీరు ఇది కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలపగా.. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. సభ్యులకు కనీసం సమాచారం లేకుండా ఎలా మాట్లాడుతారని.. బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య అసెంబ్లీలో తీవ్ర వాగ్వాదం జరిగి సభలో గందరగోళం నెలకొంది. కాగా, విపక్షాల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. 'సభ నిర్వహణలో కొంత సమాచారం లోపం జరిగింది.

## ఓఆర్ఆర్ టెంటర్లపై సిట్ విచారణకు రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,డిసెంబర్,19,తెలంగాణ పత్రిక :**కాంగ్రెస్నిర్ణయాల వల్లే రాష్ట్రానికి 65 శాతం ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయంగా హైదరాబాద్ రాణించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సిన పనులన్నీ చేస్తోందని తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్లపై చాలా కాలంగా చర్చ జరుగుతోందని.. కొంతమందికి లబ్ధి చేకూర్చడానికే టెండర్లు కట్టబెట్టారని అన్నారు. అంతేకాదు.. టెండర్లపై సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హరీష్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేస్తామని అన్నారు.ఎన్నికల ముంగిట ఓఆర్ఆర్‌ను 30 ఏళ్ల పాటు లీజ్‌కు ఇవ్వటంపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరిగింది. వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్ర ముఖ చిత్రమే మారిపోయింది. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగింది. నిర్ణయాల వల్లే ఆదాయం పెరిగింది. రాష్ట్ర బడ్జెట్ రూ.2 లక్షల కోట్లకు పైగా పెరిగిందంటే.. కాంగ్రెస్ నిర్ణయాలే కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## నల్గొండ జిల్లా నీటి సమస్యపై సభలో ప్రస్తావన

**హైదరాబాద్,డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక:** అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు జోక్యం చేసుకుని మంత్రులే ప్రశ్నలు వేస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని అన్నారు. దీంతో వారి మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఏ హోదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. మంత్రులు రాజకీయ ప్రసంగాలు మాని సమాధానాలు సూటిగా చెబితే రోజుకు పది ప్రశ్నలకు సమాధానాలు వస్తాయని, ప్రస్తు తం మూడు ప్రశ్నలకే సభాసమయం సరిపో తుందని ఈ సందర్భంగా హరీశ్‌రిప్లయ్ ఇచ్చా రు. మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నలకు హరీశ్‌రావు అభ్యంతరం తెలిపారు. కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని హరీశ్‌రావు అన్నారు. కొత్త సంప్రదాయన్ని సభలో తీసుకురావద్దని స్పీకర్ ప్రసాద్‌ను హరీశ్ కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని హరీశ్‌రావు విమర్శించారు.

### ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో

# ఏ1గా కేటీఆర్...

## కేసు నమోదు చేసిన ఏసీబీ...

**హైదరాబాద్,డిసెంబర్,19,తెలంగాణ పత్రిక :** ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గాఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు.ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారా లపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9,10,11,12వ సీజన్లకార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. "అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా" అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు,ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది.



# నూతన మెనూ ప్రకారం భోజనం వండాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**-ఆహారంలో నాణ్యత తగ్గితే తగ్గితే... కఠిన చర్యలు తప్పవు.**
**- విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ మల్లూరు క్రాంతి.**
**-వంటలపై కలెక్టర్ సంతృప్తి.**
**-మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్.**



సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 19 తెలంగాణ పత్రికప్రభుత్వ గురుకుల పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా భోజనాలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జోగిపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా రుచిగా , క్వాలిటీగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం జోగిపేటలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను ఆమె అకస్మీకంగా తనిఖీ చేసి, విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి, నాణ్యత పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ రోజు మాదిరిగానే ప్రతి రోజు విద్యార్థులకు భోజనం ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని, వంటకు ఉపయోగించుకునే సామాగ్రిని, పప్పు దినుసులు, బియ్యం, వంట నూనేలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి పాఠశాలలోని వసతులు, విద్యాబోధన విషయాలను, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో ఏ మాత్రం క్వాలిటీ తగ్గించినా ఊరుకునేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. హస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం మెనూలో కొన్ని మార్పులను చేసిందన్నారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన మోనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు



తీసుకుంటామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, కేర్ టేకర్ లు భోజనం వండే సమయంలో, విద్యార్థులు భోజనం చేసే టైంలో కిచెన్ షెడ్యూల్ డైనింగ్ హాల్‌లో ఉండాలన్నారు. వంట చేస్తున్న సందర్భంలో హెడ్ క్యాప్‌ను ధరించాలని, వడ్డించే సమయంలో చేతులకు గ్లౌస్‌లు వేసుకొవాలని, ఇలా అన్ని సందర్భాల్లో శుభ్రతను పాటించాలని కలెక్టర్ వసతిగృహం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో పాండు, మండల ప్రత్యేకాధికారి గీత ఎంపీడీవో రాజేష్, ఎంఈవో కృష్ణ, ఇంచార్జీ ప్రిన్సిపాల్ సౌజన్యతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హుజురాబాద్ చివరి ఆయకట్టు వరకు సాగునీరంధిస్తం వొడితలప్రణవ్

**- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుంది**
**- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 19)**హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని,రైతులకు సాగునీరు కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అయన తెలిపారు.

# ఏజెన్సీలో ఆదివాసి చట్టాలను గిరిజనేతులకు తాకట్టు పెడుతున్న తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..

**- రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర....**

**వెంకటాపురం( తెలంగాణ పత్రిక )డిసెంబర్ 19ఌ**-జిఎస్పి ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసులు రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగో రోజు జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర ప్రారంభించి మాట్లాడుతూ ఆదివాసి చట్టాలను గిరిజనేతులకు తాకట్టు పెడుతున్న ములుగు జిల్లా వెంకటాపురం తాసిల్దారును తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు పై అక్రమ బవులంతస్తులు నిర్మిస్తుంటే గిరిజనేతరులపై 145 సెక్షన్ ఎందుకు ఈంచలేదని ఆయన మండిపడ్డారు.గత 20 సంవత్సరాల నుండి ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు ఎలా 145 సెక్షన్ ఎలా పెడతారు అని ఆయన మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతమైన ఐదో షెడ్యూల్ భూభాగంలో పనిచేస్తున్న గిరిజనేచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో బడా గిరిజనేతరుడు అక్రమ భవులంతస్తులు నిర్మిస్తుంటే అధికారులు నిదురపోతున్నారా మాకు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు ఆదివాసీల ఓట్లతోని గెలిచిన ఆదివాసి ఎమ్మెల్యేలు కూడా నాలుగు రోజుల నుండి దీక్షలు చేస్తున్నప్పటికీ కూడా ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరంగా ఉన్నదని ఆయన అన్నారు ఆదివాసీలపై కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యమా లేదంటే ఆదివాసీలతోనే దండయాత్ర కూడా సిద్ధమని త్వరలోనే వెంకటపురం మండల కేంద్రాన్ని బంద్ పిలుపు ఇస్తామని ఆయన హెచ్చరించారు మేము ఎలాంటి కేసులు కైనా తెగించైనా ఆదివాసి ఉద్యమాన్ని ఆదివాసులను కాపాడుకుంటామని ఆయన అన్నారు 1/70 చట్టాన్ని ఈ రెవిన్యూ అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ముక్తకంఠంతో మండిపడ్డారు వలస గిరిజనేతర్లను గో బ్యాక్ అని ఆయన మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల స్థితిగతులను ములుగు జిల్లాలో ఉన్న ములుగు జిల్లా కలెక్టర్ గారు ఐటిడిఏ పిఓ గారు పర్యవేక్షణ చేయాలని లేదంటే ఆదివాసి ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరులకు ప్రభుత్వ భూములపై వెంకటాపురం తాసిల్దారు ఎలా పట్టాలిచ్చారని ఆయన ప్రశ్నించారు ఒక ఆదివాసులు సాగు భూమిని కూడా అడ్డుకుంటున్నారంటే రాజకీయ బలంతో ఆదివాసి చట్టాలను నిమ్మకు నీరు ఎట్టినట్లు ఎవరిస్తున్నారని ఆయన ఆరోపించారు కొమరం భీమ్ ఆదివాసులకు అన్యాయం చేస్తే మాత్రం వెంకటాపురం మండల కేంద్రంలో వలస గిరిజ నేతల భరతం పడతామని ఆయన




మండిపడ్డారు ఆదివాసీలు భారత రాజ్యాంగంలో చట్టాలు ఉన్నప్పటికీ ఈ నీచమైన రాజకీయ పార్టీలు తుంగలో తొక్కుతున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు ఈ రేవంత్ రెడ్డి ఆదివాసుల పక్షాన పని చేయలేని పక్షంలోని ఇలాంటి ఉద్యమాలు కొనసాగుతున్నయని ఆయన అన్నారు కొమరం భీమ్ కాలనీ ఆదివాసి లకు న్యాయం జరగకపోతే మాత్రం రేపు జరగబోయే సర్పంచి ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని ఆయన ఆదివాసులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొమురం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఆర్టీసీ బంపర్ ఆఫర్

**- ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థుల విజ్ఞాన విహార యాత్రల కోసం ఆర్టీసీ వారి స్పెషల్ బస్సులు.**
**- హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్.**





**హుజురాబాద్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)**ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టీజీస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి అని సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ మరియు పల్లె వెలుగు వంటి బస్సులు కెపాసిటీ బట్టి వినియోగించుకోవచ్చు. ఇట్టి అవకాశాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వినియోగం చేసుకోవాలి. ఆర్టీసీ బస్ లో ప్రయాణం సురక్షితం అని హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ గారు తెలిపారు.మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్: %ణవీ:9959225924,ాు×%:9704833971, ఐలయ్య: 7382848235, చరణ్:9177324963..

# ఎస్ బి ఐ బ్యాంక్ సేవలను ప్రజలందరూవినియోగించుకోవాలి

**-బ్రాంచ్ మేనేజర్ కోరే రమేష్**

**నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా వారు అందించే అన్ని రకాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని నర్సంపేట ఎస్బిఐ ఏసిబి బ్రాంచ్ మేనేజర్ కోరే రమేష్ అన్నారు అన్నదాత మహోత్సవాలలో భాగంగా లింగాపురం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్బిఐ బ్యాంక్ వారు ప్రజలకు అందించే సేవలైన క్రాప్ లోన్స్,మార్టిగేజ్ లోన్స్,కిసాన్ రిన్ సమృద్ధి,అగ్రి ఎంటర్ప్రైజ్ లోన్స్ తదితర లోన్స్ తీసుకోవచ్చని రైతులు వ్యవసాయ ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీలు గురించి అవగాహన పెంచుకోవాలని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు కూడ రుణాలు పొందాలని ఖాతాదారులందరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికి మీ వ్యక్తిగత ఖాతా వివరాలు,వన్ టైం పాస్వర్డ్ చెప్పకూడదని గ్రామ ప్రజలకు రైతులకు వివరించారు అన్నదాత మహోత్సవాలలో భాగంగా రైతులకు సన్మానం చేయడం జరిగింది లింగాపురం గ్రామ రైతులు బ్యాంక్ మేనేజర్ రమేష్ మరియు ఫీల్డ్ ఆఫిసర్ రాజేందర్ గని శాలువాతో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో




లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్,సంతోష్, కరుణాకర్,గ్రామ రైతులు రాజబోయిన దూడయ్య,ఎలుగోయ అశోక్,పోతు శంకర్,గోపతి కుమారస్వామి,కొమురయ్య,ఎల్లయ్య,భూషణబోయిన ఐలయ్య,తాడేం శంకర్,మామిండ్ల సాంబయ్య,మైదం ఎల్లయ్య, నరిగే శ్రీనివాస్,ఒరంగంటి కమలాకర్,రెడ్డబోయిన రాజు,మొగిలి,రాజబోయిన కుమారస్వామి,ఓదెలు, లక్ష్మయ్య,ఐలయ్య,నిమ్మనబోయిన రాజు,తప్పేట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా ఇండియాను వదిలిపోవాలి

**- తొర్రూరు అంబేడ్కరిస్టులు**

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీహెూ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో మాట్లాడుతూ అంబేద్కర్ పేరును ప్రస్తావించడం ఫ్యాషన్ అయిపోయిందని, ఆయన పేరుకు బదులు దేవున్ని తలిస్తే స్వర్గానికైనా వెళతారని అనడం అత్యంత హేయనీయమని,తొర్రూర్ పట్టణ కేంద్రంలో గాంధీ సెంటర్ లో,భాద్యతాయుతమైన పౌరులు,అంబేద్కరిస్టులు, స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అంబేద్కర్ ప్లకార్థులను ప్రదర్శిస్తూ అమిత్ షా వాక్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నవభారత నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబం,వ్యక్తిగత జీవితాన్ని సైతం ధార పోసి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందిస్తే ఆ రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు,పదవిని పొంది ఇప్పుడు ఆయన పేరును ప్రస్తావించడాన్ని శంకించడం సిగ్గుచేటని, ఇటువంటి వెన్నుపోటుదారులకు ఇండియాలో ఉండే నైతిక అర్హతే లేదని, ఇలా అంబెద్కర్ ను ఒక వర్గానికే పరిమితం చేయడానికి చూస్తున్న కుహనా మేధావులు ఆ మహానీయుని గురించి పూర్తిగా చదవాలని పేర్కొంటూ తాను తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి



రాజీనామా చేసి ఈ దేశాన్ని వదిలి తాను భావిస్తున్నట్లు స్వర్గానికే వెళ్లాలని హెచ్చరిస్తూ, లేనిచో భవిష్యత్తులో ఈ నిరసన తీవ్ర స్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది %డ% అంబేద్కరిస్ట్ ఆర్కే, భాస్కర్, మహంకలి మల్లేష్, వేర్పుల మహేష్,వేల్పుగొండ రమేష్, మహాజ్ఞాన సమాజం ఫౌండర్ సెక్రటరీ నగేష్ గోవిఅంస, సుంచు మురళి,తలారి అశోక్, శ్రీనివాస్,మహేష్, నాగరాజు, సంకినేని సురేష్,వెంకట్,గుగులోత్,సోమయ్య,మురళీకృష్ణ, యాకన్న తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు .

# కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):**-జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణంలో జీవిస్తున్నందుకు కారణమైన భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో పార్లమెంట్ వేదికగా అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ, కించపరుస్తూ, హేళనగా, దొర అహంకారాన్ని చూపిస్తూ, పదేపదే సభలో దేశ రాజ్యాంగాన్ని అవమానిస్తూ, బాబా సాహెబ్ అంబేద్కర్ ను హేళన చేస్తూ మాట్లాడారని ఆరోపించారు. అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని ఎవరు నిజమైన తూలనాడిన ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, కెవిపిసి జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్, ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిసెల దశరథం, మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, నాయకులు దేవీ సత్తయ్య, ఎడ్ల కిష్టయ్య, గడ్డం సత్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, దేవి పోశం, పుట్ట మధు, చిప్పకుర్తి శ్రీనివాస్, బిఎస్పి నాయకుడు బోస్, పలిగిరి కనకరాజు, పొట్ట మధుకర్, రత్నం బాబురావు, మహేందర్, లింగమూర్తి, రామచందర్ లు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిగా కొనసాగే అర్హత అమిత్ షాకు లేదు

**- నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):**-అంబేద్కర్ పై



అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు తెలిపారు. గురువారం అమిత్ షా వాక్యాలకు నిరసనగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో హెూం మంత్రి అమిత్ షా రాజకీయాలకు అవసరమా అని మండిపడ్డారు. బిజెపి అంబేద్కర్ భావజాలాన్ని అణిచివేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల ఓట్ల కోసమే బిజెపి అంబేద్కర్ జపం చేస్తుందన్నారు. పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ కు వ్యతిరేకంగా



మాట్లాడిన అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కి వ్యతిరేకంగా మాట్లాడేవారు రాజ్యాంగాన్ని గౌరవించినట్లు కాదని, ఆయనకు వ్యతిరేకంగా చూసే పార్టీలకు ఈ దేశంలో పుట్టగతులు ఉండవని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని, వెంటనే ఆయన తన మంత్రి పదవి రాజీనామా చేసి, స్వర్గానికి వెళ్తే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధికార ప్రతినిధి కొండకర్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు జునుగూరు లక్ష్మణ్, దావ రాకేష్ లు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల కళాశాలకు రెండు గ్లీజర్లు వితరణ

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్**

**చొప్పదండి, తెలంగాణ పత్రిక,డిసెంబర్ 19** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలకు రెండు గీజర్లను మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ వితరణగా అందజేశారు ఈ మేరకు పేరెంట్స్ కమిటీ సభ్యులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను కలిసి తమ పిల్లలు చలిలో స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని చలి విపరీతంగా ఉందని తెలుపగా ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ ను విద్యార్థులకు గీజర్ అందజేయాలని ఆదేశించారు వెంటనే ఆయన స్పందించి గురుకుల బాలికల విద్యార్థుల కోసం 50 లీటర్ల కెపాసిటీ గల రెండు గ్లిజర్లను గురుకులానికి అందజేశారు. గురువారం కళాశాల ప్రిన్సిపల్ స్వాతికి రెండు గీజర్లను అందజేశారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు




విద్యార్థులకు భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు బండారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కి వినతి పత్రం అందించిన హసన్పర్తి ఎంజిఎఫ్ కమిటీ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం నియమించబడిన రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాల కు విద్యా ఉద్యోగం రాజకీయ రంగాలలో అవకాశాలు వచ్చేలా వర్గీకరణ చేయాలని ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ జడ్జిమెంట్ ఆధారంగా ఎస్సీల జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేయాలని హసన్పర్తి మండల ఎంజీఎఫ్ మాదిగ జర్నలిస్టు ఫోరం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం జి ఎఫ్ గౌరవ అధ్యక్షులు రాజరపు బిక్షపతి అధ్యక్షులు



సందెల రాజు ఉపాధ్యక్షులు రేణిగుంట్ల దుర్గ ప్రసాద్ సహాయ కార్యదర్శి కోడపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## డాలర్ కల్లలు!

డాలర్ పెత్తనానికి అడ్డుకట్ట వేసి ప్రత్యామ్నాయ కరెన్సీ మార్పిడి వ్యవస్థ వైపు బ్రిక్స్ దేశాలు అడుగులేయడం అమెరికాకు గుబులు పుట్టిస్తోంది. ఇంత కాలం తన ప్రపంచాధిపత్యానికి ఒక సాధనంగా ఉన్న డాలర్ పెత్తనానికి బ్రిక్స్ కూటమి నుంచి మొదటిసారి సవాల్ ఎదురవడంతో అగ్ర రాజ్యం ఉక్రోషంతో ఊగిపోతోంది. అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ట్రంప్ గత వారం చేసిన హూంకరింపులు, బెదిరింపుల్లో ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తున్నది. బ్రిక్స్ దేశాలపై చిందులు వేయడానికి రెండు రోజుల ముందు తెంపరి ట్రంప్ ఇరుగు పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై ఇదే విధంగా హూంకరించాడు. సరిహద్దుల గుండా అమెరికాలోకి ఈ రెండు దేశాలు వలసలను ఎగదోస్తున్నాయని, వాటిని ఆపకపోతే ఆ రెండు దేశాలపై 25 శాతం చొప్పున సుంకాలు విధిస్తానని బెదిరించాడు. అంతేకాదు చైనాపై ఇప్పుడున్న సుంకాలకు అదనంగా మరో పది శాతం విధిస్తానని హూంకరించాడు కూడా. ఇటువంటి బెదిరింపులకు భయపడేది లేదని, మీ ఊరికి మా వూరు ఎంత దూరమో, మా ఊరికి మీ వూరు కూడా అంతే దూరమని గుర్తుంచుకోవాలని ట్రంప్‌ను హెచ్చరించాయి. మెక్సికో, కెనడా సరిహద్దుల గుండా అమెరికాలోకి అక్రమంగా వలసలు వచ్చేవారిలో చాలావరకు కాయకష్టం చేసుకునే శ్రామికులు. వారి శ్రమే లేకుంటే అమెరికాకు ఒక్క పూట కూడా గడవదు. అసలు అమెరికా సౌధమే బానిసల శ్రమ పునాదులపై లేచిందన్న చారిత్రిక సత్యాన్ని ట్రంప్ ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తున్నారు. 2008లో తలెత్తిన మహా ఆర్థిక మాంద్యం తరువాత అమెరికా ప్రపంచాధిపత్యం బీటలువారనారంభించింది. దానిని నిలబెట్టుకోవడం కోసం డాలర్ కేంద్రంగా ఉన్న కరెన్సీమార్పిడి వ్యవస్థ స్విఫ్ట్‌ను అగ్ర రాజ్యం ఒక రాజకీయ సాధనంగా చేసుకుంటోంది. తద్వారా తన మాట వినని వెనిజులా, రష్యా వంటి దేశాల ఆస్తులను స్తంభింపజేస్తూ, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలను నియంత్రించడం వల్లే 'బ్రిక్స్' దేశాలు ప్రత్యామ్నాయం వైపు దృష్టి సారించాల్సి వచ్చింది. పశ్చిమ దేశాల ఆధిపత్యంలోని సొసైటీ ఫర్ వరల్డ్ వైడ్ ఇంటర్ బ్యాంక్ ఫైనాన్షియల్ టెలి కమ్యూనికేషన్ (స్విఫ్ట్)కు ప్రత్యామ్నాయంగా 'బ్రిక్స్ బ్రిడ్జి' ని ఇటీవల కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు తెరపైకి తీసుకొచ్చింది. దీనికి బ్రిక్స్‌లోని రష్యా, చైనా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో బాటు కొత్తగా సభ్యులుగా చేరిన ఇండొనేషియా, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పూర్తి మద్దతు తెలిపాయి. బ్రిక్స్‌లో సభ్యత్వం కోసం క్యూ కడుతున్న వెనిజులా, అర్జెంటీనా వంటి మరో 35 దేశాలు కూడా 'బ్రిక్స్ బ్రిడ్జి'కే మద్దతు తెలిపాయి. ఈ దేశాలు%ౌ% ప్రపంచ జనాభాలో దాదాపు సగం, జిడిపిలో 35 శాతానికిపైగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ వాస్తవికతను పశ్చిమ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. 50 ఏళ్ల క్రితం డాలర్లలో చమురు విక్రయాలు జరిపేందుకు సౌదీ అరేబియాతో కుదుర్చుకున్న 'పెట్రో డాలర్' ఒప్పందం అమెరికాకు అపారమైన లబ్ధి చేకూర్చింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం కుదిరిన ఈ ఒప్పందాన్ని ఆసరాగా చేసుకుని చమురు సంపన్నమైన పశ్చిమాసియాపై పెత్తనం చెలాయించింది. ఆ దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో తలదూర్చింది. డాలర్ పెత్తనాన్ని ప్రశ్నించిన దేశాలను ఆర్థిక ఆంక్షలతో ముప్పుతిప్పలు పెట్టింది. తాజాగా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను బలహీనపరిచేందుకు స్విఫ్ట్‌ను ఒక సాధనంగా ఉపయోగించింది. దీని నుంచి బయటపడేందుకు పుతిన్ చైనా, భారత్ వంటి దేశాలతో సొంత కరెన్సీలో వాణిజ్యం నిర్వహించారు. దీంతో రష్యాపై అమెరికా ఆంక్షలు బెడిసికొట్టాయి. ఇప్పుడు ట్రంప్ చేస్తున్న సుంకాల బెదిరింపు కూడా బెడిసికొట్టక మానదు. ఇతర దేశాలపై సుంకాలు పెంచడం వల్ల దిగుమతులు తగ్గిపోతాయి. దీంతో అమెరికన్లకు చౌకగా వస్తున్న విదేశీ ఉత్పత్తులు ఇకపై చాలా ఖరీదవుతాయి. ఇది అమెరికాలోని మధ్య తరగతిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే బ్రిక్స్ దేశాలతో అమెరికా వాణిజ్య లోటు 43,350 కోట్ల డాలర్లకు చేరింది. అంతేకాదు, మెషినర్ల నుంచి ఔషధాలు, అరుదైన ఖనిజాల కోసం అమెరికా బ్రిక్స్ దేశాలపైనే ఆధారపడుతోంది. ఏ విధంగా చూసినా ఈ సుంకాల పెంపు బ్రిక్స్ దేశాల కంటె అమెరికాకే ఎక్కువ నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని ట్రంప్ గుర్తెరిగి వ్యవహరిస్తే మంచిది.

# అంబేద్కర్ పేరు వింటేనే మనువాదుల గుండెల్లో వణుకు పుడుతోంది అందుకే ద్వేష పూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు

### కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుండి తొలగించాలి

**బెల్లంపల్లి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక** ఎం సిపిఐ యు పార్టీ ఆఫీసులో బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ, నిన్న జరిగిన పార్లమెంటు సమావేశంలో కేంద్రమంత్రి అమిత్ షా మాటిమాటికి అంబేద్కర్ అంబేద్కర్ అంటారు. అని అనడం చాలా బాధాకరంఅని అంబేద్కర్ అంటే ఒక మహోన్నతమైన వ్యక్తిఅని అంబేద్కర్ను ఎవరు కూడా విమర్శించే హక్కు లేదని కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని మతం పేరుతో మనుషులను విభజించి నిచ్చెన మెట్ల తో పైన కూర్చొని మిగత కులాలు మాకు సేవ చేయాలని చెప్పే మనువాద బుద్ధి నిరూపించాడు హోం మంత్రిఅదే మతం అడ్డం పెట్టుకొనిమీరు చదువరాదు, మీకు సంపద ఉండరాదు అనిప్రజల బుర్రలు లో మూడ నమ్మకాలు నూరి పోశారు. 90% దేశ ప్రజలను మతం ముసుగులో మోసం చేశారు.అంబేద్కర్ వల్లే ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజ్యాంగం వచ్చిన తర్వాతే విద్య ను పొందారు..అంబేద్కర్ పోరాటం వలనే దేశ ప్రజలు అందరూ చట్టం ముందు సమానమే అనే అవకాశము కల్గింది.అంతకు ముందు దేవుడి పేరు మీద, ధర్మం పేరుతో , అపచారం, అపచారం అంటూ మనల్ని బీసీ ఎస్సీ ఎస్టీ మ లను చదువరాదు వారికి భూమి మీద హక్కు ఉండరాదు, నిచ్చెన మెట్ల లాగా కుల వ్యవస్థ ను నమ్మాలి.అగ్ర కులాలకు రోజు సేవ చేయాలి.అందుకే బ్రాహ్మణ మణువాది అయిన హోం మంత్రి అంబేద్కర్ మీద ఉన్న ద్వేషాన్ని వెళ్లగక్కారు. ఇదే దేవుడు పేరుతో మమల్ని గుడిలో రానివ్వ కుంటే శూద్రులు అని మమల్ని అవమానం , చిత్ర హింసలు చేస్తుంటే ఏ దేవుడు కాపాడ లేదు.చరిత్ర చదివితే తెలుస్తోంది మన పూర్వీకులు ఎన్ని బాధలు పడ్డారో.దేశ ప్రజలకు స్వేచ్ఛ ను సమానత్వం బోధించిన బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్



పేరును మనువాద మూరు?లకు, ప్రజలందరూ సమానం అనే జ్ఞానం వచ్చే వరకు చెప్తూనే ఉంటామని కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని లేనియెడల ఎం సి పి ఐ యూ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్, అరపెల్లి సతీష్, వెల్తురు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు

# 1 లో డిజిటల్ తరగతుల నిర్వహణకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం

**( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 19)** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటిశ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు – 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించబడింది. ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. "ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు," అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది," అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ




కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్ 1 వ డివిజన్ కార్పొరేటర్ తేజవత్ హుస్సేన్, అనంత రాములు కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.

# గడువులోగా లబ్ధిదారుల ఎంపిక

### -ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే వేగం పెంచండి
### -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండల్ డిసెంబర్ 19**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను గడువులోగా పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను ఆదేశించారు మండల కేంద్రం చౌటాకుర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను గురువారం పరిశీలించారు లబ్ధిదారుల ఇంటి స్థితి గతులతో పాటు లబ్ధిదారురలీ ఫోటోను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు ఈనెల 31 తేదీలోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని సూచించారు గ్రామంలో 890 మంది పక్కా ఇళ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటివరకు వందకు పైగా లబ్ధిదారుల పేర్లను యాప్ లో నమోదు చేశామని పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ కలెక్టర్ కు వివరించారు ఇంటి స్థితిగతులకు సంబంధించి ఇంటి లోపలి ఫోటో ఇంటి బయట లాంగ్ షాట్ ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు సర్వర్ సమస్య వల్ల సర్వేకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీంతో ఆలస్యమవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు సర్వే చేయడంలో ఏ మాత్రం ఆలసత్వం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



పెండింగ్లో పెట్టకుండా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఇందులో ఎలాంటి సిఫారసులకు అవకాశం లేదన్నారు ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న కాశన్న గారి గంగయ్య ఇంటిని కలెక్టర్ వల్లూరి క్రాంతి స్వయంగా వెళ్లి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆందోల్–జోగిపేట ఆర్డీవో పాండు మండల ప్రత్యేక అధికారి బాలరాజు ఇంచార్జ్ తాసిల్దార్ మన్నే కిరణ్ కుమార్. ఎంపీడీవో ఆనంద్ మేరీ. ఆర్ ఐ రాజు. పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్. ఈజీఎస్ క్షేత్రస్థాయి సహాయకురాలు అనురాధ. కాంగ్రెస్ నాయకులు రామా గౌడ్. వర్కల రమేష్. కైసర్ గౌన కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - అరెస్టులతో మాలల ఉద్యమాన్ని ఆపలేరు
### - మాల మహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు

**నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య పిలుపుమేరకు నేడు మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కి వెళ్లకుండామాల మహానాడు జిల్లా నాయకులను నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అర్ధ రాత్రి నుండి ముందస్తు అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేయడానికి మాలలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు తీవ్రంగా ఖండించాడు.ఎస్ సి.వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు 341 ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని దీన్ని జాతీయ ఎస్సి కమిషన్ సైతం వ్యతిరేకించిందని దీనివల్ల దళితుల ఐక్యత దెబ్బతినె ప్రమాదముందని నిజంగా దళితులపై చిత్తశుద్ధి ఉంటే పెరిగిన జనాభా దామాష ప్రకారం 15% నుండి 20%పెంచి దళితుల అభివృద్ధికి కృషి చేయాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైనది.అరెస్ట్ ఐన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్, డివిజన్ అధ్యక్షులు పత్రీ కుమార్, నర్సంపేట మండల అధ్యక్షులు అశోద నర్సింగం, నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి కుమార్, కారు కర్ణాకర్, తదితరులు ఉన్నారు.







# అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత



**చొప్పదండి,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 19** చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు పట్టణానికి చెందిన కీ. శే. కటకం కమల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కటుకం భూమయ్య, రమాదేవి–మల్లిఖార్జున్, సాయిరాం రూ 54,054/- తాదూరి రాజేశ్వరి – వెంకటి కుమారులు తాదూరి రామకృష్ణ, శివక్రిష్ణ కుటుంబ సభ్యులు రూ 5,116/- ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు.వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి



కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్న%శీ% మునిందర్, ఎలిగేటి రాములు, బొడిగె వెంకన్న, పోరండ్ల భాస్కర్, బత్తిని ప్రశాంత్, మరిమడ్ల రాజిరెడ్డి, దూస రాము, శివ, స్వాములు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 19:–** గురువారం పట్టణంలోని భాగ్యనగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్ లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, స్వంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించినరసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

### -ప్రారంభించిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల



**తిరుపతి రెడ్డి నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** నల్లబెల్లి మండలం మామిళ్ళ వీరయ్య పల్లె గ్రామంలోనర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుపూరి జ్యోతి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్ నాయకులు జిల్లా మునేందర్ మామిళ్ళ వీరయ్య పల్లి గ్రామ అధ్యక్షులు చెంచు కుమారస్వామి రుద్రగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర తిరుపతి నాయకులు నల్లగొండ సుధాకర్ మాజీ ఎంపిటిసి రవీందర్ రాజిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ బోర్డర్ ను తనిఖీ చేసిన ఏ ఓ

మఠంపల్లి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్ గురువారం మట్టపల్లి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి రికార్డ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పేదవీడు లోగల పురుగు మందుల షాప్ ను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏ ఈ ఓ శ్యామ్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు బస్సుల సంఖ్యను పెంచి సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వున్న గ్రామాలకు బస్సులు నడపాలని డిపో వినతి పత్రం

**-కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల, డిసెంబర్ 19.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టిసి డిపో మేనేజర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.రవి గౌడ్ మాట్లాడుతూ కళాశాలల పాఠశాలల సమయంలో పొద్దున ,సాయంత్రం విద్యార్థుల కోసం అధికంగా బస్సులు నడిపించాలని సమయానికి నడిపించాలని విద్యార్థులు సాయంత్రం వేళలో రెండు మూడు గంటలు బస్సుల కోసం ఎదురు చూస్తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని గంటలు బస్ స్టాప్ లో విద్యార్థులు ఎదురుచూస్తూ ఉంటే వాళ్ళు ఇంటికి వెళ్లి ఎప్పుడు చదువుతారు అని ప్రశ్నించారు, బస్సుల సంఖ్యను పెంచి సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వున్న గ్రామాలకు బస్సులను నడిపించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.విద్యార్థులకు బస్సులలో నిలబడడానికి కూడా ప్లేస్ ఉండటం లేదని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని. తొందరలోనే అకాడమిక్ ఇయర్ ముగుస్తుందని విద్యార్థులకు పరీక్ష సమయాలకు సరైన టైంలో అత్యధికంగా బస్సులు నడిపించాలని ఇప్పటికీ కొన్ని గ్రామాలకు



బస్సులు వెళ్లడం లేదని అలాంటి గ్రామాలకు కూడా బస్సులు నడిపించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున ఈరోజు ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ . నాయకులు, నవీన్, ముగ్దం అనిల్ గౌడ్, తడిగోపుల వినయ్, సామల శ్రీకాంత్, శ్రీనివాస్, దేవరాజు. తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి





**-టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవి మాదిగ**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 20ఏబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవి మాదిగ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న వారి ఆదేశాల మేరకు గురువారం మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామంలో బైక్ ర్యాలీని జండా ఊపీ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మేళ్లచెరువు మండల అధ్యక్షులు కుక్కల సుధాకర్ ఆధ్వర్యంలో కందిబండ గ్రామంలో బైక్ ర్యాలీ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లేటి లక్ష్మణ్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరు విజయభాస్కర్ మాదిగ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ విచ్చేసి మాట్లాడుతూ మేడి పాపన్న నాయకత్వంలో డిసెంబర్ 5 నుంచి తుంగతుర్తి కోదాడ బైక్ ర్యాలీ ముగించుకొని గురువారం హుజూర్నగర్ నియోజకవర్గం మొదలై ప్రతి ఎస్సీ వాడలో మాదిగలు చైతన్య పరుస్తూ ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా మాదిగలు చైతన్య కావాలని పిలుపునిచ్చారు సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మా ప్రభుత్వం ముందు ఉంటారని ప్రకటన చేశారని రేవంత్ రెడ్డి ఎస్సీ ఏబిసిడిలు విభజిస్తే మాదిగలకు ఉద్యోగాలలో రాజకీయాలలో సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కాటమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శులు బాణాల అబ్రహం పిడమర్తి వెంకటనారాయణ మిద్దె వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు బుల్లపోగు స్వామి మఠంపల్లి అధ్యక్షులు కాటమల్లి మల్లేష్ చిప్పల శేఖరు మీసాల తిరుపతి నగరికంటి బన్నీ కోండ్రు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ సీఎం కప్ జిల్లా స్థాయి పోటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్





**-గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19: కామారెడ్డి పట్టణంలోని గురువారం యోగ కేంద్రంలోని ఏర్పాటు చేసిన యోగ సీఎం క్లబ్ జిల్లా స్థాయి పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, క్రీడాకారులకు మా ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పడం జరిగింది. అలాగే,యోగా సంస్కృతం అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం.ఇది అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం. మోక్షసాధనలో భాగమైన ధ్యానం అంతఃదృష్టి, పరమానంద ప్రాప్తి లాంటి అధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది. దీనిని సాధన చేసే వాళ్ళను యోగులు అంటారు. వీరు సాధారణ సంఘ ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుంది. హఠయోగంలో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహధారుడ్యాన్ని, ముఖ వర్చస్సుని ఇనుమడింప చేస్తుంది.అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, గరిపల్లి అంజయ్య గుప్తా, జగన్నాథం, మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్, రామ్ రెడ్డి, అంజయ్య, అనిల్ రెడ్డి, నరసింహారెడ్డి, యోగ గురువులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కుకునూరుపల్లి, డిసెంబర్ 19,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రాయవరం గ్రామానికి చెందిన కంకణాల పోషవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కుకునూరుల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆమె కుటుంబాన్ని గురువారం పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అధైర్యాపడవద్దని ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం..!

**- డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం..!**

**- గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్ సిఐ ముత్యంరాజు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):కేడీ, డిసీ, రౌడీస్, సస్పెక్ట్స్, గంజాయి కేసులలో ఉన్న నిందితులకు సత్ప్రవర్తన గురించి గురువారం గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యంరాజులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దామని, డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని పేర్కొన్నారు. గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్లను వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్ల ద్వారా పరిశీలించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని వెల్లడించారు. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని, ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి



మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని, ఈ విషయాన్ని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారికి అవగాహన కల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని, ప్రభుత్వం అందించే సబ్సిడీల ద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడం, నిఘా పెంచడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న లేక విక్రయించినట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ప్రజలు ఆందోళన చెందవద్దు అర్హులైన పేదవారికి ఇండ్లు

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్**

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్19(తెలంగాణ పత్రిక)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి గురువారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ సర్వే లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని ప్రజలు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ



కార్యదర్శి వంశీ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం, కూతురి చందు, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు ఆ ప్రజాస్వామికం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19: ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట చైర్మన్ చెన్నయ్య ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలోని రాష్ట్ర. జిల్లా మరియు కార్యకర్తలను గృహ నిర్బంధము మరియు అర్ధరాత్రి వేళ అరెస్టు చేయడము ఎంతవరకు సమంజసమని కామారెడ్డి జిల్లా నాయకులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రాజనర్సింహులు, డిమాండ్ చేశారు దేవున్ పల్లి పోలీస్ అధికారులు రాత్రి వేళలో కామారెడ్డి జిల్లాకు చెందిన గోనుగుప్పుల లింగం, ఎడ్ల రాజు, పెరుమళ్ళ రాములు, జిల్లా నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి లక్షల మంది మాలలతో



అసెంబ్లీని ముట్టడిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వర్గీకరణ అనే అంశం రాజకీయ కుట్రలో ఒక భాగం కాబట్టి దీనిని ఎలాగైనా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

# మండల పార్టీ అధ్యక్షులు మంజీ నాయక్‌ని సన్మానించిన యువజన నాయకులు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 19దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో జరిగిన ఎన్నికల్లో హుజూర్నగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షులుగా కుక్కడ మహేష్ గౌడ్ ఎన్నికైన శుభ సందర్భంగా మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజీ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కుక్కల మహేష్ గౌడ్ మఠంపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు మాలోతూ ప్రేమ్ కుమార్ కలిసి సన్మానించడం జరిగింది. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ నవీన్ నాయక్ మాలవుతూ భీముడు నాయక్ దుర్గయ్య గౌడ్ బానోతు తులసి రామ్ నాయక్ భరత్ నాయక్ సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ నాగు నాయక్ నాగచైతన్య రాజేష్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.



# నాణ్యతతో మెనూ తప్పనిసరిగా పాటించాలి

**-ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష**

**-ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్వాడిల్లో ఆకస్మిక తనిఖీ**

ఎల్లారెడ్డి పేట/ ముస్తాబాద్, డిసెంబర్ 19.(తెలంగాణ పత్రిక): ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్వాడిల్లో తప్పనిసరిగా నాణ్యతతో మెనూను పాటించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష సూచించారు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం, వెంకటాపూర్ గ్రామాలు, ముస్తాబాద్ మండలం ఆవునూర్ లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాలయాల్లో మెనూ చార్ట్ ను ముందుగా పరిశీలించారు. అనంతరం అక్కడ సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలు, వాటికి వినియోగిస్తున్న వివిధ పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని నిల్వ చేసిన పదార్థాలను పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడారు. విద్యాలయాల్లో ప్రభుత్వ నిబంధనలు మేరకు నాణ్యతతో కూడిన



ఆహార పదార్థాలను విద్యార్థులకు పెట్టాలని సూచించారు. కచ్చితంగా మెనూ పాటించాలని పేర్కొన్నారు. ఆహార ప్రాంతాలు సిద్ధం చేస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఇక్కడ ఆయా విద్యాలయాల హెచ్ఎంలు అంగన్వాయ అంగన్వాడి కేంద్రాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాల నాయకులు..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నిన్నటి రోజున సాక్షాత్తు దేశ పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలకు అంబేద్కర్ విగ్రహం ముందు కండ్లకు నల్ల బట్ట కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీర్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అమిత్ షా నిన్న నిండు పార్లమెంటు సభలో అంబేద్కర్ అంబేద్కర్ అంటూ నాలుగు సార్లు వ్యంగంగా పిలిచి అంబేద్కర్ పేరు ఫ్యాషన్ గా మారిపోయింది అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుడి పేరు పిలిస్తే ఏడు జన్మల పుణ్య ఫలం దక్కుతుందని ఎద్దేవా చేయడం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని దేశ ప్రజలందరినీ దేశ మూలవాసులు అందర్నీ ఎస్ ఎస్ టి బి సి మైనార్టీ పరగాల ప్రజలందరి మనోభావాలు దెబ్బతినే మాట్లాడిన అమిత్ షా పై మోడీ కిఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును మరియు రాజ్యాంగం పై విమర్శలు చేసిన అందుకుగాను దేశద్రోహం కేసులో నమోదు చేసి క్యాబినెట్ నుంచి తొలగించి తన నిబద్ధతను చాటుకోవాలని ఇప్పటికైనా అమిత్ షా ఖబర్దార్ తక్షణమే బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పాలని లేనిడల నీ పార్టీని మీ నాయకులను రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరిస్తు ఉన్నాం డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ ఈ దేశానికే దేవుడు నీకు ఎంతమంది దేవుళ్ళు మాకు తెలవదు కానీ మా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిజమైన దేవుడు మా బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే ప్రతి పదంలో అంబేద్కర్ గారినే ఉచ్చరిస్తామని తర్వాతనే నచ్చిన దేవునికి మొక్కుతామని ఈ మాత్రం జ్ఞానం లేని నీవు ఎలా హెూం శాఖ మంత్రి అయ్యావో తెలియని పరిస్థితిని దుయ్యబట్టారు ఇట్టి నిరసన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేందర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి ఎగదండి రవి బండ రమేష్ దోసల శంకర్ టేకుమల్ల బాలయ్య బండ నవీన్ పిట్ల రఘు టేకుమల నరేష్ తోడేటి సుదర్శన్ బంటు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల 1లో డిజిటల్ తరగతుల నిర్వహణకు మంత్రి ప్రాంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 19) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి పొంగులేటిశ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు - 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించబడింది. ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. "ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు," అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా



ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది," అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్ గారు,1 వ డివిజన్ కార్పొరేటర్ తేజవత్ హుస్సేన్, అనంత రాములు గారు,కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.

# గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో అమిత్ షా పై ఫిర్యాదు..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున కేంద్ర పార్లమెంట్లో హెూంశాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని ఫ్యాషన్ గా పిలుస్తున్నారు అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుని పేరు తలుచుకుంటే స్వర్గలోక ప్రాప్తి సిద్ధిస్తుందని చెప్పడం దారుణమైన చర్యగా చీకటి దినంగా పరిగణిస్తూ ఇది యావత్ దేశ ప్రజలందరి అంబేద్కర్ వారసులందరికి జరిగిన అవమానంగా భావించి తక్షణమే కేంద్ర హెూం మంత్రిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు రాజ్యాంగం పై మాట్లాడినందున దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్సై శ్రీకాంత్ కి ఫిర్యాదు చేశారు ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ వర్గీకరణ కమిటీ బాధ్యులు ఎగదండి స్వామి బండ రమేష్ జై తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేందర్ జిల్లా మాలమానాడు అధికార ప్రతినిధి మల్యాల రాజ్



వీర్ దోసాల గూడెం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ బాధ్యులు టేకుమల బాలయ్య టేకుమల్ల నరేష్ జిల్లా బాధ్యులు బండ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ముస్తఫానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిక్షయ్ శివార్ టిబి కార్యక్రమం..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామపంచాయతీ ఆవరణంలో నిక్షయ్ శివార్ టీబీ కార్యక్రమం నిర్వహించారు 2025 వరకు టీబి రహితగా ప్రతి గ్రామం ఉండాలని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి క్షయ వ్యాధిపై అవగాహన పరీక్షలు చేశారు అని తెలిపారు సుమారు 112 మందికి టిబి స్కానింగ్ చేశారు ఇందులో 70 మంది టీబీ శాంపిల్స్ 91 మందికి ఎక్స్ రే లు తీశారు ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని రెండు వారాల నుంచి దగ్గు జ్వరం బరువు తగ్గడం లాంటివి లక్షణాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించాలని సూచించారు మీ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి డాక్టర్ అభినయ్ సి హెచ్ ఓ రమేష్ సూపర్వైజర్లు అమరావతి సీత మహాలక్ష్మి రాజమణి నాగరాజు మహిపాల్ ఏఎన్ఎంలు జ్యోతి ప్రమీల విజయ రాణి రాజేశ్వరి



భారతి ఆశకార్యకర్తలు స్వప్న భారతి అరుణ రాణి మరియు ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా సీఎం కప్ జిల్లా స్థాయి జూడో, రెజ్లింగ్ పోటీలు





సుల్తానాబాద్, డిసెంబర్-19 (తెలంగాణ పత్రిక):పెద్దపెల్లి జిల్లా క్రీడా శాఖ, పెద్దపెల్లి జిల్లా జూడో, రెజ్లింగ్ క్రీడా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం కప్ 2024 జిల్లా స్థాయి జూడో, రెజ్లింగ్ ఎంపిక పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలను సుల్తానాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి ఎస్ సురేష్, జిల్లా వాలీబాల్ సంఘం, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్, పెద్దపెల్లి జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనువాస్, పెద్దపెల్లి జిల్లా పేటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్ , దాసరి రమేష్, పెద్దపెల్లి జిల్లా జూడో , రెజ్లింగ్ క్రీడా సంఘాల కార్యదర్శులు సిలివేరి మహేందర్ వంశీ, ఫిజికల్ డైరెక్టర్లు కదారి రవి, ఇండియన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, పెద్దపెల్లి జిల్లా జూడో సంఘం ప్రతినిధులు అడ్డగుంట రాజేందర్, మంద శ్రీనివాస్ లతోపాటు వివిధ మండలాల నుంచి వచ్చిన రెజ్లింగ్ జూడో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఫివర్ సర్వే...





ఏటూరునాగారం డిసెంబర్19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలమేరకు కొండాయి వైద్య అధికారి డా. ప్రణీత్ కుమార్కొండాయి గోతికోయగూడెంలో హెల్త్ క్యాంపు మరియు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే చేయడం జరిగింది.ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు మరియు ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది.38 మంది మందులు ఇవ్వడం జరిగింది ఇ%శీ%దులో ముగ్గురు మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది వారికి తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది, గర్భిణీలు చెక్ చేసి ఆహారం మరియు పరిశు భ్రత గురించి చెప్పడం, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి త్రాగమని చూచనలు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమ%శీ%లో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఆశలు లక్ష్మి, జ్యోతి,భాగ్య లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



## -అమిత్ షాను కేంద్రమంత్రిగా బర్తరఫ్ చేయాలని డిమాండ్

## -వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు

తెలంగాణ పత్రిక.వేములవాడ డిసెంబర్ 20.గురువారం రోజున వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేసిన వేములవాడ డివిజన్ అంబేద్కర్ ప్రజా సంఘ నాయకులు. సోమవారం రోజున రాజ్య సభలో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభలో అంబేద్కర్ ను స్మరించుకోవడం అమిత్ షాక్ ఇష్టం లేక అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అంబేద్కర్ ను తలుచుకోవడం కంటే దేవుణ్ణి తలుచుకుంటే ఏడు జన్మల స్వర్గ ప్రాప్తి పొందుతారని అనడంలో వారి అహంకార ధోరణికి నిదర్శనం అన్నారు. దేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్ ను సబ్బండ వర్గాల ప్రజలు దేవుడిగా భాఅమిత్ షాకెతెలవకపోవడంవారిమూర?త్వంగాభావిస్తున్నామన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు పార్లమెంట్సాక్షిగా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని వీరు డిమాండ్ చేశారు. నేటి సమాజం అంబేద్కర్ ప్రాముఖ్యతను తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న పరిస్థితులను చూసి తట్టుకోలేకనే బిజెపి ప్రభుత్వం ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి బిజెపి పూర్తిగా వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను దేశము మొత్తం ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూతే కిషోర్, బత్తుల కమలాకర్, లింగంపల్లి కిరణ్, రాగుల రాంప్రసాద్, నీరేటి ప్రసాద్, అక్కి సునీల్, నీరెటి శ్రీను, పిట్టల సతీష్, గుడిసె అరుణ్, నేదురి రాజు, గొంటి గణేష్, అలువాల అజయ్, దాసరి జగన్, పెగ్గర్ల రాజశేఖర్, అలువాల రాము తదితరులు పాల్గొన్నారు

# కనులపండుగగా హరి హర పుత్రుని అరట్టు వేడుక..

తెలంగాణ పత్రిక గంగాధర డిసెంబర్ 19.గంగాధర మండల కేంద్రంలోని ఆనందగిరి సుందరశాస్త అయ్యప్ప దేవాలయంలో అరట్టు మహెూత్సవం చేయడం జరిగింది.అయ్యప్ప స్వామి వారిని గ్రామం మొత్తం స్వామి ఊరేగింపుగా అయ్యప్ప దీక్ష స్వాములు పేటతుల్లి ఆడుకుంటూ శోభాయాత్ర చేయడం జరిగింది.స్వామి వారికి ఆలయా ధర్మకర్త శ్రీరామ్ మధుకర్ స్వామి వారి చేతులమీదుగా పంచామృతలతో అభిషేకం చేయడం జరిగింది..ఇట్టి వేడుకలో గురు స్వామిలు మరియు చుట్టూ ప్రక ప్రథలలో ఉన్న స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.....



# చివరి ఆయకట్టు వరకు సాగునీరంధిస్తం..ప్రణవ్.

## - రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

హుజురాబాద్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి



సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యునికి సన్మానం

సుల్తానాబాద్,డిసెంబర్-19 (తెలంగాణ పత్రిక):తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా గురువారం పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, డివైఎస్ఓ, ఎస్ జిఎఫ్ కార్యదర్శి, పెద్దపెల్లి జిల్లా పేట సంఘం, పెద్దపల్లి జిల్లా కబడ్డీ సంఘం, తదితర సంఘాల ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సిలివేరి మహేందర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలకు ధరకాస్తు చేసుకోవాలి.

ఏటూరునాగారం డిసెంబర్19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారం సీఎం కప్ 2024 క్రీడల పోటీలు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తామని స్పోర్ట్స్ అథారిటీ వారు ఆదేశించినారు ఇట్టి ఆదేశముల ప్రకారంగా మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది మరియు జిల్లా స్థాయిలో నిర్వహించవలసిన క్రీడలను క్రీడాకారులు స్వయంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు దిగువ తేదీలలో క్రీడలను నిర్వహించుటకు సన్నహాలు చేసియున్నాను కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకారులు టీఎస్ డబుల్ ఆర్ ఎస్ జాకారం లో ఈ తేదీల ప్రకారంగా హాజరయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గమనించవలసిందిగా యువజన క్రీడల అధికారి తులా రవి ఆదేశించడం జరిగింది జిల్లా స్థాయిలో గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన వారిని స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుంది. బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ వాలీబాల్ రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిలియన్స్ అండ్ స్నూకర్ జిల్లా స్థాయిలో సెలక్షన్ కం టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది 20. 12. 2024 తేదీలలో వాలీబాల్ బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ మరియు వాలీబాల్ 21 .12 .2024 రోజున కూడా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా 22 .12 .2024 తేదీలలో రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిల్లెట్స్ అండ్ స్నోకర్స్ నిర్వహించడం జరుగుతుంది పైన తెలుపబడినటువంటి తేదీల ప్రకారము క్రీడాకారులు పాల్గొనవలసిందిగా కోరనైనది ములుగు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తుల రవి గారు ఒక ప్రకటనలో తెలిపినారు

# కార్తీక్ రెడ్డిని కలిసిన బహదూర్ గూడ రైతులు

శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19, తెలంగాణ పత్రిక..

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ రైతులు రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ర్ ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబిడైరెక్టర్,మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ ఆధ్వర్యంలో బహదూర్ గూడ గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించాలని కార్తీక్ రెడ్డి తో వారి సమస్యలను వివరించారు. భూ సమస్యలను వెంటనే పరిష్కరించి మాకు సహాయ పడగలరని బహదూర్ గూడ రైతులు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మాచర్ల శ్రీనివాస్, శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ,టిఆర్ఎస్ పార్టీ హనుమంతు, చిన్నగండు రాజేందర్, రమేష్, చరణ్, మరియు బహదూర్ గూడ గ్రామస్తులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి రైతులకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఈ యొక్క భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# డిసెంబర్ 24న రాజన్న సిరిసిల్ల - కరీంనగర్ జిల్లాలో దిశ సమావేశం నిర్వహణ

సిరిసిల్ల, డిసెంబర్19.(తెలంగాణ పత్రిక):డిసెంబర్ 24 మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోనికి ఆడిటోరియం హాల్ లో రాజన్న సిరిసిల్ల %డ% కరీంనగర్ జిల్లాల అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చైర్మన్ గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం డిసెంబర్ 24 మంగళవారం నాడు జరుగుతుందని , ఇందులో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని , ఇట్టి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన సమాచారంతో సంబంధిత జిల్లా అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలతో ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి

**-భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం**

**- రాజ్యాంగ నిర్మాతను బీజేపీ ప్రతి సారి హేళన చేస్తోంది**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-19 (తెలంగాణ పత్రిక): లోకసభ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డా. బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు,సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.



# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన జంగ బీచుపల్లియాదవ్

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక19 చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో భాధిత లబ్ధిదారులకు పేర్లు సంజీవరెడ్డి 60000, బడికల నరసింహ 33000 బంకుమీది రాధమ్మ12000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజురు చేసిన చెక్కులను నేడు కొప్పునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భాధితులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ బడికెల బాలు యాదవ్ బంకిమీది చక్రధర్ రెడ్డి కేశిరెడ్డి పెద్ద చిన్నారెడ్డి అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి పసుల భరత్ తెలుగు పెద్ద గోవిందు వడ్డే నరసింహ జంగ వెంకటయ్య వడ్డే చెన్న రాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. చెక్కులను పొందిన లబ్దిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు



జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో

# బిజెపి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై నర్సంపేటలో పిటిషన్ దాఖలు

**-బహుజన్ సమాజ్ పార్టీ నర్సంపేట నియోజక వర్గం బుర్రి సాగర**

నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల బిజెపి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బహుజన్ సమాజ్ పార్టీ నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది, ఫిర్యాదు చేసినవాళ్లు ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ మండల అధ్యక్షులు తనుగుల రామచంద్రు ఉద్యమకారులు ఐక్యవేదిక




నర్సంపేట మండల అధ్యక్షులు కొర్ర గావర్ సింగ్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు ఒక హెూదాలో ఉండి రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన హెూం మంత్రి అమిత్ షా అహంకారపూరితంగా మాట్లాడిన మాటలకు తగు చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ అట్రాక్టీసిటీ కేసు నమోదు చేయాలని ఇంకోసారి ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సబ్బండ వర్గాల ప్రతినిధి ఈ దేశ నిర్మాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవహేళన చేయడం ఈ బీజేపీలో ఉన్న అగ్రకుల ఆధిపత్యాలే కారణం వెంటనే ఇలాంటి వారికి చర్య తీసుకోవాలి.

# విద్యార్థినిలు మీ భద్రతకు సంబంధించిన సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి.





**-ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలి.**

**-విద్యార్థినుల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రతిమండలంలో పోలీస్ అక్క పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక.**

**-మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా పోలీస్ అక్కకు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

ముస్తాబాద్ డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని,ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని జిల్లా ఎస్పీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులని చైతన్య పరచాలనే ఉద్దేశంతో ముస్తాబద్ మండలంలో ఏ ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్,గంజాయి ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీలు,మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలికల పై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థినులు మీ సమస్యలపై నేరుగా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేయండి...విద్యార్థినులు భద్రతయే లక్ష్యంగా జిల్లాలో అన్ని మండలాల్లో పోలీస్ అక్క పేరుతో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందని, ఈ పోలీస్ అక్క ఆయా మండలలో ఉన్న కళాశాలలు, పాఠశాలలతో కలుపుకొని ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేస్తు విద్యార్థినులు మీ సమస్యలపై పిర్యాదు అందగానే వెంటనే స్పందిస్తు అండగా నిలుస్తూ వారిలో ఆత్మవిశ్వాసం కలిగిస్తుందన్నారు. అంతే కాక జిల్లా షే టీం తో కలసి కళాశాలలు, పాఠశాలలతో మహిళ చట్టాలు, పొక్సో యాక్ట్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలి...గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీస్ శాఖ విన్నూత కార్యక్రమాలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్ం జాగిలాలు,గంజాయి కిట్ల సహాయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ఈ సంవత్సరం 93 కేసులలో 211 మందిని అరెస్ట్ చేసి 41 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని గంజాయి పై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో, కలశాలలో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాధకద్రవ్యాలు, గంజాయి పై అవగాహన కల్పించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని పై అవగాహన కల్పించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటూ గంజాయిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియా(ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్)కు దూరంగా ఉండాలని,ప్రస్తుతం మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు,సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్ , షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నమూనా గ్రామ సభలతో సామాజిక అవగాహన

**-నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామస్వామి**

నంగునూరు, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):నమూనా సమావేశాల(మాక్ అసెంబ్లీ)తో విద్యార్థుల్లో సామాజిక అవగాహన , నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని నంగునూరు ఉన్నత పాఠశాల సముదాయ(కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రెండు రోజుల పాటు నిర్వహించిన నమూనా సమావేశం(మాక్ గ్రామసభ) గురువారం ముగిసింది. ఈ ముగింపు సమావేశంలో రామస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో అవగాహన పెంచడానికి నమూనా ప్రదర్శనలు చక్కగా ఉపయోగపడతాయని చెప్పారు. నమూనా సమావేశాల వల్ల విద్యార్థుల్లో సమస్యల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. సమావేశాలలో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి సృజనాత్మక ఆలోచనలు చేయడానికి విద్యార్థులు అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో భిన్న వర్గాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు విద్యార్థి దశలోనే పునాదులు ఏర్పడతాయని చెప్పారు. విద్యార్థులకు వివిధ అంశాలపై నమూనా ప్రదర్శనలు ప్రాక్టికల్ గా ఉపయోగ పడతాయని తెలిపారు. రెండు రోజులపాటు ఆరో తరగతి విద్యార్థులు నమూనా గ్రామసభ (మాక్ గ్రామసభ) ద్వారా గ్రామ సమస్యలను చర్చించారు. ఈ గ్రామసభలో ఆరవ తరగతి విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించారు. మిగిలిన విద్యార్థులు గ్రామస్తుల పాత్రను పోషించారు. సమస్యల పరిష్కారానికి సలహాలు, సూచనలను చర్చల ద్వారా ఇచ్చి తమ పరిణతిని చాటుకున్నారు. సర్పంచిగా లాశ్వీత్ , ఉపసర్పంచిగా శ్రావ్య, ఎంపీడీవో గా శ్రీజ, ఎంపీటీసీ సభ్యురాలిగా మైత్రి , పంచాయతీ కార్యదర్శిగా సాయి కృష్ణ , తహశీల్దారుగా శివ సాయి వర్షిత్ , మండల వ్యవసాయ అధికారిగా రోహన్ , విద్య



ఆరోగ్య శాఖ అధికారిగా వైష్ణవి, వార్డు సభ్యులుగా విష్ణువర్ధన్ , శ్రీమాన్ , లాస్య , సారా వ్యవహరించారు. గ్రామ సభ్యులుగా భార్గవ్, అక్షయ, సాత్విక తదితర ఆరో తరగతి విద్యార్థులు పాల్గొని గ్రామ సమస్యలపై చర్చించి, గ్రామ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై తీర్మానాలు చేశారు. ఈ గ్రామసభలో విద్యార్థులు గ్రామంలోని మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు, పచ్చదనం పరిశుభ్రత, గ్రామంలో ఉపాధి సౌకర్యాలు, పారిశుద్ధ్య పనుల వంటి వాటి గురించి చర్చించారు. గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించిన విద్యార్థులు చక్కటి సమాధానాలు ఇచ్చారు. వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించిన విద్యార్థులు గ్రామస్తులకు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల లోని మిగిలిన తరగతుల విద్యార్థులు ప్రదర్శనను తిలకించారు. ఈ గ్రామ సభ ద్వారా విద్యార్థులు గ్రామ పరిపాలనపై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వై.రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, అంబిక, రాజు, కన్యాలాల్, ఏల రాజిరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో కోరుట్ల కు చేంజ్ మేకర్స్ అవార్డు

**-కోరుట్ల మున్సిపాలిటీలకు అరుదైన గౌరవం**

**-చేంజ్ మేకర్ అవార్డు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి.**

**-రాష్ట్రంలోని 20 మున్సిపాలిటీల కమిషనర్లకు పిలుపు**

కోరుట్ల డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక )జగిత్యాల్ జిల్లాలోని కోరుట్ల మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. కమిషనర్ బట్టు తిరుపతి, న్యూ ఢిల్లీలోని కేంద్ర విజ్ఞాన కేంద్రం (సెంటర్ ఫర్ సెన్స్ అండ్ ఎన్విరాన్మెంట్-సీఎస్ఈ), హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వ హించనున్న చేంజ్ మేకర్స్ కాన్క్లేవ్లో పాల్గొనాలని అవార్డు అందుకున్నారు. న్యూ ఢిల్లీలోని హాబిటాట్ సెం టర్లోని సిల్వర్ ఓక్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం నిర్వహించనున్నారు. . ఎంపికైన మున్సిపాలిటీల కమిషనర్లు వారి అనుభవాలను పంచుకునేందుకు అవకాశం కల్పించనున్నారని సమాచారం. పట్టణాల్లో బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) స్థితి ని కొనసాగించడంతో పాటు, వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబర్చడం,డి ఆర్ సి సి,సెంటర్ ఎస్ ఏచ్ జీ ఏచ్ ,పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే మున్సిపాలిటీలు కార్యక్రమంలో పాల్గొననున్నాయి. ఎంపికైన మున్సిపాలిటీలు ఇవేరాష్ట్రంలోని 20 మున్సిపాలిటీల కమిషనర్లకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఇప్పటికే ఆహ్వానాలను పంపించారు. కోరుట్ల, కొత్తప




ల్లి,దమ్మాయిగూడ, తూప్రాన్, ఘట్కేసర్, ఆదిబట్ల, సూర్యాపేట, ఇల్లందు, సిద్దిపేట, మణికొండ, అమీన్పూర్,పీర్జాదిగూడ, తుర్కయంజాల్, హుస్నాబాద్, శం షాబాద్, నార్సింగి, మహబూబ్నగర్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, నాగారం మున్సిపాలిటీల కమి షనర్లకు నవంబర్ నెలలో ఆహ్వానాలు అందాయి. దేశంలోని 24 రాష్ట్రాల నుంచి సుమారు 100 మున్సిపాలిటీలకు ఈ అవకాశం దక్కింది. చేంజ్ మేకర్స్ కంక్లేవ్ ఆహ్వానం అందడం ఆనందంగా ఉంది. దేశంలోని 100 మున్సిపాలిటీల్లో కోరుట్ల కి చోటు దక్కడం గర్వించదగ్గ విషయం. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతం గా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తాం.

# చెడు వ్యసనాలకు బానిసై గంజాయి అమ్ముతున్న డిప్లొమా విద్యార్థి అరెస్ట్





**-కేజీ 300 గ్రాముల గంజాయి,సెల్ ఫోన్,2000రూ.. నగదు స్వాధీనం**
**-వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్ రాజు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 19:చెడు వ్యసనాలకు బానిసై మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న నిందితుని అరెస్ట్ చేసిన మిర్యాలగూడ పోలీసులు.తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా తీసుకోన్న మాదకద్రవ్యాల నిర్మూలనవ భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపి నిరంతరం నిఘాలో మిర్యాలగూడ పట్టణంలో గురువారం నాడు ఉదయం 8:00 గంటల సమయంలో బోటింగ్, శివాలయం ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నాడు అనే సమాచారం మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎంక్వయిరీ చేస్తున్న క్రమంలో పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు.నిందితుని వివరాలు: సిరికొండ భాను ప్రకాష్ (21) డిప్లమా ట్రిబుల్ ఈ విద్యార్థి గ్రామం అమ్మినాబాద్ అనంతగిరి మండలం సూర్యాపేట జిల్లా. చెడు వ్యసనాలకు బానిసై కాలేజీ ఫ్రెండ్స్ తో కలిసి ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ బోర్డర్ లోని కూర్మనూర్ గ్రామంలో ఓ వ్యక్తి వద్ద నుండి 500 గ్రాముల గంజాయి ఐదువేల కు కొనుగోలు చేసి హైదరాబాదులోని వివిధ కాలేజీలోని విద్యార్థులకు, మిర్యాలగూడలోని కొంతమంది వ్యక్తులకు చిన్న చిన్న ప్యాకెట్లుగా ప్యాకింగ్ చేసి ఒక్కో ప్యాకెట్ ను 1000 రూపాయల నుండి 5000 రూపాయలకు అమ్ముతూ తక్కువ సమయంలో కష్టపడకుండా ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో భద్రాచలం చింతూరు కుంట గ్రామం నుండి గంజాయి తీసుకువచ్చి 19 తారీకు మిర్యాలగూడకు చెందిన నలుగురు వ్యక్తులకు అమ్మి అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్దాం అనే క్రమంలో తడకమళ్ళ ఎక్స్ రోడ్డు వద్ద నిందితుని పట్టుబడి చేసి క్రైమ్ నెంబర్ 330/2024 కేసు నమోదు చేయడం జరిగింది.1300 గ్రాముల గంజాయి 2000రూపాయలు నగదు, సెల్ ఫోన్ నిందితుడి నుండి స్వాధీనపర్చుకోనైనది. ఇట్టి కేసుతో సంబంధం ఉన్న నిందితులను విచారణ అనంతరం వారిని కూడా పట్టుబడి చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుందని డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు వివరాలు తెలిపారు.అనంతరం ఈ కేసును చేదించిన మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ కరుణాకర్ ఎస్సై సుధీర్ కుమార్ కానిస్టేబుల్ చందా వెంకటేశ్వర్లు హుస్సేన్ శీను ఎస్.కె తముజుద్దీన్ వీరబాబు నర్సింహాలను మిర్యాలగూడ డిఎస్పి అభినందించారు.టూ టౌన్ సిఐ నాగార్జున వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది డీఎస్పీ వెంట ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మా జిల్లా ఎప్పుడూ ముందుంటుంది





**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిగౌరవ అతిథి, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు.ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, జడ్పీహెచ్ఎస్ భిక్నూర్ హెచ్ ఎం వారి పర్యావరణ ఉపన్యాసాలతో విద్యార్థులకి చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిపిఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సీజీఆర్ సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపాలిటీ సంగుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మునిసిపాలిటీ పరిధిలోని 7 వార్డు సంగుపల్లిలో గురువారం ఇంటింటి సర్వే భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జి అవినాష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ జోగిని లక్ష్మణ్, మహంకాళి చంద్రయ్య, మన్నే అరుణ్ కుమార్, గడ్డం శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష**
**- ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించిన కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-19 (తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకార్పముల గ్రామ పాఠశాలలో రోటరీ క్లబ్ చేసిన కంప్యూటర్లు ప్రారంభించిన బాలకోటిరెడ్డి



తెలంగాణ పత్రిక : కొల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 19
గత నెల రోజుల క్రితం నియోజకవర్గం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు లిరత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వారి సహకారంతో 15 కంప్యూటర్లను పంపిణీ చేసిన విషయం విధితమే ఈ నేపథ్యంలో పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్దకార్పముల గ్రామ పాఠశాలకు పంపిణీ చేసిన 5 కంప్యూటర్ లను నేడు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ శాఖ అధ్యక్షులు విసిరెడ్డి బాలకోటి రెడ్డి మరియు రోటరీ సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజాకృష్ణ గార్లు పాఠశాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కంప్యూటర్లను విద్యార్థులు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారుఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కంప్యూటర్లను ఇతర చేసినందుకుగాను వారికి ఘనంగా సన్మానించారు.పాఠశాలకు కావాల్సిన మరిన్ని మౌలిక వసతులను ఉపాధ్యాయులు గ్రామస్తులు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపూరి విష్ణు.రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఖాజా జియవుద్దీన్. పాఠశాల చైర్మెన్ దొండ వరలక్ష్మీ వారితో పాటు గ్రామ ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని కోటి సంతకాల సేకరణ

**-జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):- జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, ఆర్థిక పరమైన రిజర్వేషన్లు చెల్లవని సుప్రీంకోర్టు 1993లో ఇంద్రసహాని కేసులో తీర్పు ఇచ్చిందని, అయినప్పటికీ కేంద్రం 2019లో 103వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అగ్రవర్ణాలకు అందించడం అంటే బీసీలకు తీవ్ర అన్యాయం చేయడమే అవుతుందని అన్నారు. దేశ జనాభాలో 60 శాతం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలు ఉంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో బీసీలకు 11 శాతం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 9 శాతం అంటే ఇది బీసీలపై వివక్ష కదా అని ప్రశ్నించారు. ఓ పక్క మా జనాభా ఎంత ఉంటే మా వాటా అంతా కావాలని ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో కనీసం మండల్ సిఫార్సు అయినా 27 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన పాపాన పోలేదని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు రావలసిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, గౌరవ అధ్యక్షులు కర్రె లచ్చన్న, సీనియర్ నాయకులు శాకాపురి భీమ్సేన్, రామగిరి రాజన్న చారి, అంకం సతీష్, షేక్ సల్మాన్, జంగిల్ గట్టయ్య, మామిడిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని రియల్ ఎస్టేట్ లపై చర్యలు

**-జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డికి వినతి పత్రం**
**-బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):-జిల్లాలోని జైపూర్ మండలంలో అనుమతులు లేని రియల్ ఎస్టేట్ ల పై చర్యలు తీసుకోవాలని జైపూర్ మండల తహసిల్దార్ వనజ రెడ్డికి గురువారం బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, జైపూర్ మండలంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. డిటిసిపి లేకుండా, నాలా కన్వెన్షన్ చేయకుండా, వ్యవసాయ భూములను అక్రమ లేఅవుట్లు చేస్తూ, గజాల్లో అమ్ముతూ లక్షల్లో అర్జిస్తూ రైతులను, కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ భూములను గుంటలు ఎకరాల్లో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గజాలలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. డిటిసిపి అనుమతులు లేని అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని, జైపూర్ మండల తహసిల్దార్ అక్రమ వెంచర్లు అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకొని యెడల జిల్లా కలెక్టర్, సిఎస్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

# నిజాయితికీ నిలువుటద్దం ఆర్టీసీ నర్సంపేట డిపో డ్రైవర్

**-బస్సులో మరచిపోయిన ల్యాప్ టాప్ ప్రయాణీకుడికి అందజేత**
**-మహేందర్ రెడ్డిని అభినందించిన డీఎం ప్రసూనలక్ష్మీ**



నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఆర్టీసీలో పని చేసే సిబ్బంది ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే కాదు, అప్పుడప్పుడు తమ నిజాయితీని, మానవత్వాన్ని చాటి చెబుతూ ఉంటారు.రూ. 90 వేలు విలువ చేసే ల్యాప్ టాప్ ను తన బస్సులో మర్చిపోగా అట్టి ల్యాప్ టాప్ ను ఆ ప్రయాణీకుడికి అందజేసి నిజాయితీ చాటాడు నర్సంపేట డిపోకి చెందిని టిమ్ డ్రైవర్ బొమ్మినేని మహేందర్ రెడ్డి.పూర్తి వివరాల్లోకి వెళ్తే. ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన సూపర్ లగ్జరీ టీఎస్ 03 జడ్ 0454 నెంబర్ గల బస్సు రాత్రి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి నర్సంపేటకు బయలుదేరింది. ఒక ప్రయాణీకుడు ఆ బస్సులో ఎక్కి హనుమకొండ వరకు ప్రయాణం చేశాడు.హనుమకొండ పట్టణానికి బస్సు చేరుకోగానే అంబేద్కర్ విగ్రహం వద్ద అట్టి ప్రయాణికుడు తన రూ. 90 వేలు విలువ చేసే ల్యాప్ టాప్ ను బస్సులోనే మరిచి దిగి వెళ్లిపోయాడు. ల్యాప్ టాప్ గుర్తుకొచ్చి సదరు ప్రయాణికుడు డ్రైవర్ మహేందర్ రెడ్డి ఫోన్ నెంబరు తెలుసుకొని ఫోన్ చేయగా అట్టి ల్యాప్ టాప్ ను వెంటనే భద్ర పరచి డిపో అధికార్లకు సమాచారం ఇచ్చాడు. ఆ ప్రయాణీకుడిది హనుమకొండ గోపాలాపురంకు చెందిన సయ్యద్ ఫరాజుద్దీన్ గా గుర్తించి బుధవారం రాత్రి నర్సంపేట డిపోలో కంట్రోలర్ జనార్ధన్, సెక్యూరిటీ కానిస్టేబుల్ పృథ్వి సమక్షంలో ల్యాప్ టాప్ ను డ్రైవర్ మహేందర్ అందజేశారు. ఒక వైపు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూనే... మరోపక్క తన నిజాయితీని చాటిన డ్రైవర్ మహేందర్ రెడ్డిని డిపో మేనేజర్ కె. ప్రసూనలక్ష్మీ అభినందించారు.

# నేడు డయల్ యువర్ డీఎం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):ఇబ్రహీంపట్నం డిపోపరిధిలోనిప్రయాణికులసమస్యలు,సూచనలుతెలుసుకోవడానికి నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నర్సప్ప ఒక ప్రకటనలో తెలిపారు.సాయంత్రం 4 గంటలనుండిగంటలవరకుఈకార్యక్రమంకొనసాగుతుందన్నారు.పుర పాలక ప్రజలు నియోజకవర్గంలోని గ్రామాల వాసులు ప్రయాణికులు 9959226141 ఫోన్ చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీ

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 19:ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం బట్టు గూడెం, పెద్దఊర మండల కేంద్రాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ప్రజలు, సర్వే బృందాలకు సర్వే సందర్భంగా ఏవైనా సందేహాలు తలెత్తినా లేదా సాఫ్ట్ వేర్ సమస్యలు ఉత్పన్నమైనట్లయితే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని, అలాగేఈ -జిల్లా మేనేజర్ కు తెలియజేసి వాటిని అధిగమించాలని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను స్థానిక ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన సందర్భంగా దరఖాస్తుదారు లేని సమయంలో పాక్షికంగా అప్లోడ్ చేయాలని, దరఖాస్తుదారుకు



సమాచారం అందించి వారు అందుబాటులో ఉన్నప్పుడు ఫోటోతో సహా పూర్తి డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని సర్వే బృందాలకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే సందర్భంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసిన దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి అప్లోడ్ చేసిన వివరాలను ఆన్లైన్లో పరిశీలించారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దవూర ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# రెంజల్ మండల కేంద్రం లో నూతన సంత ప్రారంభం

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక బోధన్ నియోజకవర్గం లోని రెంజల్ మండల కేంద్రం లోని వారపు సంత గురువారం రోజున ప్రారంభం అయింది.ప్రతి గురువారం రోజున ఈ సంత ఉంటుందని గ్రామ ప్రజలు తెలిపారు.మొదటి సారి వారపు సంత జరగడానికి గ్రామ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఫిజికల్ సైన్స్ ఫోరం మండల అధ్యక్షులుగా జవ్వాజి అశోక్

మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక : భీమారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులుగా జవ్వాజి అశోక్ (భీమారం), ఉపాధ్యక్షురాలుగా ఉదయశ్రీ (గోవిందారం), ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్ (వెంకట్రావుపేట), కార్యదర్శిగా సురేష్ (ఈదులలింగంపేట్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఫిజికల్ సైన్స్ కార్యవర్గానికి ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు మచ్చ రాజశేఖర్, పలు గ్రామాల ఉపాధ్యాయులు, పలువురు శుభాకాంక్షలు



తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దుగ్గొండి మండలం మద్రిపల్లి గ్రామానికి చెందిన రాధారపు కృష్ణ కుమార్-రమ్య దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి చేల్పూరి రాజు, ఎస్సీ మోర్చ ఇంచార్జ్ కుక్క ముడి రమేష్, రాధారపు కటయ్య, నేదురు నాగరాజ్, కొండపాక మధు, పొన్నం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో తెలంగాణ అసెంబ్లీ ముట్టడి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 19) కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను మరియు కరాటే వేణు, గుండమళ్ళ అంజి, మిన్ను, కామప్రభాకర్, దుంపల ఉపేందర్,కొప్పుల జయరామ కృష్ణ,దుంపల గోపి,ఉండేటికృష్ణ, దుంపల బాలరాజు, కొప్పుల కిరణ్ కుమార్,బాలమాల రోషయ్య ఖమ్మం జిల్లా మాల మహానాడు నేతలు హాజరై రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను చేపట్టవద్దని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఎస్సీ రిజర్వేషన్లు 15 శాతం నుండి 25 శాతానికి పెంచాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను

మరియు కరాటే వేణు, గుండమళ్ళ అంజి, మిన్ను, కామప్రభాకర్, దుంపల ఉపేందర్,కొప్పుల జయరామ కృష్ణ,దుంపల గోపి,ఉండేటికృష్ణ, దుంపల బాలరాజు, కొప్పుల కిరణ్ కుమార్,బాలమాల రోషయ్య ఖమ్మం జిల్లా మాల మహానాడు నేతలు హాజరై రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను చేపట్టవద్దని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఎస్సీ రిజర్వేషన్లు 15 శాతం నుండి 25 శాతానికి పెంచాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# సఫాయి కార్మికులందరికీ ఐడెంటి కార్డులు, ఈపీఎఫ్ ఖాతా నెంబర్లు నెలలోపు ఇవ్వాలి

**-సఫై కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి**

**- సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేష్ జి. జాతీయ కర్మ చారి కమిషన్ చైర్మన్ కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ**



సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తెలంగాణ పత్రికజిల్లాలోని సఫై కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జాతీయ కర్మ చారి కమిషన్ చైర్మన్ ఎం .వెంకటేష్ జి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరము లో గురువారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిల్లాలోని సఫాయి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా సఫై కార్మికులకు ప్రభుత్వ పథకాలను అమలు చేసి వారి కుటుంబ సభ్యులకు స్వయం ఉపాధి పథకాల ద్వారా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించాలని సఫాయి కమిషన్ చైర్మన్ అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపల్ సఫాయి కార్మికులకు నెల రోజుల్లోగా ఐడెంటి కార్డులు ఈపీఎఫ్ ఖాతా నెంబర్లు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్మికులకు సేఫ్టీ కిట్స్ ,మాస్కులు ,సబ్బులు, ఆయిల్ ,షూ, గ్లౌజులు, యూనిఫామ్ తదితర సామాగ్రిని నిబంధనలకు అనుగుణంగా అందించాలని అధికారులకు సూచించారు. సఫాయి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 01124648924 కు ఫిర్యాదు చేసి తమ సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకొని పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా సఫాయి కమిషన్ చైర్మన్ సూచించారు. సఫై కార్మికులు అపరిశుభ్ర వాతావరణంలో పని చేస్తున్నందున సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య చికిత్సలు అందేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కమిషన్ చైర్మన్ ఆదేశించారు. సఫాయి కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ఆరు వారికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లో ఆసుపత్రిలో లో వారిని నియమించి వారికి ఉపాధి లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్మికుల కోసం ప్రత్యేకకమిటీలుఏర్పాటుచేసివారిసమస్యలనుపరిష్కరించాలన్నారు. ప్రధానమంత్రి బీమా యోజన పథకంపై సఫై కార్మికులకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు ఈ బీమాలో చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేష్ జి ,కి ఐబీ వద్ద జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా ఎస్పీ రూపేష్ పులగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ ఎస్పీ సంజీవరావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజారాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, శాఖల అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# ఆకేరు అక్రమ ఇసుక దారిలో కందకం..

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 19: మండలం లోని బ్రాహ్మణ కొత్తపల్లి శివారు లోని ఆకేరు ఇసుక దారిలో తహసిల్దార్ కోని చింతల రాజు ఆదేశాల మేరకు గురువారం జెసిబి యంత్రంతో కందకం ఏర్పాటు చేశారు. ఇసుక ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ఉపయోగకరంగా ఉన్న దారిని గుర్తించిన తహసిల్దార్ కందకం ఆర్ఐ అబ్దుల్ రెహమాన్, సర్వేయర్ ను పంపి ట్రెంచ్ తవ్వించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. సంబంధిత ట్రెంచ్ ను అక్రమ రవాణాకు పాల్పడే ట్రాక్టర్ల యజమానులు,డ్రైవర్లు, ఇసుక లేబర్ పూడ్చినట్లయితే క్రిమినల్చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.



# బాలానగర్ ను మున్సిపాలిటీగా చేయలేము.

**-జనసాంధ్రత తక్కువగ ఉంది. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 20 మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలంలోచ.కి.మీ కి 1000 మంది జనాభా ఉండాలి. బాలానగర్ లో చ.కి.మీకి 278 మందే ఉన్నారు అని స్పష్టం చేసిన అధికారుల అధ్యయనం.తన వంతు ప్రయత్నం తాను చేసానన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.నిబంధనలమేరకు నిర్ణీత ప్రమాణంలో జనాభా లేని కారణంగా బాలానగర్ ను మున్సిపాలిటీగా చేయడం సాధ్యంకాదని అధికారులు తేల్చారు. కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడానికి ఒక చదరపు కిలో మీటర్ పరిధిలో కనీసం 1000 మంది జనాభా ఉండాల్సి ఉండగా బాలానగర్ లో మున్సిపాలిటీగా చేయడానికి ప్రతిపాదించిన ప్రాంతమంతా కలిపి కేవలం 278 జనాభా మాత్రమే ఉందని తెలిపారు.జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ మండల కేంద్రంతో పాటుగా సమీప గ్రామాలైన నందారం, గుండేడ్, గౌతాపూర్, పెద్దాయిపల్లి గ్రామాలను కలిపి బాలానగర్ మున్సిపాలిటీ చేయాలంటూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. దీంతో బాలానగర్ మున్సిపాల్టీ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిందిగా సీఎం అధికారులను కోరారు. ఈ నేపథ్యంలోనే బాలానగర్ మున్సిపాల్టీ ఏర్పాటును గురించి సంబంధిత అధికారులు అధ్యయనం చేసారు. కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు ఇతర అనేక అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నా ముఖ్యంగా జనసాంద్రత ప్రధానమైన అంశమని అధికారులు అభిప్రాయపడ్డారు. నిబంధనల మేరకు కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలంటే చదరపు కిలో మీటరుకు కనీసం 1000 మంది జనాభా ఉండాలని చెప్పారు. బాలానగర్ మండల కేంద్రంతో పాటుగా సమీప గ్రామాలైన నందారం, గుండేడ్, గౌతాపూర్, పెద్దాయిపల్లి గ్రామాలన్నీ కలిపి మొత్తం 30.45 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగి ఉండగా నిబంధనల ప్రకారంగా ఇక్కడ కొత్త మున్సిపాలిటీ చేయాలంటే వీటి జనాభా 30 వేలకు పైబడి ఉండాలి. కానీ ఈ అన్ని గ్రామాల జనాభా కలిపి మొత్తం 8472 మంది మాత్రమే ఉన్నారని, ఈ లెక్కన జన సాంద్రత చ.కిలో మీటర్ కు 278 మాత్రమే ఉందని తేల్చారు. జనాభా సాంద్రత తక్కువగా ఉన్నా ఒకవేళ బాలానగర్ తాలూకా హెడ్ క్వార్టర్ అయివున్నా మున్సిపాలిటీ చేయడానికి అవకాశం ఉండేదని చెప్పారు. జానాభా తక్కువగా ఉండటం, తాలూకా కేంద్రం కాకపోవడంతో బాలానగర్ మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం ఇప్పట్లో సాధ్యం కాదని స్పష్టం చేసారు. కాగా మున్సిపాలిటీగా చేస్తే బాలానగర్ మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందనే ఉద్దేశ్యంతోనే మున్సిపాలిటీ చేయాలని ప్రతిపాదించామని, అయితే తన వంతుగా తాను ప్రయత్నం చేసినా తక్కువ జనాభా ఉన్న కారణంగా అది సాధ్యం కావడం లేదని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# సూర్య పత్రిక విలేకరిని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు....

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన సూర్య దినపత్రిక విలేఖరి కాసారపు శ్రీధర్, తల్లి ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకున్న బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బోయినిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, తడగొండ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ . మమ్మద్, కొలుపుల నగేష్, మండల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

-ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19:కామారెడ్డి మండలం గర్గుల గ్రామానికి చేందిన రమేష్ కుమారుడు తనీష్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రమేష్ కుమారుడు తనీష్ కి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్



అలీ కి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమిత్ షాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## - కేంద్ర హెూం శాఖ మంత్రి నుండి తొలగించాలి.
## - కోరుట్లలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.

కోరుట్ల డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక )కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని, వెంటనే ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన పార్లమెంటులో అవగాహన లేని మనువాదుల మాటలు మాట్లాడిన అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో అమిత్ షా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహంకారపూరిత మాటలను పార్లమెంటులో అమిత్ షా మాట్లాడారని ఆరోపించారు. అంబేద్కర్ ..అంబేద్కర్... అంటూ ఆయన పేరు తీయడం ఓ ఫేషన్ అయిపోయిందని అదేవిధంగా దేవుని పేరు తెలిస్తే పుణ్యం వస్తుందని అని మనువాదు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతో ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే పదవులను అన్ని రాజకీయ పార్టీల నాయకులు అనుభవిస్తున్నారన్నారు. అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆయనను కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుండి తప్పించి దేశ దళిత సామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, బద్దె మురళీధర్ ,దుంపల రాజనర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, భూపెల్లి నగేష్ , గురువంతుల నారాయణ ,మాల సంఘ పట్టణ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, సామ ల వేణుగోపాల్, గంగారెడ్డి, రాజశేఖర్, శంకర్ రాజేందర్, మురళి, శేఖర్, సురేష్, లింగం, రామిండ్ల రాంబాబు ,మండలంలోని వివిధ గ్రామాల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.




# అమిత్ షాని వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

## - తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య



మంగపేట,డిసెంబర్,19 (తెలంగాణ పత్రిక )పార్లమెంట్లో జరిగిన జమిలి ఎన్నికల చర్చలో అమిత్ షా బిఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు అంబేద్కర్ విగ్రహ దాత చిట్టిమల్ల సమ్మయ్య తెలిపారు. అంబేద్కర్ ని తలు చుకునే బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గంలో చోటైన లభిస్తుందని అమిత్ షా వ్యాఖ్యానించడం తీవ్రమైన తప్పని ఆ వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకొని పార్లమెంటు ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహ పాదాలపై పడి క్షమాపణ అడగాలని చిట్టీమల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు ఇప్పటివరకు నరేంద్ర మోడీ అంబేద్కర్ గురించి వారి గొప్పతనం గురించి చెప్పడం కపట నాటకమని ఎప్పటికైనా బిజెపి పార్టీ మనవాద పార్టీ అని దళితులు అందరూ గమనించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో బిజెపి పార్టీ అధికారంలో ఉండి పాలన చేస్తు అమిత్ షా కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తున్నావంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని మరచిపోవద్దు ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే ఖచ్చితంగా అంబేద్కర్ వాదులం బుద్ధి చెప్తామని హెచ్చరించారు

# జగిత్యాల సబ్ జైలును సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ



జగిత్యాల పట్టణం డిసెంబర్19(తెలంగాణ పత్రిక):ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ వారి ఆదేశానుసారం జగిత్యాల జిల్లాలోని స్పెషల్ సబ్ జైల్ ను జగిత్యాల జిల్లా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ కంచె ప్రసాద్ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ పొట్టవత్తిని సతీష్ స్పెషల్ సబ్ జైలు ను సందర్శించి ఖైదీల భోజన సదుపాయం, వైద్య సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ చట్టాల గురించి ఖైదీలకు వివరించడం జరిగింది.

# భవన నిర్మాణ కార్మికులకు కనీస వసతులు కల్పించాలి..

## - ఏ ఐ టి యూ సి

శంషాబాద్ ప్రతినిధి డిసెంబర్ 19, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీలో గురువారం నాడు భవన నిర్మాణ కార్మికుల వసతులు కల్పించాలంటూ గురువారం రోజు శంషాబాద్ బస్టాండ్ వద్ద రోడ్డుపై ర్యాలీ నిర్వహించి ఆందోళనకు దిగారు. నిర్మాణ కార్మికులు, కార్మికులకు మద్దతుగా నిలిచిన ఏఐటీయూసీ సభ్యులు కార్మికులతో కలిసి శంషాబాద్ బస్టాండ్ రహదారి పైన ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు వెంటనే అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా అందజేసే ఐదు రూపాయలకు భోజనం,తోపాటు మంచినీరు ఏర్పాటు చేయాలని నినదిస్తు ర్యాలీ నిర్వహించారు, అనంతరం ఎఐటియు నాయకుడు మాట్లాడుతూ శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులకు సరైన వసతులు లేక రోజు ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు రోడ్లపై నిలబడతారని ఒకరోజు పని దొరికితే మళ్ళీ పని దొరికేది ఎప్పుడో తెలియని పరిస్థితి ఉందని రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద ప్రజలు భవన నిర్మాణ కార్మికులనీ రాష్ట్ర ప్రభుత్వం గానీ లేబర్ డిపార్ట్మెంట్ కానీ వెంటనే స్పందించి భవన నిర్మాణ కార్మికులకు టాయిలెట్లు, మంచినీరు, భోజనం అందజేయాలని వీటితోపాటు బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలన్నారు. బయోమెట్రిక్ విధానం వల్ల లేబర్ సిమెంట్ లో పనిచేసి నప్పుడు వారి వేలిముద్రలు తొలగిపోతున్నాయని అందువల్ల నిర్మాణ కార్మికులకు ఎప్పుడైనా ప్రమాదం జరిగి కాలు చేతి విరిగిన ప్రమాదవశాత్తు మరణించిన వారికి అందాల్సిన సహాయం అందకుండా మధ్య దళారులు దోచుకుంటున్నారని నిర్మాణ కార్మికుల శ్రమ వారికే దక్కాలంటే ఈ బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు, తాగడానికి నీళ్ల కోసం ఏదైనా హెూటల్ కి వెళ్తే ఒకరు కాదు ఇద్దరు కాదు వందలాదిమంది కి ఈ హెూటల్ కు చెందిన వ్యక్తి అయిన నీళ్లు ఇంత మందికి ఇవ్వగలుగుతాడా కార్మికుల సరైన డిమాండ్ల పైన గతంలో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యేకు మెమోరాణం అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని భవన కార్మికులు అంటే ఏదో ఒక పార్టీకి చెందినవారు కాదని అన్ని పార్టీల కు సంబంధించిన వ్యక్తులు భవన నిర్మాణ కార్మికులలో ఉంటారని ప్రభుత్వం లేబర్ డిపార్ట్మెంట్ ఇప్పటికైనా స్పందించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో భవన నిర్మాణ కార్మికులతో శంషాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడించి జాతీయ రహదారిని నిర్బంధించి రోడ్డుపైనే వంట వార్పు చేస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఐ టి యు సి నాయకులు పానుగంటి పర్వతాలు మండల పార్టీ కార్యదర్శి నర్రాగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్,యాదగిరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# పాము కాటుకు గురైన విద్యార్థులను పరామర్శించిన బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

కోరుట్ల డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక ) మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మెట్ పల్లి పట్టణనికి చెందిన విద్యార్థి అఖిల్ మరియు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యశ్విథ్ లు పాము కాటుకు గురై,కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు. సంవత్సర ప్రజా పాలన అని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు. సంవత్సరం పూర్తవుతున్న విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని,ఇప్పటికైన విద్యాశాఖకు మంత్రిని కేటాయించి గురుకుల పాఠశాలలపై దృష్టి పెట్టాలని తెలిపారు.



# వరి కొయ్యలను కాల్చడం ప్రమాదకరం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 19) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు జే రామారావు , సహాయ వ్యవసాయ సంచాలకులు, వేములవాడ డివిజన్ బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో పంటల నమోదు పరిశీలన లో భాగంగా 15 సర్వే నంబరు లని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భం గా రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని,వరి కొయ్యకాలకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. తగలపెట్టవద్దు వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని రైతులకు సూచించడం జరిగింది. వరికొయ్యలను (కొయ్యకాలు) కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని తెలిపారు. అలాగే వ్యవసాయ అధికారి ప్రణీత , వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి, రవళి, అనూష రత్నంపేట, దేశాయిపల్లి, బూరుగుపల్లి, మాన్వాడ గ్రామాలలో పంట నమోదు లో భాగంగా అందుబాటులో ఉన్న రైతులకు ఈ విషయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.





# కేంద్ర క్యాబినెట్ నుండి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

## - మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు - తలకొప్పల సైదులు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 19:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కోరారు. భారత రాజ్యాంగాన్ని మోడీ ప్రభుత్వం మారుస్తానికే అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడారని,భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడి రాజ్యా పదవులు అనుభవిస్తూ రాజ్యాధికారాన్ని చేతుల్లో పెట్టుకొని రాజ్యాధికారాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవహేళన చేసి మాట్లాడటం బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల బి.ఆర్ అంబేద్కర్ పట్ల వారికున్న దురుద్దేశం బయటపడిందని తెలిపారు, అమిత్ షా వెంటనే పేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ నాయకులు జంగిలి లింగ యాదవ్ ఐఎన్టిసి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంద సంజీవ మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

## - పోరాట స్ఫూర్తి కామ్రేడ్ మంద సంజీవ.
## - ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్.

నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఎం సి పి ఐ(యు) మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ మంద సంజీవ ఈరోజు ఆకస్మికంగా అనారోగ్యానికి గురై ఈరోజు తెల్లవారుజామున హైదరాబాదులోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అమరత్వాన్ని పొందడం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు. అమరజీవి, అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ తో కలిసి అనేక కమ్యూనిస్టు ప్రజా ఉద్యమాలలో మంద సంజీవ గారు పాల్గొన్నారని, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా కడవరకు నిలిచిన కమ్యూనిస్టు పోరాట ఉద్యమ స్ఫూర్తి అని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వంగల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, దామ సాంబయ్య,, మార్త నాగరాజు, బుడిమే సమ్మయ్య తదితరులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు.



# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు సెయింట్ మేరీస్ విద్యార్థిని ఎంపిక

సుల్తానాబాద్, డిసెంబర్-19 ( తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగినటువంటి టేబుల్ టెన్నిస్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈనెల 28, 29, 30 తేదీలలో హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థిని దాసోహం ఆరాధ్య ను ప్రిన్సిపాల్ ఫాదర్ శౌరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ ప్రిన్సిపాల్ ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో ను అలాగే అన్ని రంగాలలో ముందుండి విజయాలను సాధిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తమ విద్యార్థులు సాధించే విజయాలకు సెయింట్ మేరీస్ హై స్కూల్ యాజమాన్యం గర్విస్తుందని టేబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని దాసోహం ఆరాధ్యను అభినందించారు



# నామకరణ కార్యక్రమం లో పాల్గొన్న జర్నలిస్టు బృందం



డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక ) చేగుంట మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో వాస్తవ తెలంగాణ పత్రిక రిపోర్టర్ సోమా ప్రవీణ్ కుమార్తె నా మ క ర ణ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట, మీడియా మిత్ర బృందం సభ్యులు, ప్రవీణ్ కుమార్తె నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కుమార్తెను, దీవించారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ మీడియా బృందం ప్రెసిడెంట్ శ్రీనివాస్, (తెలంగాణ పత్రిక ), అన్నం మహేష్ ( ఆంధ్రప్రభ ), మొజామిల్ (విజయ క్రాంతి ), మియాపూరం రాజు (దృశ్యం ), ఎలక్ట్రానిక్ మీడియా,చిక్కుడు మహేష్ కుమార్,( 95) ఎలక్ట్రానిక్ మీడియా,సోమా వెంకటేష్( శ్రావ్య) ఎలక్ట్రానిక్ మీడియా, బృందం, పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీ ఆర్ పి ఎస్ ) రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా ధనుంజయ్.



కోరుట్ల డిసెంబర్ 19టతెలంగాణ పత్రిక ఊ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన జిల్లా ధనుంజయ్ ని తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీ ఆర్ పి ఎస్ ) రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు గురువారం నియమాక ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ పద్మశాలీ సంఘం అభ్యున్నతికి , సమాజ హిత కార్యక్రమాలు చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ..పద్మశాలీల సంక్షేమానికి , అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన పద్మశాలీ సంఘం నాయకులు రుద్ర శ్రీనివాస్, బోగ వెంకటేశ్వర్లు తో పాటు రాష్ట్ర , జిల్లా , పట్టణ , మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ధనుంజయ్ నియామకం పట్ల పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ , వృద్ధుల సంఘం నాయకులు ఎక్కలదేవి గంగాధర్ , సిరిపురం గంగాధర్ , వంగరి రామకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# 36వ రోజు మహా అన్నదాన ప్రసాద వితరణ...



**- వంటశాల బృందం లచ్చమ్మ**

నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి నర్సంపేట పట్టణం యందు గురువారం రోజున 24 మండల పూజ మహోత్సవ సందర్భంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించిన దాతలు శింగిరి కొండ అన్నపూర్ణ మోహన్ దంపతుల కుమారుడు రామకృష్ణ జన్మదినం వదిన పల్లి శారద వెంకటేశ్వర్ల పెళ్లిరోజు పిట్ట సంధ్యారాణి శ్రీనివాస్ దంపతుల కుమారుడు అక్షత్ జన్మదిన సందర్భంగా తేజ శిరీష సవిత బాబురావు ఊకల్లు హవేలీ తోట వనజ సాంబశివుడు నాగవెల్లి విజయ కృష్ణారెడ్డి వంట సేవకులు రుద్రారపు లచ్చమ్మ, తీరాల శైలజ భూస ఎల్లమ్మ పొన్నం భాగ్యమ్మ ముప్పారపు సరోజన కల్పగిరి రవళి ఉప్పుల మమత రుద్రారపు శ్రీలత రుద్రారపు రవి మర్రి రాజు కామణి సర్వేశం, మండల సుమన్ సత్తెమ్మ జైపాల్ రెడ్డి లు స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలదల స్వాములకు భక్తులకి మహోన్నతన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య వంగేటి గోవర్ధన్ గుప్తా, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ భూపతి లక్ష్మీనారాయణ రాజశేఖర్ శ్రీరాం కిరణ్ దొడ్డ వేణు మల్యాల రాజు భరత్ తీరం రవీందర్ రెడ్డి లతోపాటు ఆలయ కమిటీ బృందం అర్చకులు గురు స్వాములు గుమస్తా దేశ రాము శ్రీధర్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాటు పలు గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలి

**- విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మంచి ఫలితాలు సాధించాలి**

**- వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలి**

**- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**





వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా లో రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని 10వ,ఇంటర్ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మద్రికుంట లో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల,కళాశాలను సందర్శించారు. త్వరలో ఇక్కడ విద్యార్థులకు కోడింగ్ పాఠశాల పేరుతో ఆన్లైన్ ద్వారా పైతాన్ కోడింగ్ క్లాసులు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వసతులపై ఆరా తీశారు.అనంతరం అదనపు కలెక్టర్ పాఠశాలలోని కిచెన్,వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు.వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్ లను చెక్ చేశారు.స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు.స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు.వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని,ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానించిన హెూం మంత్రి ఆమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**

**- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నిరసన ఆందోళన**

నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళనగా మాట్లాడి బహుజన సమాజాన్ని అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు.ఈరోజు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర బిజెపి హెూం మంత్రి అమిత్ షా వైఖరిని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది భారత సమాజంలోని అణగారిన వర్గాల బిడ్డగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని నిండు పార్లమెంటులో ఏక వచనంతో సంబోధిస్తూ అవహేళనగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం భారత రాజ్యాంగంపై ఆయనకు బిజెపికి ఉన్న గౌరవం ఏ పాటిదో అర్థం అవుతుందని బిజెపి మనువాద సిద్ధాంతానికి ఇది మచ్చుతునకలాగా కనపడుతుందని జనాభాలో అధిక శాతంగా ఉన్న దళితులు, గిరిజనులు, బహుజనులు అణిచివేయబడాలని వారి ఉద్దేశమని నిరంతరం కష్టజీవులైన బహుజనులను దోచుకుంటూ అణచివేసి అగ్రవర్ణ పాలన కొనసాగించాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి అంబేద్కర్ పై ఏమాత్రం గౌరవం ఉన్న తక్షణమే హెూం మంత్రిగా అమిత్ షాను భర్తరఫ్ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణకు లౌకికత్వానికి దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ క్రమంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుక్కల




యాకయ్య, బెజ్జంకి రాజేష్ పుట్టపాక సునీత, కసుబాల సతీష్,గడ్డం శీను, గడ్డం నిర్మల, బంగారి. సందీప్, ఎం డి. ఖాజా, ప్రమీల,లావణ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు...

**- పోటీలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ వేణు**





సుల్తానాబాద్, డిసెంబర్-19 (తెలంగాణ పత్రిక) : క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ప్రతిభను మెరుగుపరుచుతాయని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా సీఎం కప్ కబడ్డీ,వాలీబాల్ ఖో ఖో పోటీలు డి వై ఎస్ ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వేణు మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని,క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ప్రతిభను మెరుగుపరుచుతాయని అన్నారు. ఇంటర్మీడియట్ అధికారి కల్పన మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు అని ఇక్కడ నుంచి ఆడే క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని, అదేవిధంగా సుల్తానాబాద్ లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని, ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతగా క్రీడాకారుడు కాబట్టి క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ నిర్వహిస్తున్నారని, గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని అన్నారు.పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్ మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని క్రీడాకారులకు అవసరమయ్యే వసతులను కల్పించడం జరిగిందని, గెలిచిన క్రీడాకారులకు బహుమతులు కూడా అందించడం జరుగుతుందని, మంచి ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) వేణు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్రోజు శ్రీనివాస్, పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, ప్రణయ్, సంధ్య, లక్ష్మణ్, ఆసియా, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, సీనియర్ క్రీడాకారులు బైరగోని రవీందర్, ముస్తఫా, సంపత్, సత్యం ,ఇక్బాల్, శివ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తోనే పట్టణా అభివృద్ధి సాధ్యం**

నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తోనే నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి కౌన్సిలర్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు.. గురువారం నాడు నర్సంపేట పట్టణం 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ... నర్సంపేట ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి సహకారంతో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా ఒక కోటి అరవై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద-సాంబయ్య, ఓర్సు అంజలీ-అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య, కోడిజుట్టు చంద్రమౌళి, మహాదేవని జగదీష్, మహాదేవని రాజ్ వీర్, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా, అందె అశోక్, అమీర్, కొలువుల శివ, అందె రంజిత్, గణపతి, తదితరులు



పాల్గొన్నారు..

# పెద్దాపుర్ గురుకుల విద్యార్థుల రక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి...

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్.**

కోరుట్ల డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక )పెద్దాపుర్ గురుకుల పాఠశాలలో గతంలో జరిగిన విద్యార్థుల మరణాలు మరవక ముందే మరో సంఘటన జరగడం బాధాకరమని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు.గురువారం కోరుట్ల పోలీసులు అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావును వారి అనుచరులను పేట భాస్కర్ పరామర్శించారు. గతంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పెద్దాపుర్ గురుకులంలో పాముకాటుకు గురైన విద్యార్థులను, పాఠశాలను సందర్శించారని అన్ని విధాలుగా అదుకుంటామని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు అదేశాలు జారీ చేసినప్పటికి అమలు కాకపోవడం విచారకరమన్నారు. విద్యార్థులు మల్లి పాము కాటుకు గురికావడంతో అందోళనలు మొదటికి వచ్చాయాని విద్యార్థులను పరామర్శించిందేందుకు వచ్చిన ప్రతిపక్షాలులని అరెస్ట్ చేయడం వల్ల ప్రభుత్వ పని తీరు పై అనుమానాలు వ్యక్తమవున్నాయని పేట భాస్కర్ అన్నారు.



# గంభీరావుపేటలో పాటి రాజం వర్ధంతి వేడుకలు..

**- హాజరైన పాటి రాజం బంధువులు.**
**- ఉన్న ఊరు కన్నతల్లిల భావించిన గొప్ప వ్యక్తి మల్యాల రాజవీర్..**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం నివాసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నేరెళ్ల నియోజకవర్గం (ఎస్సీ రిజర్వుడు) స్థానం నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచిన పాటి రాజం అంచెలు అంచెలుగా పార్టీలో ఎదుగుతూ భారీ నీటిపారుదల శాఖ మరియు ఉన్నత విద్యాశాఖ మాత్యులుగా కొనసాగుతున్న సమయంలో అకస్మాత్తుగా గుండె నొప్పితో 19 డిసెంబర్ 1993 రోజున చనిపోయాడు ఇప్పటికీ 31 వర్ధంతి అవుతున్న కూడా ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని భావించి ఆ కాలంలో గంభీరావుపేట మండల కేంద్రంలో విద్యా కోసం జూనియర్ కళాశాలను మరియు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని మరియు ఎగువ మానేరు వాగుపైన గంభీరావుపేట టు లింగన్నపేట మధ్యలో ఉన్న వాగు పైన లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల అవసరాలను తీర్చిన ముందుచూపు గల నాయకుడని పలువురు కొనియాడుతూ గుర్తుచేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో లక్ష్మణ్ పాటి రాజ్యం సోదరి కైలాసమ్మ కూతురు పాటీ ప్రణీత చేరిపల్లి భాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి హమీద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాప గారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గందడపు రాజు మాజీ ఎంపిటిసి ఏగదండి స్వామి గోపగారి లక్ష్మీనారాయణ యల్లె బాలకృష్ణ యాల్లె బాబురావు ఎడబోయిన రాజు టేకుమల బాలయ్య దోసల ఉపేందర్ దోశల శంకర్ బండ రమేష్ బండ నవీను తుమ్మల మల్లయ్య గాలం శంకర్ అక్క పెల్లి బాలయ్య గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ వేషాల వెంకటి బంగారి రాజు లక్కం నాంపల్లి లక్కం బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడపోయిన ప్రభాకర్ టేకుమల నరేష్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 19:వేములపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పిఎంటిఏ-టీఎస్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు,గత దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధనకై తలపెట్టిన నిరసన కార్యక్రమం 5వ రోజుకు చేరుకుంది.నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మండల స్థాయి అధికారులు మండల రెవెన్యూ ఆఫీసర్,మండల విద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు.010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని,ఫైలు ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్న కారణంగా ప్రభుత్వ స్పందించి వెంటనే జీవో విడుదల చేయాలని,విద్యాశాఖలో విలీనం చేసి, నేషనల్ సర్వీస్, నోషనల్ ఇంక్రిమెంట్ ,హెల్త్ కార్డుల జారీ, కారుణ్య నియామకాలు చేపట్టాలనీ, ప్రమోషన్స్ కల్పించాలనీ, లేనిచో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఉపాధ్యాయులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ జి.దీన సుజాత, పి. ప్రసాద్, పి.అంజయ్య, ఎస్. బ్రహ్మం, పి. పురుషోత్తం, ఎస్.రవీందర్ ,వి.కిరణ్ శాంసన్, డి. రవీందర్ నాయక్, బి. మల్లేషా ,ఎం ఉపేందర్, నయీ మున్నిస, షబానా అంజుమ్, టీ. మీనా కుమారి, పాటలీ చంద్ర, ఆర్. లక్ష్మి ,ఆర్. కోటేష్, ఆర్. కమహాసన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దొమ్మటి నర్సయ్య తండ్రి చంద్రయ్య 45 సంవత్సరాలు. అనునతడు గత కొద్ది రోజుల నుండి తాగుడుకు బానిసై ఏమి పని చేయకుండా ఉండడంతో భార్య పద్మ మందలిస్తూ ఉండేది. తేదీ 10-12-2024 రోజున మధ్యాహ్నం నా భర్త బాగా తాగి రావడంతో అలా తాగవద్దని మందలించడంతో మనస్థాపం చెంది, అందాద మధ్యాహ్నం 02 గంటల సమయంలో ఇంటిలోని దూలానికి ఉరివేసుకుగా, శబ్దం వినబడటం అనిపించగా చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు తీసి నా భర్త ఉరి వేసుకున్నాడని గుర్తించగా,ఉరి నుండి కిందికి దించి చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.చికిత్స పొందుతూ గురువారం రోజున ఉదయం 12:30 గంటలకు మృతి చెందాడు.మృతుని భార్య దొమ్మాటి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై తెలిపారు.

# మహానీయుడు అంబేద్కర్ ను అవమానించడమంటే మాతృ దేశాన్ని అవమానించినట్లే...

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్.**



కోరుట్ల డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక ). భారత రాజ్యాంగ నిర్మాత విశ్వరత్న బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారిని రాజ్యసభలో జరిగిన రాజ్యాంగ వజ్రోత్సవాల చర్చల్లో ప్రతిపక్షాలపై వున్న ఈర్ష్య ను అంబేద్కర్ పై చూపడం కేంద్ర హోంశాఖ మంత్రి గా అమిత్ షా కు తగదని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ పేర్కొన్నారు.గురువారం కోరుట్లలోని తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీపై వున్న అక్కసుతో అంబేద్కర్ గారిని అవమానించారని దేశమంతా అంబేద్కర్ యిజం అవసరమని దేశం కోసం ఆయన చేసిన త్యాగాలకు ఎవరు సరిపోరని హిందువులు గా తమ దైవాన్ని కోలవడంలో ప్రతి హిందువు బాధ్యత గా వున్నారని స్వర్గం నరకం దేవుడి నిర్ణయం అని మీరు ప్రత్యేకించి అంబేద్కర్ నామస్మరణ పై మాట్లాడం సబాబుగా లేదని మరోసారి అలాంటి విమర్శలు చేస్తే దేశం క్షమించబోదని పేట భాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు.ఈసమావేశంలో నాయకులు శనిగారపు రాజేష్, బద్ది ఆనంద్ లు వున్నారు.

# బలగం సినిమా మొగిలయ్య' మృతి

**-నివాళులర్పించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి**



నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి)బలగం మూవీ ఫేమ్ జానపద కళాకారుడు మొగిలయ్య స్వర్గస్తులయ్యారు. నర్సంపేట నియోజకర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన ఆయనగతకొద్దిరోజులనుంచికిడ్నీవ్యాధితోపాటుగుండెకుసంబంధించి నవ్యాధితోబాధపడుతున్నాడు.కొన్నాళ్లుగా ఇంటి వద్ద వైద్య చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో మృతి చెందాడు. కాగా, జబర్దస్త్ ఫేమ్ వేణు దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బలగం. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాలో క్లైమాక్స్ పాట అందరినీ ఏడిపించిన విషయం తెలిసిందే. బుడగజంగాల కళాకారులు పస్తం మొగిలయ్య దంపతులు పాడిన ఈ పాట తెలంగాణ ప్రజలను కన్నీళ్లు పెట్టించింది.బలగం మొగిలయ్యకు ఆపన్నహస్తం అందించన మాజీ శాసన సభ్యులు మాజీ శాసన సభ్యులు పెద్ది తెలంగాణ సినిమా బలగం లో చివరి ఎమోషనల్ పాట పాడి అందరిని ఆకట్టుకున్న నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల కళాకారులు పస్తం మొగిలయ్య అనారోగ్యంతో బాధపడుతూ డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఆనాడు తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ సహాయ నిధి నుండి చికిత్స పూర్తయ్యేవరకు వైద్య ఖర్చులకు ఎన్ని లక్షలైన సరే ఎల్ ఓ సి చెక్కును అందజేస్తామని, ఎల్ ఓ సి ప్రొసీజర్ వెంటనే ప్రారంభించి ఒకటి ,రెండు రోజుల్లో వైద్యం కొరకు మొగిలయ్య ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం అందించడం జరిగింది....బలగం సినిమాలో తమ అద్భుతమైన పాట ద్వారా ప్రేక్షకులను మెప్పించిన దుగ్గొండికి చెందిన మొగిలయ్య-కొమురమ్మ దంపతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది.. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి మొగిలయ్య సమస్యను వివరించారు. అతనికి నిమ్స్ లో మెరుగైన వైద్యం ఇప్పించటమే కాకుండా పేద దళితకుటుంబానికి చెందిన మొగిలయ్యకు దళితబంధు మంజూరు చేయించడం జరిగింది.ఆది నుండి మొగిలయ్య కుటుంబానికి అండగా నిలిచారు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .మొగిలయ్య కిడ్నీ సమస్యతో బాదపడుతుండటంతో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెల్లి అతనికి నిమ్స్ లో ప్రత్యేకంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేయటం మరియు దళిత బంధు అందజేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్లు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల సబ్ జైలును సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ



జగిత్యాల పట్టణం డిసెంబర్19(తెలంగాణ పత్రిక): ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ వారి ఆదేశానుసారం జగిత్యాల జిల్లాలోని స్పెషల్ సబ్ జైల్ ను జగిత్యాల జిల్లా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ కంచె ప్రసాద్ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ పొట్టవత్తిని సతీష్ స్పెషల్ సబ్ జైలు ను సందర్శించి ఖైదీల భోజన సదుపాయం, వైద్య సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ చట్టాల గురించి ఖైదీలకు వివరించడం జరిగింది.

# జగిత్యాల సబ్ జైలులో గుండెపోటుతో రిమాండ్ ఖైదీ మృతి



డిసెంబర్19(తెలంగాణ పత్రిక):మల్యాల మం. రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం ఓ కేసులో జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉండగా, ఈరోజు తెల్లవారుజామున గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే జైలు సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందాడు. గతంలో మల్లేశంకు ఓపెన్ హార్ట్ సర్జరీ అయిందని బంధువులు తెలిపారు...

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసిన మాల నాయకులు



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక : మేడిపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల మాల నాయకులు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఊరుమడ్ల లక్ష్మణ్, మాల మహానాడు మేడిపల్లి మండల అధ్యక్షుడు కొండ్ర గంగాధర్, ప్రధాన కార్యదర్శి దామెరా సాలెమన్, మెదరి లాజర్, శ్యామ్, శ్యాముల్, కంచి శంకర్, ముక్కెర గంగాధర్, రమేష్, గంగారాం, రవితేజ, మెట్టు వంశీ, ప్రకాష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ కార్యక్రమం లో పాల్గొన్న డాన్ శ్రీనివాస్ మీడియా బృందం



డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక) చేగుంటమెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో వాస్తవ తెలంగాణ పత్రిక రిపోర్టర్ సోమా ప్రవీణ్ కుమార్తె నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట డాన్ శ్రీనివాస్ మీడియా మిత్ర బృందం సభ్యులు, ప్రవీణ్ కుమార్తె నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కుమార్తెను, దీవించారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ డాన్ శ్రీనివాస్ మీడియా బృందం ప్రెసిడెంట్ శ్రీనివాస్, (తెలంగాణ పత్రిక ), అన్నం మహేష్ (ఆంధ్ర ప్రభ ), మొజామిల్ (విజయక్రాంతి), మియాపూరం రాజు (దృశ్యం ), ఎలక్ట్రానిక్ మీడియా,చిక్కుడు మహేష్ కుమార్,( 95) ఎలక్ట్రానిక్ మీడియా,సోమా వెంకటేష్( శ్రావ్య) ఎలక్ట్రానిక్ మీడియా, బృందం, పాల్గొన్నారు

# ఫతేపూర్ మైసమ్మ ఆలయాభివృద్ధికి చేయూతనివ్వండి

**- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.**



తెలంగాణ పత్రిక ప్రతినిధి 20 మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో వేలాదిమంది భక్తులు కొలిచే ప్రసిద్ధి చెందిన ఫతేపూర్ మైసమ్మ ఆలయాభివృద్ధికి అటవీ భూమి సమస్య ఆటంకంగా మారిందని, ఆ సమస్యను పరిష్కరించి ఆలయాభివృద్ధికి చేయూతనివ్వాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో అటవీశాఖ గిరిజనుల మధ్య భూ వివాదాలకు సంబంధించిన అంశంపై చర్చ జరిగిన తరుణంలో అనిరుధ్ రెడ్డి ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమి సమస్యను లేవనెత్తారు. నవాబుపేట మండల పరిధిలో ఉన్న ఫతేపూర్ మైసమ్మ ఆలయం అప్పన్నపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటంతో ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం లేకుండా పోతోందని వాపోయారు. నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకొనే ఈ ఆలయం అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమిని ఆలయానికి ఇచ్చే విషయంగా డీఎఫ్ఓ ప్రతిపాదనలు కూడా పంపారని, ఇక్కడున్న అటవీ భూమికి బదులుగా మరో ప్రాంతంలో 5 ఎకరాల భూమిని అటవీశాఖకు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ కూడా సిద్ధంగా ఉన్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు.మరో ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించే 5 ఎకరాల భూమిని తీసుకొని ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో ఉన్న అటవీభూమిని ఆలయానికి ఇస్తే మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. అటవీ భూమి సమస్యను పరిష్కరించి ఆలయాభివృద్ధికి చేయూతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బదులిస్తూ, అటవీ భూ వివాదాలు అనేక ప్రాంతాల్లో ఉన్న మాట వాస్తవమేనని, ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# నేడు విద్యుత్తు అంతరాయం...

తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (డిసెంబర్ 19) వైరా మండలం ఆసిస్టెంట్ ఇంజనీర్ పీ సుందర్ కుమార్ పత్రిక ప్రకటనలో 132 కెవి ఈ హెచ్ టి సబ్ స్టేషన్ తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మరమ్మతుల దృశ్యం కారణంగావైరా మండలం లో ఉదయం 10:00 నుండి మధ్యాహం 14:00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి.

# కమిటీ లేక ఆలయం విలవిలా..!?

- పాత కమిటీ సమయం పూర్తయిన నేటికీ కమిటీ లేనట్టేనా..!
- ఏజెన్సీ ప్రాంతానికి చెందిన గిరిపుత్రులే కమిటీ సభ్యులా..?
- సంవత్సరం కాలం నుండి కమిటీ పెద్దలంటూ గ్రామంలో ప్రచారాలు..?
- ఆలయ ప్రాంగణంలోని కమిటీ ఫామ్ లేక అభివృద్ధి నిల్..?
- నేనే గుడి చేర్మెన్ అంటూ.. గిరిజన గుడి పై పెత్తనం..?
- ఎమ్మెల్యే చొరవతో కమిటీని నిర్ణయించాలంటూ గ్రామస్తులు
- ఉండి లెక్కింపు సమయంలో కమిటీ కాని కమిటీ సభ్యులు..!
- ఆలయం ప్రాంగణం షాపుల టెండర్లులో గందరగోళం..?
- దేవాదాయ శాఖ స్పందించాలంటూ మండలవాసులు...




ప్రస్తుతం కమిటీ లేక అమ్మవారి ఆలయం ప్రాంగణంలో షాపులు...





గత కమిటీ ఆధ్వర్యంలో ఉన్నప్పుడు కళకళలాడుతూ కనిపించిన దృశ్యాలు...

**అశ్వారావుపేట డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని వినాయకపురం గ్రామం ఏజెన్సీ ప్రాంతంలో వెలసిన గిరిజన అమ్మవారు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ చిల కలగండి ముత్యాలమ్మ ఆలయం నేటికీకమిటీ లేక అభివృద్ధికి విలవిలా డుతుంది. పాత కమిటీ సమయం పూర్తి అయ్యి నేటికీ సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు (ఎండోమెంట్) దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నేటికీ కమిటీని ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరంగా మారింది. ఆలయం ప్రాంగణంలోని కొన్ని షాపులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నట్లు తేటతెల్లమవుతుంది కనీసం నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకొని స్థానిక గిరిజనులను కమిటీ చైర్మన్ నియమిస్తే అభివృద్ధికి ముందడుగులు వేస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం అవుతుంది. ఇదిలాఉండగా వినాయకపురం గ్రామంలోని కొందరు ఇప్పటికే చైర్మన్ పదవి తమకే దక్కిందని ఏజెన్సీ ప్రాంతంలోఉన్న అడవి బిడ్డల కులదైవ తఅయిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయం పై సర్వహక్కులు కలిగి ఉన్నాయని మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తున్నారు కానీ ఇటువంటి ప్రచారాలు కేవలంప్రచారం మాత్రమే తప్ప అధికారికంగా గిరిజన బిడ్డలను నియో జ కవర్గ ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే ఎవరిని నియమించలేదని కొందరు ఆదివాసులే కొట్టు పారేస్తున్నారు. ఏది ఏమైనా శ్రీశ్రీశ్రీ చలకలగండ ముత్యాలమ్మ ఆలయం చైర్మన్ పదవి నేటికీ ఉత్కంఠంగా మారింది ఏది ఏమైనాఆలయంపై గతంలో ఉన్న కమిటీ కాలపరిమితి సంవత్సరం కావస్తున్న నేటికీ మాత్రం చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో తెలియదు. కానీ అమ్మవారి ఆలయం ప్రధాన హుండీ లెక్కింపు మాత్రం కొందరు అనాధికారకంగా కమిటీ పేరుతో లెక్కింపు సందర్భంలో కనిపించటం కోసం మెరుపు ఆలయం ప్రాంగణంలోని షాపులు సైతం వెలవిలలాడుతున్నాయి. దేవాదాయ శాఖ ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలి అంటూ ప్రచారించడమే తప్పఆదివాసి బిడ్డలును కమిటీగా నియమించటం నేటికీ ఇటు గ్రామస్తులు కానీ అటు ప్రజాప్రతినిధులు గాని నియమించినదాఖలాలు లేవు నిత్యం పచ్చ తోరణం నిత్య కళ్యాణం లాగాఉండే అమ్మవారి దేవాలయం వద్ద ప్రతి నెలకొకసారి మూడు నెలలకు ఒకసారి ప్రధాన హుండీ లెక్కింపు కొనసాగుతుందంటే పచ్చని అడవిమధ్యన వెలసిన గిరిజన కులదైవత శ్రీశ్రీశ్రీముత్యాలమ్మ అమ్మవారిఆదాయం లక్షల రూపాయల ఉంటుందని గ్రామాల్లో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఇటువంటి ఆదాయం కలిగిన అమ్మవారి సన్నిధానం నేటికీ ఆలయ కమిటీ లేక విలవిల ఆడుతుందని ఇప్పటికైనా సంబంధిత శాఖలు గాని ప్రజాప్రతినిధులు గాని ఆలయ కమిటీ నియమిస్తే అభివృద్ధికి మరో ముందడుగు వేసే అవకాశం ఉంటుందని వినాయకపురం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# సిద్దిపేట మున్సిపాలిటీకి 4 అవార్డులు..

## - న్యూఢిల్లీలో జరిగిన చేంజ్ మేకర్స్ సదస్సులో పాల్గొన్న కమిషనర్ అశ్రిత్ కుమార్








**సిద్దిపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట మున్సిపాలిటీకి అవార్డుల పంట వచ్చిందనే చెప్పాలి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తునేఉంది. అంతే కాకుండా న్యూఢిల్లీలో మళ్లీనాలుగు అవార్డులందుకుంది. సిద్దిపేట మున్సిపాలిటీకి సిద్దిపేట పట్టణంలో 4 అవార్డులను పొందగాచేంజ్ మేకర్– 2022 లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు 'దిచేంజ్ మేకర్ కన్క్లేవ్' అవార్డును కమిషనర్ అశ్రిత్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వనితలున్యూఢిల్లీలో గురువారం అవార్డును అందుకున్నారు. ఎస్బీఎం 2.లో భాగంగా గురువారం న్యూఢిల్లీలో సెంటర్ ఫర్ సైన్స్ %డ% ఎన్విరాన్మెంట్ వారు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్అర్బన్ అఫైర్స్ వారి సహకారంతో 'దిచేంజ్ మేకర్ కన్క్లేవ్' సదస్సుజరగనుందని అందులోపాల్గొనుటకు ఉత్తమ పనులు(సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) నిర్వహించగా.. దేశంలోని 24 రాష్ట్రాల నుండి 100 మంది అధికారులకు ఆహ్వానం రాగా.. అందులో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ కి ప్యానల్ డిస్కర్షన్ మెంబర్ గా ఆహ్వానం లభించింది. జాతీయ స్థాయి మార్పు తయారీదారుల సదస్సులో పాల్గొన్న కమిషనర్ అశ్రిత్ కుమార్ సిద్దిపేటలోని పౌరులతో కలిసి మూలాధార విభజన మరియు ఇంటి కంపోస్టింగ్ను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిన విధానం.. విలువ గొలుసును మెరుగుపరచడమే కాకుండా స్థానిక ఎస్ హెచ్ జీ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్) లు మరియు వ్యర్థాలను సేకరించేవారిని ఏకీకృతం చేయడానికి సంస్థాగత ఏర్పాట్లు వివరించారని తెలిపారు. ఎస్బీఎం 2.0 నుండి టెక్నికల్ మరియు కెపాసిటీ బిల్డింగ్ సపోర్ట్ కోసం మీ నిరీక్షణ మరియు ప్రయాణం గురించి మరియు ముందుకు వెళ్లే మార్గం గురించి మాకు చెప్పండి అని అడుగగా.. సిద్దిపేట పట్టణంలో చెత్త సేకరణ 100 శాతం జనానికి ముఖ్య కారణం ప్రతిరోజు వార్డులలో మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ప్రతిరోజు నిత్యం తమ ఇంట్లో వెలుపడే చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేయు విధానాన్ని అవగాహన కల్పించామని.. ఏ రకమైన చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేయాలో మొదటగా వారికి తెలపడం జరిగిందని అంతేకాకుండా వారంలో మంగళవారం, శుక్రవారం పొడి చెత్తను అందజేయడం... మిగతా రోజులలో తడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందజేయాలని అవగాహన కల్పించడం జరిగిందని వారి గృహాల వద్దకు వెళ్లిన సమయంలో చెత్త డబ్బాలలోని చెత్తను వారి ముందే తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి మరీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పట్టణంలోని 42,000 మందికి స్వచ్ఛ బడి ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించామని, ఇంట్లో వెలువబడే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని.. సిద్దిపేట పట్టణంలోని స్వచ్ఛబడి ద్వారా సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మహిళలకు మరియు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు త్వరితగతిన అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ ద్వారా వివరించడమే కాకుండా స్వచ్ఛ బడిలో ఉన్నటువంటి సేంద్రియ ఎరువు కేంద్రంలో 42 రోజులపాటు ఎరువు ఎలా తయారవుతుందో వారికి ప్రతిరోజు వార్డులో కొంతమంది మహిళలను స్వచ్ఛ బడికి ఆహ్వానించి అవగాహన కల్పించి వారి ఇళ్లల్లోనే సేంద్రియ ఎరువు తయారు చేసుకొనేల ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఇటీవల అక్టోబర్ నెలలో సిద్దిపేట పట్టణానికి 4 రోజుల పాటు 44 పురపాలక సంఘాల కమిషనర్లు అధికారులు సిద్దిపేట పట్టణాన్ని సందర్శించి కొన్ని వార్డులలో పర్యటిస్తూ ఇళ్లల్లో వెలువడి చెత్తను ఏ విధంగా వేరు చేస్తున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పట్టణంలో 3500 హోమ్ కంపోస్టింగ్ యూనిట్స్ ఉన్నాయన్నారు. అంతేకాకుండా పట్టణంలో రహదారుల వెంబడి వ్యర్థాలను సేకరించే వారిని గుర్తించి పట్టణంలో రహదారుల వెంబడి, బహిరంగ ప్రదేశాల్లో ఉన్నటువంటి పొడి చెత్తను వారి ద్వారా సేకరించి సిద్దిపేట పట్టణంలో ఉన్నటువంటి మౌలిక సదుపాయంలో భాగమైన డిఆర్సీసీ (పొడి చెత్త సేకరణ కేంద్రం) కి తరలించి వారికి ఉపాధి కల్పించడం ద్వారా పట్టణంలో బహిరంగ ప్రాంతాలకు పొడి చెత్తను నిర్మూలించామని... సిద్దిపేట పట్టణ ప్రజాప్రతినిధులు, మెప్మా మరి మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజల సహకారంతో స్వచ్ఛా సిద్దిపేట దిశగా అడుగులు వేసినట్టు చెప్పారన్నారు. సిద్దిపేట పట్టణంలో 4 అవార్డులను పొందగా చేంజ్ మేకర్ - 2022 లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను 'ది చేంజ్ మేకర్ కన్క్లేవ్' అవార్డును కమిషనర్ అశ్రిత్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత న్యూఢిల్లీలో గురువారం అవార్డును అందుకున్నారు.

# అమిత్ షా 24 గంటలలో ఈ దేశ ప్రజలకి బహిరంగ క్షమాపణ చెప్పాలని

## ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ డిమాండ్

**బాన్సువాడ ఆర్సి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక:** అమిత్ షా ఈ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పనియెడల మా యెక్క అమిత్ షామంత్రి పదవి నుంచి తొలగించాలి.అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి.అమిత్ షా పై దేశద్రోహం కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎవరికి ఏ ఒక్క అస్తిత్వానికి మాత్రమే చెందిన వాడు కాదు.ఆ విషయం మీకు తెలిసినా కూడా మీ యొక్క వక్ర బుద్ధితో మీరు ఈరోజు పార్లమెంట్లో అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలను బట్టిమీరు మనువాద భావజాలంతో ఉన్నారని మరోసారి రుజువు అయింది.అంబేద్కర్ అంటే అందరివాడు అంబేద్కర్ అంటే సమూల సాంఘిక ప్రక్షాళన వాది.అంబేద్కర్ అంటే ప్రతిఘటన యోధుడు.అంబేద్కర్ అంటే యధాతధ వాదాన్ని కూలదోసినా ఆలోచనకర్త.ఈ దేశ సామాజిక పరిస్థితులకు ఇంతవరకు ఎవరు కల్పించని, ఊహించని ఒక ఆలోచన దృక్పథాన్ని సృష్టించిన మహొపాధ్యాయుడుఅంబేద్కర్ భారతదేశ మౌలిక రాజకీయ నిర్మాణాన్ని చారిత్రక భౌతిక వాదంతో విశ్లేషించిన తత్వవేత్త అంబేద్కర్ అన్నీ కలిపి వెరసి సాంఘిక విప్లవకారుడు అంబేద్కర్ రాత మాత్రమే బతుకుదెరువుగా బతుకుతున్న బడుగు వర్గాల బాంధవుడు అంబేద్కర్ అలాంటిఅంబేద్కర్ మీరు ఈరోజు నిండు పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఈరోజుకి మీకు అంబేద్కర్ పై కోపాన్ని ,ద్వేషాన్నిచూపుతున్నారంటే మీరు ఎంతటి మనువాదులో ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారు.ఇప్పటికే మీకు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్లు దక్కకుండా దింపుడు గాలం మీద ఉన్నారు ఇకనైనా మీ బుద్ధి మార్చుకోకపోతే ఈ దేశ ప్రజలు మీకు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. వెంటనే కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలిలేనియెడల ప్రధాని కూడా అంబేద్కర్ అంటే లేదని ఈ దేశ ప్రజలకు



రుజువు అవుతుంది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ్ మాదిగ బిచ్కుంద మండలం గౌరవ అధ్యక్షులు బాలన్న జుక్కల్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ మద్నూర్ మండల శంకర్ మాదిగ పెద్ద కొడప్గా గల్ మండల అధ్యక్షులు సర్వగల రవీందర్ మాదిగ పిట్ల మండల అధ్యక్షులు మైపాల్ మాదిగ రవీందర్ మాదిగ అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక క్రిష్ణ ఆత్మహత్య..

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 19:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెంలో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి కన్నుమూసిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం.. నరసింహుల గూడెం కు చెందిన సిద్దబోయిన క్రిష్ణ (45)గత 5 సం.లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి యధావిధిగా రాత్రి పడుకు న్నాడు.అనంతరం అర్ధరాత్రి కడుపు నొప్పి ఎక్కువ కావడంతో భరిం చలేక తన ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డులో ఉరివేసుకొని కన్నుమూ శాడు. ఈ మేరకు క్రిష్ణ భార్య ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ఎస్ఎస్ఎస్ సి "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన

### -జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్





**సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 19 తెలంగాణ పత్రిక**సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో అధిక ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఈ రోజు తేది: 19.12.2024 నాడు ఎస్ఎస్ఎస్ సి (సొసైటీఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద గల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎ.యం.పి.ఆర్. సిసి కెమెరాల ద్వారా ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. అన్ని పరిశ్రమలకు సంబంధించిన యాజమాన్యాలు సొసైటీలో మెంబర్ గా చేరాలని సూచించారు.

ఈ సొసైటీ ద్వారా పరిశ్రమలు, పరిశ్రమలలో పని చేస్తున్న ఉద్యోగుల, మహిళా, ఉద్యోగుల భద్రత కు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్ఎస్ సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల భద్రత, మహిళల రక్షణ, రవాణా, ట్రాఫిక్ రద్దీ, ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రీస్ సెక్యూరిటీ, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, %ంంంఎ% జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పటాన్ చెర్వు సబ్-డివిజన్ ఇన్స్పెక్టర్స్ లాలు నాయక్, నాగరాజు, స్వామి గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బయ్యపల్లి గ్రామంలో పర్యటించి ఎస్సీ వివరాలు తెలుసుకున్న జస్టిస్ షమీమ్ అక్తర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని 65వ డివిజన్ సుబ్బయ్య పల్లి గ్రామములో ఎస్సీ కమిషన్ చైర్మన్ జస్టిన్ డాక్టర్ షమీం అక్తర్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఎస్సీ కాలనీ సందర్శించి వారి స్థితి గతులను తెలుసుకొని వారి ఉన్నత చదువులు ఎంతవరకు చదువుకున్నారని ఎస్సీలలో ఉన్నటువంటి ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఎంతవరకు రిజర్వేషన్లు రాజకీయంగా మీకు దక్కాయని తెలుసుకున్నారు అంతేకాకుండా విద్యా, ఉద్యోగ ,సంక్షేమ రంగాలలో ఎంత మేరకు ఆయా కులాలలో అందాయని తెలుసుకోవడం జరిగిందన్నారు.



ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా గ్రామంలోని ఎస్సీ ఉప కులాలు ఉన్నాయని ఎంతమంది ఉద్యోగులున్నారని తెలుసుకున్నారు. కొంతమంది ఎస్సీ 59 కులాలలో ఉన్నటువంటి వ్యక్తులు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవ చంద్రచూడ్ జడ్జిమెంట్ ఆధారంగా ఎస్సీల జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని ప్రజలు కోరారు ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వవిద్యార్థులు మాట్లాడుతూ ఎంబీఏ పిహెచ్డి ఇంజనీరింగ్ చదివిన మాకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని వారి అభిప్రాయ సేకరణ తీసుకున్నారు గ్రామంలో గోసంగి కులం చెందిన నిరుద్యోగులతో మాట్లాడారు మేము మాల ఉపకులం చెందిన గోసంగి కులము చెందిన వారం మా యొక్క జనాభా నిక్షిత ప్రకారం మా వాటా మాకు దక్కే విధంగా విద్య ఉద్యోగం రాజకీయంగా దక్కిన చూడాలని కోరడం జరిగింది ఈ యొక్క గ్రామం సందర్శించిన ఆర్డిఓ హన్మకొండ రమేష్ రాథోడ్ భాగ్యలక్ష్మి డి సి డి ఓ వరంగల్ శ్రీధర్ అడిషనల్ డైరెక్టర్ సజన్ వన్మెన్ కమిషనర్ కమిషన్ మేంబర్ బాలరాజ్ ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీలత డిడి సోషల్ వెల్ఫేర్ పుట్ట రవి మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుసుచ్చు మల్లయ్య కోసంగి కులం రాష్ట్ర అధ్యక్షులు పుట్ట బిక్షపతి మాదిగ రాజారపు బిక్షపతి ఎంఎస్పి పార్టీ నందిపాక అరవిందు మాదిగ ఎమ్మార్పీఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షులు పుట్ట సురేందర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ట శ్రీకాంత్ మాదిగ సందెల కొర్నెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చుంచు సదానందంసుంచు విజయ వసుకుల చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల బాన్సువాడ అడ్మిషన్ల ప్రచారం

### వచ్చే విద్యా సంవత్సరం కోసం ఇప్పటినుంచే ప్రణాళిక
### సుమారు 2,000 కరపత్రాలు ప్రచురించి అడ్మిషన్ డ్రైవ్ ప్రారంభించిన ప్రిన్సిపాల్ అసద్ ఫారూఖ్ మరియు సిబ్బంది
### అభినందించిన జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 19 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక రచించుకున్నారు. సుమారు 2000 కరపత్రాలను ప్రచురించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు ఇంటర్ లో అడ్మిషన్ పొందే విధంగా కృషిచేస్తున్నారు. అధ్యాపకులు అందరూ కలిసి రూట్ మ్యాప్ తయా రుచేసుకొని ప్రతిగ్రామ గ్రామానఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వెళ్తూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బాన్సువాడ పట్టణంలో ప్రత్యేకతలను వివరిస్తూ పదవ తరగతి విద్యార్థులు వచ్చే సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్ బాలికల జూనియర్ కళాశాలలో పొందే విధంగా ప్రయత్నం మొదలుపెట్టారు. అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలబాన్సువాడకు అధ్యాపకులు ప్రిన్సిపల్ వెళ్లిఅడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసద్ ఫారుక్,అధ్యాపకులు శ్రీనివాస్,గంగాధర్, రమేష్,పద్మ,రమ్యశ్రీ, స్వప్న,కీర్తి, వైశాలి,క్రాంతి,జాఫర్,రఘురాం, కవిత,ఆయేషా,అనుపమ, కళాశాల జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డులు సాధించిన అధికారులను అభినందించిన-కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 19:-** జాతీయస్థాయిలో అవార్డులు సాధించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అభినందించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపికలను కలెక్టర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లాకు రెండు విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మున్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డులు అధికారుల పనితీరుకు కొలమానమని తెలిపారు. కాగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గణపతి మహిళా స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రానికి, ఉపాధి హామీ పథకంలో భాగంగా అధిక పని దినాలు కల్పించినందుకు గాను పెంబి మండలం ఇటిక్యాల గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు, ఉపాధి హామీ కూలీల అవార్డులు లభించాయి. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎం ఎం. విజయలక్ష్మి, కొండాపూర్ గ్రామ గణపతి స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు నవాత్ లక్ష్మి, నిర్మల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు నేరెళ్ల ఉమ, వివోఏ దానిమెల సుజాత, అడ్డిగ బోసు, ఆర్.సంతోష్ కుమార్, పి. నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## డిపో ఆవరణలో మొక్కను నాటిన ఆర్టీసీ ఆర్ఎం



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్టీసీ డిపోను గురువారం రీజినల్ మేనేజర్ జోష్న సందర్శించి డిపోలోని రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో నడుపుతున్న సర్వీస్ వివరాలను ఆమె డిపో మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం సరస్వతి,డిపో మేనేజర్ సరితా దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ డ్రోన్ సర్వే ప్రారంభం



**సిరిసిల్ల, డిసెంబర్ 19.(తెలంగాణ పత్రిక):**
ప్రతిష్టాత్మక అమృత్ 2.0 స్కీంకింద సర్వే అఫ్ ఇండియాచే తయారు చేయబడుతున్న నూతన మాస్టర్ ప్లాన్‌లకొరకు సిరిసిల్ల పట్టణము ఎంపికఅయినందున, సిరిసిల్ల పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు సర్వే అఫ్ ఇండియాచే సిరిసిల్ల పట్టణ నూతనమాస్టర్ ప్లాన్ తయారీకై డిజిటల్ డ్రోన్ సర్వే ప్రారంభం ,ఉ.11.00గం.లకు బతుకమ్మ ఘాట్ వద్ద చేపట్టడం జరగుతుంది. ఈ డిజిటల్ డ్రోన్ సర్వేలో బాగంగా సర్వే అఫ్ ఇండియా సిబ్బందిచే విలీన గ్రామా పంచాయతీ లు, సిరిసిల్ల పట్టణంలోని గుర్తించబడిన వివిధ లొకేషన్ పాయింట్ల నుండి డిజిటల్ డ్రోన్ సర్వే జరుపబడును. కావున పట్టణ సమగ్రాభివృద్ధి కొరకు చేపట్టే ఈ డిజిటల్ డ్రోన్ సర్వేకు హాజరవ్వగలరని కోరనైనది.

## మర్పడగలో ఘనంగా ముందస్తు క్రిస్టమస్ వేడుకలు




**కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):**క్రీస్తు బోధనలతో మనిషి ప్రవర్తనలో పరివర్తన కలుగుతుందని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మర్పడగ గ్రామంలోని ప్రార్థనా మందిరంలో గురువారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలను ఆచరణాత్మకం చేయాలని సూచించారు. బైబిల్ సూక్తులను ఆచరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆదేశాలను వ్యతిరేకించిన అమిత్ షా రాజీనామా చేయాలి



**తుంగతుర్తి : ప్రతినిధితెలంగాణ పత్రిక డిసెంబర్19**డా. బిఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన రీతిలో వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి అని ఎన్.ఎస్.యూ.ఐ పత్తెపురం రాఖి డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతను, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన వ్యక్తిని అవమానించడం అంగీకారానికి నోచుకోదు. దేశానికి రాజ్యాంగం అందించడమే కాకుండా కోట్లాది మంది ప్రజలకు ఆరాధ్య దైవం అంబేద్కర్ అంబేద్కర్ ని అవమానించడం అంటే సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే. ఇది సహించరాదు. అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తెపురం నరేష్,షేక్ అక్బర్,తడకమళ్ల అఖిల్,మల్లెపాక పవన్,బుర్ర నగేష్,పొదిలా విజయ్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'బైండ్ల'లను బిసి'ఎ'కు మార్చాలి



### - ఎస్సీ కమిషన్ కు యాలాద్రి వినతి

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 19:** బైండ్ల కులస్తులను బిసి'బి' నుంచి బిసి'ఎ' లోకి మార్చాలని కోరుతూ బైండ్ల కుల సంఘం రాష్ట్ర నేత జిలకర యాలాద్రి ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలో ఎస్సీ కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 లక్షలకు పైగా ఉన్న బైండ్ల కులస్తులు ఆర్థికంగా వెనకబడి ఉన్నారన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర నాయకులు గంగుల శ్రీనివాస్ జిలకర కృష్ణకర్ వనం యాకాంతం పాల్గొనారు.

## ఎబిసిడి వర్గీకరణకు వ్యతిరేకం..

### ఎస్సీ కమిషన్ కు జెఎంఎం వినతి..

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 19:**
షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ అధ్యయనంపై జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ గురువారం హనుమకొండ కలెక్టరేట్ లో చేపట్టింది.
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన జాతీయ మాల మహానాడు(జెఎంఎం)జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ ఆధ్వర్యంలో ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ వ్యతిరేకిస్తూ సంబంధిత కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేశారు.ఆయన తో పాటు జిల్లా మండల నాయకులు చిట్టిమల్ల మహేష్,యనమల రాకేష్,కారం ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ




**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 19**
తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కూర అంజిరెడ్డి సోదరుడు కూర శంకర్ రెడ్డి గుండెపోటుతో నిన్నటి రోజు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం తెలిపిన పార్టీ నాయకులు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, తంగళ్ళపల్లి మాజీ జెడ్పీటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు, సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీ రామారావు పిఏ గన్రాజ్, సామల శ్రీనివాస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు

**-సోషల్ మీడియాను అవసరం ఉన్నవరకు మాత్రమే వాడుకోవాలి**
**-తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలి**
**- ఇష్టపడి చదివి మీరు అనుకున్న గోల్ సాధించాలి**
**- ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పరుచుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్ళాలి**
**- గంజాయి, ఇతర మత్తు పదార్థాల జోలికి వాళ్లొద్దు**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, సోషల్ మీడియాను అవసరము ఉన్న వరకు మాత్రమే వాడుకోవాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని చదువుకోవాలని, ఇష్టపడి చదివి మీరు అనుకున్న గోల్ సాధించాలని, ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ములుగు విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, ఈవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియాల వల్ల కలిగే నష్టాల గురించి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి గురువారం గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్రెడ్డి మాట్లాడుతూ అపరిచితుల వ్యక్తులమాటలు నమ్మిమోసపోవద్దని, సోషల్ మీడియాను అవసరం ఉన్నవరకు మాత్రమే వాడుకోవాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలని, ఇష్టపడి చదివి మీరు అనుకున్న గోల్ సాధించాలని, ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి అస్సలు వెళ్ళవద్దని సిఐ మహేందర్ రెడ్డి సూచించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య




బాద్యతని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన లోకేశ్వరం పోలీసులు...




**నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):** క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని పోలీసులు కాపాడిన ఘటన గురువారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని లక్ష్మీ నగర్ తండాకు చెందిన మూడ్ రాందాస్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై భార్య సుశీలతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలోనే గురువారం కూడా మద్యం మత్తులో భార్యతో గొడవపడి క్షణికావేశంలో ఇంట్లోకి వెళ్లి తలుపులు పెట్టుకుని ఆత్మహత్య ప్రయత్నానికి పూనుకున్నాడు. వెంటనే తన భార్య డయల్ 100 కు సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించిన లోకేశ్వరం బ్లూ కోల్ట్ సిబ్బంది రాజేశ్వర్ మరియు రాజ్ కుమార్లు ఘటన స్థలానికి చేరుకొని ఇంటి తలుపులు బద్దలు కొట్టి రాందాస్ ను కాపాడటం జరిగింది. అనంతరం అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి భార్య సుశీలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. తక్షణమే స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన లోకేశ్వరం బ్లూ కోల్ట్ సిబ్బంది రాజేశ్వర్ మరియు రాజ్ కుమార్లను ఎస్ఐ అశోక్ అభినందించారు.

# అక్రమ కేసులతో ప్రతిపక్షం గొంతునొక్కాలని చూస్తున్న ప్రభుత్వం

**- ఫార్ములా ఈ రేసు ఫాల్స్ కేసు**
**- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** అక్రమ కేసులతో ప్రతిపక్ష నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసి ప్రశ్నించే గొంతులని నొక్కేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్ అయిన ఫార్ములా ఈ రేస్ ఈవెంట్ను హైదరాబాద్లో నిర్వహించి హైదరాబాద్ నగరానికి ప్రపంచ ఖ్యాతిని, ఆ సందర్భంగా పెట్టుబడులను ఆకర్శించే విధంగా అప్పటి ప్రభుత్వం పక్షాన మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఆ విషయంలో కోడిగుడ్డు మీద ఈకెలు పీకిన చందంగా అవినీతి జరిగిందని ప్రభుత్వం ఇప్పుడు కేటీఆర్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఫార్ములా ఈ రేస్ విషయంలో ఇప్పటికే శాసనసభ నడుస్తుందని, కావున కూలంకషంగా శాసనసభలో చర్చించి నిజాన్ని నిగ్గుతేల్చాలని బిఆర్ఎస్ పార్టీ కోరినప్పటికీ శాసనసభలో చర్చకు అవకాశం ఇవ్వకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దూర్మార్గమని అన్నారు. అనుక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ వారి తప్పులను ఎత్తి చూపుతున్నందుకే ప్రభుత్వం కక్షపూరతంగా అక్రమ కేసులను పెట్టి వేధించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజల దృష్టి మరల్చేందుకే గత ప్రభుత్వం అవినీతి చేసిందనే నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తుందని అన్నారు. అనేక అలవి కాని హామీలు ఇచ్చి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గుర్తు చేస్తున్న ప్రతిపక్ష నాయకులు, ఆఖరికి సోషల్ మీడియా కార్యకర్తల మీద కూడా అనేక అక్రమ కేసులను బాణయించి నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. మాకు చట్టాల మీద న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేదని అన్నారు. అనేక పోరాటాలు త్యాగాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తమకు కేసులు, అరెస్టులు, జైళ్లు కొత్త కాదని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఎలుగెత్తి ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపేది లేదని హెచ్చరించారు.

# అంబేద్కర్ దేశ అభివృద్ధికి దిక్సూచి

**అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ పై హేళనగా మాట్లాడడం సరికాదు**
**వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబర్ రాంటెంకి కృష్ణ**

**కోమురం భీం ఆసిఫాబాద్ డిసెంబర్ 19,తెలంగాణ పత్రిక** పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా ప్రసంగిస్తూ ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడుతూ, చిన్న చూపుతో అంబేద్కర్ ని అవమానించే విధంగా ప్రసంగించారని, ఆ మాటలను వెంటనే ఉపసంహరించుకోని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబర్ రాంటెంకి కృష్ణ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును హేళనగా మాట్లాడడం అంటే, భారతదేశాన్ని హేళనగ మాట్లాడడమేనని, అంబేద్కర్ దేశ అభివృద్ధికి దిక్సూచి అన్నారు. అంబేద్కర్ పేరు అనేది ఈ దేశంలో ఈక్వాలిటీ కి అర్థం అని, ఈ దేశంలో మన ప్రజలకు ప్రేరణ అంబేద్కర్ పేరని తెలిపారు. అమీత్ షా కు అధికార గర్వంతో కళ్ళు నెత్తికెక్కి, శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా, సమాజంలో అలజడి సృష్టించాలని కుట్రలో భాగమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అమిత్ షాపై తక్షణమే దేశద్రోహం కేసు నవోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.



"అంబేద్కర్ నామ జపం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయింది. అన్ని సార్లు దేవుడు పేరును స్మరిస్తే ఏడు జన్మలు పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారు" అని హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అన్న మాట బీజేపీ మనసులో వున్న మాట, ఇది బిజెపి అసలు స్వరూపం అని అన్నారు. భారత రాజ్యాంగం కలిపించిన ఆర్టికల్ 326 వల్లనే దేశ ప్రజల ఓటు హక్కు ద్వారా మిమ్ముల్ని ఎన్నుకొని చట్ట సభల్లోకి పంపారు. ఎ దేవుడు నిన్ను పంపలేదు. వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశాన్ని రక్షించే బాధ్యతలో ఉండి, మతం మత్తులో అడ్డగోలుగా మాట్లాడుతే, ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# అమిత్ షాను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలి

**-భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సహించరానిది**
**-మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం**



**నంగునూరు, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):** భారత దేశ సర్వోన్నత సభ పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని అని మాల మహానాడు నాయకులు అన్నారు. మాల మహానాడు నాయకులు గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు దాసరి రమేశ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని రాజ్యాంగ రూపంలో అందించిన ఆదర్శమూర్తి అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించరానిది అని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం మంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అమిత్ షా తన మాటలు వెనక్కి తీసుకొని భారత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రాగుల కృష్ణ, రవి, రాకేష్, సాయి, శ్యామ్, నరేష్, శ్రీనివాస్, ప్రశాంత్, మహేష్, రాజు, చందు, అఖిల్, లడ్డు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మా జిల్లా ఎప్పుడూ ముందుంటుంది

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగావాన్, కామారెడ్డి**





**కామారెడ్డి జిల్లా డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక ):** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ – యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగవాన్ పాల్గొని మాట్లాడుతూ సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు. ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, జడ్ పి హెచ్ ఎస్ భిక్నూర్ ప్రధానోపాధ్యాయులు వారి వారి పర్యావరణ ఉపన్యాసాలతో విద్యార్థులకి చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిఏఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సీజీఆర్ సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణం లో అంబేద్కర్ పై హేళనగా మాట్లాడిన అమిత్ షా శవయాత్ర

**ర్యాలీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అంబేద్కర్ సంఘ సభ్యులు**



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బోర్లం గ్రామంలోఅంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు సాయిలు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిండు పార్లమెంట్లో బాబాసాహెబ్ అంబేద్కర్ పై హేళనగా మాట్లాడి కించపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బోర్లం గ్రామంలోని వీధుల గుండా అమిత్యాశ శవయాత్ర తీసి బోర్లం గ్రామ అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామ గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించగా అనంతరం దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ అమిత్ షాకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు చేశారు భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కులు సర్వమానవవాలి కి సమానంగా చూసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సమావేశాల్లో హేళనగా చేసి మాట్లాడడం నిండు పార్లమెంట్ చట్ట సభకే అవమానంగా భావిస్తూ భారత ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలనిఅమిత్ షా ను డిమాండ్ చేశారు భారత ప్రజలందరి చేత గెలిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బడుగు బలహీన వర్గాల ను కించపరిచినట్టు భావిస్తూ ప్రధాని మోడీ వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్షాను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం అధ్యక్షులు నల్లుల్ల సాయిలు అంబేద్కర్ సంఘం సభ్యులు కార్యవర్గ సభ్యులు దళిత సోదరులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్త భవనంలోకి గ్రంథాలయం మార్పు

**- గ్రంథాలయ సొంత భవనాన్ని పరిశీలించిన సుహాసిని రెడ్డి**
**- మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి**



**నర్సాపూర్ ప్రతినిధి డిసెంబర్:19( తెలంగాణ దినపత్రిక )**కౌడిపల్లి శాఖ గ్రంథాలయం అతి త్వరలో గ్రంథాలయం సొంత భవనంలోకి మారుస్తానని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గ్రంథాలయ సొంత భవనంలో కొనసాగుతున్న పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం సందర్శించారు ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ కౌడిపల్లి శాఖ గ్రంథాలయం శిథిలవస్థకు చేరుకుందని సొంత గ్రంథాలయ భవనంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం కొనసాగుతుందని సబ్ డివిజన్ కార్యాలయం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మరో రెండు పాత భవనాలను సుహాసిని రెడ్డి పరిశీలించారు త్వరలో ఆ శాఖకు మరొక భవనం కేటాయించిన తర్వాత ఆ కార్యాలయంలో గ్రంథాలయం ఏర్పాటు అన్ని అంగులతో అందరికీ సౌకర్యవంతంగా ఉండేటట్లు చేస్తానని అన్నారు . తన హయాంలో అన్ని గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలతో పాఠకులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని గ్రంథాలయ లభివృద్ధికి సంబంధిత మంత్రి తో చర్చించి మరిన్ని నిధులు జిల్లాకు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ కౌడ శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా ,మాజీ సర్పంచులు శివ ఆంజనేయులు ,నర్సింగ్ రావు నాయకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పైప్ లైన్ మరమ్మతలు చేయించిన 28 వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ అలీ భాయ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక** 28వ వార్డ్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వెనకాల గత కొన్ని రోజులుగా సింగరేణి పైపు లైన్ నుంచి నీరు లీకేజై ఇండ్ల ముందటికి చేరి రోజు నడవడానికి ఇబ్బంది అవుతుందని వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ అలీ భాయ్ కి,తెలియ పరచగా,వారు సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేసి, దగ్గరుండి మరమ్మతులు చేయించడం జరిగింది,తక్షణమే స్పందించిన వార్డ్ ఇంచార్జ్ అలి భాయ్ కి,సింగరేణి అధికారులకు వార్డు ప్రజలు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ 28 వ వార్డు ప్రెసిడెంట్ గద్దెల ధర్మేందర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మాల మహానాడు నాయకులు అరెస్ట్

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 19:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడి కి వెళ్తున్న క్రమంలో మాల మహానాడు నాయకులను మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పోలీసులు గురువారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జెఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ మాట్లాడుతూ..దళితుల మధ్య చిచ్చు రేపుతున్న ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీంకోర్టు వెనక్కి తీసుకోవాలన్నారు. అరెస్టయిన వారిలో ఆశోద భాస్కర్ తో పాటు దాసరి ప్రకాష్ బొడ్డు అశోక్ మాదిరి ప్రశాంత్ చదలయాకాంతం కారం ప్రశాంత్ లు ఉన్నారు.

# జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):-** సిఎం కప్ -2024 పోటీలలో భాగంగా కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు పోటీలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడి దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై క్రీడాకారులతో చదరంగం పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సిఎం కప్ -2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని,

జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 27న మండల, 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల

# ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలి

**- సీఐటియు జిల్లా కమిటీ**
**సభ్యులు అమ్ముల బాల నరసయ్య**



**కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 27, 28 తేదిలలో మండల, జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య పిలుపునిచ్చారు. కొండపాక మండలం రవీంద్రనగర్ సిఐటియు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద కొమురయ్య, బాలనర్సయ్యలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపాలని శాంతియుత ధర్నాకు బయలుదేరుతున్న కార్మికులందరనీ అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులు చేయడమంటే ఉన్న హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ఇలాంటి రాజరిక పరిపాలన వదిలి ప్రజా కార్మిక హక్కుల కోసం పనిచేయాలని అన్నారు. అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపాలనుకోవడం అవివేకం అని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్మికులపై ఉక్కు పాదం పెట్టడం ఏంటని మండిపడ్డారు. గత ప్రభుత్వ అడుగుజాడల్లోనే ఈ ప్రభుత్వం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పనిచేస్తున్న కార్మికులందరినీ గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేసి ప్రభుత్వమే గ్రాండ్ విడుదల చేసి కార్మికుల అకౌంట్లో వేయాలని కోరారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా పది లక్షలు వెంటనే చెల్లించాలని, తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో 27న మండల కేంద్రాలలో28న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాలు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో భవిష్యత్తు ఉద్యమాలకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శి పల్లె శ్రీనివాస్, జాలిగామ ప్రభాకర్, మండల నాయకులు గొడుగు నారాయణ, ఆరుట్ల నర్సింలు, దబ్బేట సుధాకర్, ముస్త్యాల రాజు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని అవమానించిన అమిత్ షా

**-ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకుల ఆగ్రహం**




**నంగునూరు, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో అవమానించి, వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం ద్వారా భారత రాజ్యాంగాన్ని అవమానించారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవులపల్లి రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ నామ జపం ఫ్యాషన్ అయిపోయిందని అమిత్ షా వ్యాఖ్యానించడం దారుణం అన్నారు. అంబేద్కర్ బదులుగా దేవుని పేరును స్మరిస్తే ఏడు జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారు అని హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనడం బి జె పి లోని మనువాద భావాలకు నిదర్శనం అన్నారు. బిజెపి నేతల మనసులో ఉన్న మాట అమిత్ షా నోట బయటకు వచ్చిందని చెప్పారు. తాము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నమ్మే వాళ్లమని, అంబేద్కర్ వారసులమని, అంబేద్కర్ నే స్మరించుకుంటామని అని చెప్పారు. అమిత్ షా అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ మాట్లాడడం సహించమన్నారు. వెంటనే భేషరతుగా అమిత్ షా పార్లమెంటులోనూ, బహిరంగంగా క్షమాపణ చెప్పడమే కాక మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్ర హోం మంత్రి అయ్యాననే సోయి లేని అమిత్ షాకు లేకపోవడం దారుణం అన్నారు. బి జె పి, ఆర్ ఎస్ ఎస్ లకు రాజ్యాంగంపై అవగాహన, గౌరవం లేదు అని విమర్శించారు. ఎన్ డి ఎ ప్రభుత్వ పెద్దలు చరిత్రను మార్చే విధంగా ముందుకు వెళుతున్నారని ఆరోపించారు . ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, దేవులపల్లి బొక్కల లక్ష్మణ్, దేవులపల్లి ప్రసాద్, దేవులపల్లి రాంబాబు, దేవులపల్లి రాజు, దేవులపల్లి కనకరాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** ఇంటిముందు నిలిపి ఉంచిన ప్యాసింజర్ ఆటోను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన సిద్దిపేట మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిసినగండ్ల గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల మేరకు సిరిసినగండ్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి సాయిబాబా అనే వ్యక్తి తన సొంత ప్యాసింజర్ ఆటోను రోజు మాదిరిగా కిరాయికి తింపి ఇంటికి చేరుకుని రాత్రివేళ ఇంటి ముందు పార్కు చేసి నిద్ర పోయాడు. గురువారం తెల్లవారుజామున చూసేసరికి ఆటో కాలిపోయి ఉన్నట్లు పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కాలబెట్టడంతో ఆటో పూర్తిగా దగ్ధమైందని బాధితుడు సాయిబాబా ఫిర్యాదులో పేర్కొన్నట్లు విద్యాసాగర్ తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన



**కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** సిరసినగండ్ల గ్రామపంచాయతీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని గత కొన్ని రోజులుగా వివిధ నిరసన ప్రదర్శనలు చేపడుతున్న విషయం విదితమే. సిఐటియు నిరసనలో భాగంగా నల్లబ్యాడ్జిలు ధరించినట్లు మేడోజు రమణాచారి, దెబ్బట కనకవ్వ, నరసయ్య తదితరులు తెలిపారు. కార్యక్రమంలో లలిత, భూదేవి, భాను, మల్లేశం, గోపాల్ పాల్గొన్నారు.

# ఆధునిక మనువే ఈ అమిత్ షా

**- అమీత్ షా దేశ ప్రజలలకు క్షమాపన చెప్పాలి**
**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):పార్లమెంట్ లో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గజ్వేల్ మండలం అనంతరావు పల్లిలో గురువారం దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. అమీత్ షా దేశ ప్రజలకు క్షమాపన చెప్పాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో అమీత్ షా మాట్లాడుతూ భీంరావు అంబేద్కర్ జీ పేరును తీసుకోవడం ఫ్యాషన్ అయింది. అంబేద్కర్ పేరుకు బదులు దేవునుని స్మరిస్తే ఏడుతరాల స్వర్గం ప్రాప్తిస్థదని హేళన చేసే విధంగా మాట్లాడటం అంటే అంబేద్కర్ పట్ల అంబేద్కర్ వాదుల పట్ల బీజేపీ వాళ్ళ నిజ స్వరూపం బయటపడిందన్నారు. అంబేద్కర్ అంటే సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక మార్పు, విప్లవానికి చిహ్నం అని, హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటన బాబా సాహెబ్ బడుగు, బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన చారిత్రక సహకారాన్ని అవమానించారని అన్నారు. కానీ దళితులకు ఇతర నిర్లక్ష్యానికి గురైన వారికి, వారి ఏకైక దేవుడు బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్, ఎవరి వల్ల ఈ తరగతులకు రాజ్యాంగంలో చట్టపరమైన హక్కులు లభించాయో, ఆ రోజునే ఈ తరగతులకు ఏడు జన్మల పాపాలు పాటపంచాలయ్యాయన్నారు. దేశంలోని ప్రజలందరు నిరసన వ్యక్తం చేస్తూ మనువాదుల నిజస్వారూపాన్ని తెలియచేస్తూ పెద్దెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అంబేద్కర్ పట్ల అమీత్ షా కు ఏమాత్రం గౌరవం ఉన్న క్షేమాపన చెప్పి చేసిన వ్యాక్యాలకు ప్రయాశ్చితం పొందలన్నారు. ఈ కార్యక్రమంలో కొటయ్య, రాజు, సామయ్య, రాజు, రిత్విక్, బాబు పిల్లలు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

**- ఎస్సై శ్రీనివాస్**



**కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** సామాజిక రుగ్మతలైన మూఢనమ్మకాలు, అంటరానితనానికి దూరంగా ఉండాలని కుకునూరు పల్లి ఎస్సై శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. కనువిప్పు కార్యక్రమంలో భాగంగా పోలీసు కళాబృందంతో బుధవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రజలందరూ కలిసిమెలిసి సమిష్టిగా ఉండాలన్నారు. గ్రామాభివృద్ధికి పరస్పరం సహకారం అందించుకోవాలని సూచించారు. కుల కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు మనిషి ఎదుగుదలకు ఉపయోగపడాలన్నారు. సామాజిక వర్గాల నుండి వెలివేయడం పెద్ద నేరమని తెలిపారు. ప్రజలు చట్టాన్ని చేతిలోకి ఎట్టి పరిస్థితిలో తీసుకోవద్దని అన్నారు. లేనిపోని అనుమానాలతో క్షుద్ర పూజలపై అపోహలు పెంచుకోకూడదన్నారు. మంత్రాల నేపంతో ఆరోగ్యం చెడగొట్టుకోకూడదన్నారు. ఆస్పత్రిలో వైద్యుల సూచన మేరకు వైద్యం చేసుకోవాలని అన్నారు. అవసరమైన మేరకే సెల్ఫోన్ వినియోగించాలన్నారు. ఫోన్ పే, గూగుల్ పే చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, ప్రకాష్, హరిప్రసాద్, బిక్షపతి, శైలజ తదితరులు నాటకం, పాటలు రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు .

# అర్హులైన మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 19:** తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్ లు అందిస్తున్నారు,కావున 2024 డిసెంబర్ 31 తేదీ లోపు,మైనారిటీ మహిళలు అనగా ముస్లిం,సిక్కులు,భుద్దిస్ట్, జైన్స్, పార్సిస్ చెందిన వారు ఆన్ లైన్ %ు+ూదీవీమీా ఔవఎ ాశీత్తుశ్రీ:్స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% ద్వారా అప్లికేషను చేసుకొని,అప్లికేషను హార్డ్ కాపీ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి,నల్లగొండ కార్యాలయము నందు సబ్మిట్ చేయాలి.నిరుద్యోగ నిరుపేద మహిళలు,విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాద, ఒంటరి మహిళలలకు ప్రాధాన్యత ఇవ్వబడును.ధరఖాస్తు కొరకు కావలసినవి:తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ.1,50,000 లు మరియు పట్టణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ. 2,00,000 లక్షలు మించకుండ ఆదాయ దృవపత్రం కలిగి ఉండవలెను.వయస్సు 18 నుండి 55 సం.ల సంవత్సరాలు మద్యన ఉండవలెను (వయస్సు కు ఓటరు ఐడి/ ఆధార్ కార్డ్, తప్పనిసరి).తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఖచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకొని, టైలరింగ్ సర్టిఫికేట్ ను కలిగి ఉండవలెను.ఒక కుటుంబానికి/ ఇంటికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడును కనీసం 5వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలి.జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టి. విజయేందర్ రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు.

# బీసీ కాలనీలో తరచుగా విద్యుత్తు సమస్య

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**



**పెబ్బేరు, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక)** పెబ్బేరు మున్సిపల్ పట్టణం బిసి కాలనీలో తరచుగా విద్యుత్తు అంతరాయాలుజరుగుతున్నాయి. కారణం ఏమిటంటే? దాదాపుగా 25 %ూదీ% కేబుల్స లాగడం జరిగింది కాలనీలో ఎన్నో రకాల అపార్ట్మెంట్లో ఉన్నాయి. దానికి అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్లు, లేదా కేబుల్ మార్పిడి చేయాలి, కాబట్టి ఆనాడు ఉన్న ట్రాన్స్ఫార్మర్లనే వాడుతూ అధిక లోడు వలన ఎన్నోసార్లు ఏ బి కేబుల్ కాలిపోవడం జరుగుతున్నాయి. సాధారణ సిబ్బంది వాటిని ఎప్పటికప్పుడు కరెంటు సరఫరా చేస్తున్నారు. కానీ శాశ్వత పరిష్కారము కనుగొనలేదు, ప్రస్తుతము ఉన్న అత్యధిక కనెక్షన్ల వల్ల నాటి ఏవి కేబుల్ కెపాసిటీ తట్టుకోనక ప్రతిరోజు ఎక్కడో ఒకచోట లైన్ తెగి పడుతున్నది, ప్రజలు చనిపోవచ్చు ఇతర ఏమైనా ప్రమాదాలు జరగవచ్చు, కావున వెంటనే యుద్ధ ప్రతిపాదికన బీసీ కాలనీ నందు పూర్తిగా కేబుల్ తొలగించి, అల్యూమినియం కండక్టర్ ద్వారా విద్యుత్తు సరఫరాను చేయాలని బీసీ కాలనీ ప్రజలు కోరుతున్నారు కావున ఇట్టి విషయాన్ని విద్యుత్తు డిపార్ట్మెంట్ వాళ్ళు సీరియస్ గా పరిగణించి, అవసరమైన కొత్త ట్రాన్స్ఫార్మర్లు కొత్త కండక్టర్ వైర్ ను ఏర్పాటు చేసి విద్యుత్తు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే



**కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):** దుద్దెడ గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురువారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా రూపొందించడానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇళ్ళు లేని నిరుపేదలకు మొదటి దశ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. దరఖాస్తుదారులు తమ సొంత స్థల ధృవీకరణ పత్రాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పంజా అఖిల్ యాదవ్, కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్, నూరుద్దీన్, కనకారావు, ఆరేపల్లి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పకృతి వనము(ట్రీ పార్కు) ధ్వంసం

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు**



పెబ్బేరు డిసెంబర్19 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీ పక్కల ఉన్న పకృతి వనము(ట్రీ పార్కు)ను బుధవారం రాత్రి పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ధ్వంసం చేయడం జరిగిందని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎలాంటి అనుమతి లేకుండా చేసిన ఇట్టి దుశ్చర్యను తెలియజేస్తూ, కలెక్టర్ కి పట్టణ అఖిలపక్ష నాయకులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గౌనీ వేమారెడ్డి,అఖిలపక్ష నాయకులు బుర్రమోని రాములు యాదవ్,కొంతం దయాకర్ రెడ్డి,గౌని యుగంధర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,యువ నాయకులు చెలిమిల్ల శివ,అన్నే శ్రీకాంత్, గోనెల అరవింద్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు అంతరాయం



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (డిసెంబర్ 19) వైరా మండలం అసిస్టెంట్ ఇంజనీర్ పీ సుందర్ కుమార్ పత్రిక ప్రకటనలో 132 కెవి ఈ హెచ్ టి సబ్ స్టేషన్ తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మరమ్మతుల దృశ్యం కారణంగా వైరా మండలం లో ఉదయం 10:00 నుండి మధ్యాహం 14:00వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి.

## అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించిన మహేష్ మాదిగ



మరంపల్లి, డిసెంబర్ 19,(తెలంగాణ పత్రిక)పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ తెలిపారు భారత రాజ్యాంగ నిర్మాత,దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడైన అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని,పార్లమెంట్ లోనే ఆయనను, ఆయన రూపుదిద్దిన రాజ్యాంగాన్ని అవమానించడం దారుణమని రాజ్యాంగాన్ని అవమానపరిచిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలనీ పేర్కొన్నారు భారత దేశం లో అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారని, కోట్లాది మంది భారత దేశ ప్రజల , అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు స్వచ్ఛ,సమానత్వా,హక్కులకు అంబేద్కర్ ప్రతీక అని మహేష్ మాదిగ వ్యాఖ్యానించారు. మన హృదయాలలోమన పెదవులపై ఆనందంతో ఆయన నామాన్ని జపించుదాం అని మహేష్ మాదిగ పిలుపునిచ్చారు.

## క్రిస్టమస్,నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి: డీజే లకు అనుమతి లేదు

### డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 19:మిర్యాలగూడ డివిజన్ ప్రజలు క్రిస్టమస్,నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సూచించారు.ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు క్రిస్టమస్ న్యూ ఇయర్ సెలబ్రేషన్ వేడుకలో డీజే లు సౌండ్ బాక్సులు నిషేధం.రాత్రి సమయంలో రోడ్లపై తిరిగే ప్రజలకు,మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన రోడ్లపై అసభ్యకరమైన నృత్యాలు కేక్ కటింగ్ లు డీజే సౌండ్ బాక్సులు ఏర్పాటు నిషేధమని తెలిపారు ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని పోలీస్ శాఖ తరపున హెచ్చరించారు.పై నిబంధనకు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సూచించారు.

## అమిత్ షా, బహిరంగ క్షేమపన చెప్పాలి , జిల్లా మైనారిటీ అధ్యక్షులు సాహెబ్ సాహెబ్ ,

రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 19భారత రాజ్యాంగ వేత్త డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేత్కర్ గారి గురించి లోక్ సభలో అమిత్ షా మాట్లాడిన విధానాన్ని ఖండిస్తూ అంబేద్కర్ గారి పేరు ను పలికే బదులు దేవుని పేరు పలికితే పుణ్యం వస్తుంది అన్న అమిత్ షా ఈ రోజు మీరు ఉన్నతస్తయి పదవులలో వున్నారు అంటే అది మన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కద ఈ రోజు భారత దేశం మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మరియు అన్ని మతాల ప్రజలకు అయన రచించిన రాజ్యాంగం ద్వారానే ఈ రోజున భారత దేశ పురోగతి అభివృద్ధి చెందింది అన్నారు, ఖబర్దార్ బీజేపీ నాయకుల్లారా ఇకపై చెరిత్ర తెలుసుకొని మాట్లాడాలి అలాగే ఇంకొక సారి ఆ మహనీయుని గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదు అని హేచ్చరించారు, ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి గ్రామాశాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, నాయకులు పాశం నాగిరెడ్డి, ల్యగల చెంద్రారెడ్డి, తదితరులు పాలొగొన్నారు



## నేను సైతం లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి
# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణ...
### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి...

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్19 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి, మన తెలంగాణ. గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించడంతోపాటు చోరీలను అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు నేను సైతం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో గ్రామాలలోని బ్యాంకులు ఫంక్షన్ హాల్లో హెూటలు లాభాలు ప్రైవేట్ ఫైనాన్స్లో వైన్సులు దుకాణాల వద్ద సిసి కెమెరాలు లోపలే కాకుండా బయట కూడా ఏర్పాటు చేయాలని దీని ద్వారా చోరీలను అరికట్టవచ్చని ఎస్పి అన్నారు. అక్రమంగా ఇసుక మట్టిని గ్రామాల శివారులలో డబ్బులు చేసి తిప్పలు లారీల ద్వారా బయట ప్రాంతాలకు తరలిస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని



హెచ్చరించారు గ్రామాలలో డ్రగ్స్ గంజాయి ఇతర పదార్థాల వాడకంపై పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని మత్తుకు బానిసైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం పాట విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పి అన్నారు ఎస్పీ వెంట తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి సిఐ రంగి కృష్ణ తదితరులు ఉన్నారు.

# సెకండ్ ఏఎన్ఎం లను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి



తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 జగిత్యాల జిల్లా ప్రతినిధి:గత ఇరవై సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో పలు రకాల స్కీమ్ లలో సెకండ్ ఏఎన్ఎం లుగా పని చేస్తున్నామని వీరంతా నలభై ఐదు సంవత్సరాలకు పై బడిన వారు కాబట్టి పోటీ పరీక్షలు రాసే పరిస్థితి లేనందున పై సూచన ప్రకారం దశాబ్ది కాలంలో ఎలాంటి రాత పరీక్షలు లేకుండా వీరి సర్వీసు క్రమబద్ధీకరణ కోసం చేసిన పోరాటాలు, సమ్మెలు దృష్టిలో ఉంచుకొని రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయుటకు గాను వైద్య ఆరోగ్య శాఖ నందు గల ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన త్రి సభ్య కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఎలాంటి చర్చలు జరపకుండానే పాత నోటిఫికేషన్ తో రాత పరీక్షకు తేదీని ప్రకటించడంతో సెకండ్ ఏఎన్ఎం లకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఈ నేపద్యంలో ఉన్నతాధికారులతో కూడిన త్రి సభ్య కమిటీ చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాల్సి ఉంది. కావున రాత పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయగలరని కోరుతున్నాం. అందుకుగాను మేము న్యాయ పోరాటానికి సిద్ధం అయ్యి 48 గంటలు నిరవధిక సమ్మె 19 వ తేది గురువారం నుండి 20 వ తేది శుక్రవారం రోజు వరకు నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధమయ్యమని సెకండ్ ఏఎన్ఎం లు తెలిపారు. రాత పరీక్ష లేకుండా సెకండ్ ఏఎన్ఎం లను ప్రతి ఒక్కరినీ రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కొత్తగూడెం మున్సిపాలిటీలోని గిరిజనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### - లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి-నేటికీ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఎవరో తెలియని దుస్థితి: సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక :ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో గిరిజనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని ఎస్టీ వార్డుల్లో అధిక మొత్తంలో ఇందిరమ్మ యూనిట్లు కేటాయించాలని కోరారు. రామవరం ఏజెన్సీ ప్రాంతంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నిబంధనను తొలగించాలని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ ఉండదని, ఏవేవో నిబంధనలు పెట్టి గిరిజనులకు అన్యాయం చేయొద్దని వెల్లడించారు. వెంటనే కొత్తగూడెం ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ ఈ అంశంపై దృష్టి సారించాలని తెలిపారు. అంతేకాకుండా వార్డుల వారీగా ఎన్ని ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారో



చెప్పాలని కోరారు. నేటికీ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల పేర్లు కూడా తెలియని దుస్థితి వార్డు ప్రజలకు దాపరించిందని మండిపడ్డారు.

## మంత్రికి పదవికి రాజీనామా చేయాలని నారాయణరావు పేట మండల మాదగ జేఏసీ నాయకులు డిమాండ్



సిద్దిపేట, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక): రాజ్యాంగ సభలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మంత్రికి పదవికి వెంటనే రాజీనామా చేయాలని మాదిగ జేఏసీ నారాయణరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట పట్టణం ముస్తాబాద్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభల్లో అంబేద్కర్ ని అంబేద్కర్ అంబేద్కర్ అంటూ హేళన చేసి మాట్లాడుతూ దేవునికి మొక్కాలని, ఏడు జన్మలు ఉంటాయి మోక్షం దొరుకుతుందనడం విడ్డూరం ఉందన్నారు. అప్పుటి నుండి ఇప్పటివరకూ భారతదేశంలో శూద్రులుగా అతిశూద్రులుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలుగా బహుజనులుగా చిత్రీకరించబడ్డటువంటి వర్గాలకు ఏ దేవుడు న్యాయం చేయలేదన్నారు. కానీ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కులు, స్వేచ్ఛ, స్వతంత్రం, సమానత్వం, సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం కావాలని కోరాడన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలతో పాటు రాజకీయ ప్రవేశ అవకాశాలు కల్పించాడ న్నారు. అమిత్షా చెప్పినట్టు, నమ్మినటువంటి మనుధర్మ శాస్త్రములో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఎలాంటి స్వేచ్ఛ, సమానత్వం, ఆస్తి, సంపద, అసలు హక్కులే లేవన్నారు. మరి అలాంటి వారికి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని అవకాశాలు ఇచ్చి బహుజనులు దేవుడైనాడన్నారు. అలాంటి దేవుడిని అవమాన పరచించిన అమిత్ షా వెంటనే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి అందరికీ క్షమాపణ చెప్పి తన హెూం మంత్రికి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి బాబు బహుజన నాయకులు దండు శంకర్, జెఏసి కన్వీనర్ రోమాల శంకర్, మండల టిఆర్ఎస్ నాయకులు మంద కనకయ్య, బింగి బిక్షపతి దండు ప్రభాకర్, కొంపెల్లి ప్రభుదాస్, బెజం సత్తయ్య, బింగి యాదగిరి, బొడ్డు బాలరాజ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలి...

### - అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా లోకేశ్వరంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం
### - దళిత సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత

నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక): బుధవారం అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రిగా ఒక గౌరవప్రదమైన పదవిలో కొనసాగుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఉద్దేశించి అవమానకరంగా అనుచిత వాక్యలు చేయటం సమంజసం కాదని అన్నారు. అమిత్ షా తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయన రాజీనామా చేసేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మోతిరామ్ కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ష ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మోదం శంకర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ తాలూకా ఉపాధ్యక్షుడు శ్రీరాములు,మండల గౌరవ అధ్యక్షుడు దండే రమేష్, మాజీ ఎంపీటీసీ సాయన్న, డీలర్ గంగన్న,మండల జనరల్ సెక్రెటరీ చందు, కైలాష్, బండి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీసుదీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేకొండలో ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి జాతర



చిగురుమామిడి,డిసెంబర్19తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి జాతరను గురువారం జాతర కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం పోచమ్మ బోనాలను,మంగళవారం ఘటంకొండ తీసుకురావడం,బుధవారం పెద్దమ్మతల్లి బోనాలు,గురువారం పెద్దమ్మ తల్లికి అభిషేకం,హెూమం తదితర కార్యక్రమాలను ముదిరాజు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీపెద్దమ్మతల్లి ఆలయ చైర్మన్ పిట్టల శ్రీనివాస్,మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గందే చిరంజీవి,కార్యదర్శి పిట్టల రాజేందర్,దేవస్థాన కమిటీ మెంబర్స్ అందరి ఆధ్వర్యంలో జాతర ను విజయవంతం చేయడం జరిగిందన్నారు. పెద్దమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ తెలంగాణ ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి మీడియా ఇన్చార్జి నెల్లి శంకర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వాజేడు మండలంలోని గ్రామాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలి.మాదిగలకు 12%రిజర్వేషన్ అమలు చేయాలి.- చెన్నం స్వామి మాదిగ



వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబర్ 19వాజేడు మండలం నుండి ఈ రోజు హనుమకొండ జిల్లాకు విచ్చేసిన ఏక సభ్య కమిషన్ ను కలిసి మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని, అదే విధంగా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిటీ కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ గారికి వినతి పత్రం వాజేడు మండల అధ్యక్షులు స్వామి జిల్లా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక



నర్సంపేట డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నర్సంపేట టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ కట్ల రామచందర్ రెడ్డి ,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ ,సహ ఎన్నికల ఇంచార్జ్ కొంకిసా విగ్నేష్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ , వరంగల్ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకొని బూత్ కమిటీలను నిర్మించడం జరిగింది. జరిగిన బూత్ కమిటీ ఎన్నికల్లో 164 బూత్ అధ్యక్షులు చిలు వేరు అన్వేష్ని భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికల్లో ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా విద్యకు, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి-అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్-19:- గురువారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల ముగింపు వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈనెల 16 వ తేదీ నుంచి నేటి వరకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు పతకాలను, కప్పులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో విజయం సాధించకపోయినప్పటికీ, పోటీల్లో పాలుపంచుకోవడం కూడా గొప్ప విషయమని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. క్రీడల ద్వారా మానసిక శారీరక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. క్రీడల్లో అందించు పలు ధ్రువీకరణ పత్రాలు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎసిఈజి పద్మ, జిల్లా ఒలంపిక్స్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యాముల్, ఎస్ జి ఎఫ్ రవీందర్ గౌడ్, సెక్రటరీ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# కోర్టు భవనం ప్రారంభానికి సిద్దం చెయ్యాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా జడ్జీ సాయు రమాదేవి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీలో జూనియర్ సివిల్(సెషన్) కోర్టు భవనం ప్రారంభానికి సిద్దం చెయ్యాలని జిల్లా జడ్జీ సాయు రమాదేవి అధికారులను ఆదేశించారు. గురువారం చేర్యాల మున్సిపాలిటీ లోనీ పాత ఎంపీడిఓ కార్యలయంలో ఏర్పాటు చేయబోయే జూనియర్ సివిల్ (సెషన్) కోర్టును అతి త్వరలో ప్రారంబించడానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి జిల్లా జడ్జీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నేషనల్ హైవే నుండి భవనానికి లోనికి వచ్చే మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చెయ్యాలని బయట ఎలాంటి గుంతలూ కనబడకుండా పుడ్చాలని మున్సిపల్ అధికారులను తెలిపారు. కోర్టు ఆవరణలో ప్లాంటేషన్ చెయ్యాలని సూచించారు. బయట మెట్లవద్ద చుట్టూ రిలింగ్, లోపల ఫర్నీచర్ వసతి, మైక్ ఆరెంజ్ మెంట్లు, ఫ్లవర్ డెకరేషన్, ఎమైన చిన్న చిన్న మైనర్ రిపేర్లు లేకుండా పూర్తి చెయ్యాలని సూచించారు. హైకోర్టు పలువురు ప్రముఖులతో ప్రారంభం కావునా బారి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఎసిపి సతీష్ కి తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, బార్ కౌన్సిల్ సభ్యులందరు సమన్వయంతో ప్రారంభానికి సిద్దం చెయ్యాలని ఆదేశించారు. వీరి వెంట సిద్దిపేట ఆర్డిఓ సదానందం, డిఎల్పిఓ మల్లిఖార్జున్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంపిడిఓ మహమ్మద్ అలీ, పోలీస్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# జాతీయ కళా రత్న అవార్డు పొందిన వీరాంజనేయులు గౌడ్ కు సన్మానం..



తెలంగాణ పత్రిక /శంషాబాద్ ఇటీవల బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ఫంక్షన్లో జాతీయ కళా రత్న అవార్డు పొందిన సోలిపూర్ నివాసి పులిమామిడి వీరాంజనేయులు గౌడ్ ను గురువారం నాడు షాద్నగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ మాట్లాడుతూ... కలల పట్ల ఎంతో మక్కువ కలిగిన వ్యక్తి వీరాంజనేయులు గౌడ్ అని వారిని సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ వారికి ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ... కళాకారులు ప్రదర్శించే కలలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, కళాకారులకు ఎక్కడికి వెళ్లినా సముచిత గౌరవం దక్కుతుందని, సమాజంలో ఏ మార్పు రావాలన్నా కళాకారుల చేతనే అది సాధ్యపడుతుందని కళాకారులను ఇటు ప్రభుత్వ రంగ సంస్థలు అటు స్వచ్ఛంద సంస్థలు గుర్తించి గౌరవించటం చాలా గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి బాదేపల్లి సిద్దార్థ, కళాకారులు శివప్రసాద్, సిఐటియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... నన్ను గౌరవించి నాకు ఈ సన్మానం చేసిన పెద్దలకు ధన్యవాదాలు అని అన్నారు.

# ప్రజల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందించాలి

## - బ్యాంకర్లకు సూచించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక): జిల్లా ప్రజల ఆర్థిక అభివృద్ధికి రుణాలు అందివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ బ్యాంకర్లకు చూసించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల రుణాలను మంజూరు చేయడంలో బ్యాంకుల పనితీరు పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి లబ్ధిదారులకు నిర్దేశిత లక్ష్యం మేరకు చేరేలా స్వయం ఉపాధి రుణాలను సకాలంలో అందించాలన్నారు. అలాగె కేంద్ర, రాష్టలకు సంభందించిన ప్రస్తుతం ఉన్న స్కింలతో పాటు నూతన స్కీమ్ ల స్వయం ఉపాధి రుణాలను ప్రాధాన్యతగా తీసుకుని అందించాలిన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర, వ్యాపార, ఎంఎస్ ఎంఇ ఋణాలను అందించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ రుణాల లక్ష్యం 895.69 గాను 643 కోట్ల రుణాలను అందించామని మిగతా లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆర్సెటి ఒక వరమని సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల ఆర్ సెటి లో 10 నుండి 60 రోజుల వ్యవదితో వివిధ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి రుణాలను కూడా అందించడం కూడా జరుగుతుంది కాబట్టి బ్యాంకర్లు మీ వద్దకు వచ్చే గ్రామీణ నిరుద్యోగులకు ఆర్ సెటి గురించి తెలియజేయాలన్నారు. ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి గణేష్, నాబార్డ్ ఏజిఎం నిఖిల్, ఆర్ సెటి డైరెక్టర్ రాజలింగం, వివిధ బ్యాంక్ ల ఆర్ఎంలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాల వ్యాన్ ఢీకొని స్కూల్ విద్యార్థిని మృతి




చిగురుమామిడి,డిసెంబర్19(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న ఓ చిన్నారిని అతివేగంగా వస్తున్న ఓ పాల వ్యాను ఢీకొట్టడంతో తీవ్ర రక్తస్రావంమై మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్,గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... బొమ్మనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న బొల్లి మహేష్ కు ఇద్దరు కూతుళ్లు కాగా చిన్న కూతురు బొల్లి మహి(7)సంవత్సరాల అనే చిన్నారి పాఠశాల ముగిసిన అనంతరం తన ఇంటికి వెళ్తున్న క్రమంలో పాపను టిఎస్ 23%% 6285 నంబర్ గల మిల్క్ వ్యాన్ డ్రైవర్ అయిన రాకేష్ అనే వ్యక్తి వెనుక నుంచి టక్కరి ఇవ్వడం వలన తలకుతీవ్ర రక్తస్రావం జరగడంతో వెంటనే 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు వివరించారు. మృతురాలి తండ్రి బొల్లి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్క్ వ్యాన్ డ్రైవర్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ వివరించారు. బొమ్మనపల్లి గ్రామంలోని స్కూల్ ముందు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో యువకుడు మృతి చెందిన సంఘటన మరువకముందే పాఠశాల విద్యార్థి మృతి చెందడంపై గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. చిన్నారి మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోదించిన తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది.

# అమిత్ షా వాక్యలపై మండిపడ్డ మాల మహానాడు

## దిష్టి బొమ్మ దగ్ధం-క్యాబినెట్ నుండి బర్తరప్ చేయాలని డిమాండ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి-(భైంసా)-తెలంగాణ పత్రిక-డిసెంబర్-19:- రాజ్యసభ సభ్యుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా బుధవారం అంబేద్కర్ గారిపై అనుచిత వాక్యలు చేయటంపై గురువారం మాలమహానాడు ఆద్వర్యంలో నిరసన తెలిపి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకులు బొడ్డు లక్ష్మణ్, బత్తుల రంజిత్,కుంటోల్ల వెంకటస్వామిలు మాట్లాడారు. భారత దేశంలొ అంటరాని బ్రతుకులకు ఒక వెలుగు నిచ్చిన దేవుడు అంబేద్కర్ అని అన్నారు. మేము ఎన్నో దేవుల్లనూ పూజిస్తున్నా కూడా మా అంటరానితనం రూపుమాపబడలేదని అంబేద్కర్ గారి కృషి వలన మాత్రమే మా అంటరానితనం రూపుమాపబడుతోందని అన్నారు. అందువలన అంబేద్కర్ గారు మా దేవుడని అంబేద్కర్ గారిని అవమానిస్తే ఉరుకోబోమనిహొ హెచ్చరించారు. దళితులకే కాదు గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు, మైనారిటీలకు, మహిళలకు హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంతేకాకుండా ఈ దేశంలోని సకల దేవాలయాలకు, మసీదు, చర్చి, ఇతర ఆలయాలకు రాజ్యాంగం రూపంలొ రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కరేనని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రచించి ప్రపంచ వ్యాప్తంగా విగ్రహారాధన కాబడుతూ, ప్రపంచ మేదావిగా కొనియాడబడుతున్న ఏకైకై వ్యక్తి అంబేద్కరేనని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని దేశానికి ఒక రక్షణ శాఖా మంత్రిగా ఉన్న అమిత్ షా మతోన్మాదంతొ వ్యవహరిస్తూ " అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్... అంటూ అనటం ప్యాషన్ అయిపోయిందని, ఎదైనా దేవున్ని జపిస్తే స్వర్గప్రాప్తి లభిస్తుంది అనటం సిగ్గుచేటని అన్నారు. అలా అనుకుంటే దేశమంతా ప్రతిరోజు పూజలు చేస్తోంది. వారి వారి మతాలకి అతీతంగా వారు నమ్ముకున్న దేవుళ్ళని ఆరాదిస్తున్నారు అలాంటప్పుడు అందరికి స్వర్గప్రాప్తి కలగాలి కదా అలా ఎక్కడైనా జరిగితే చూయించాలని భైంసా లో సైతం అంబేద్కర్ వాది శంకర్ చంద్రే బస్టాండ్ ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహం ముందు ఈ విధంగా ప్రశ్నించారు. ఈరోజు మీరు ఆ పార్లమెంట్ లో దర్జాగా కూర్చొని ఆ పదవులు అనుభవిస్తున్నారు అంటే అది డా.బి.ఆర్. అంబేద్కర్ గారి బిక్ష అని గుర్తించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆరాధించబడుతున్న వ్యక్తి దేవుడు కాక ఇంకేం అవుతడని ప్రశ్నించారు..!? ఇకపై అమిత్ షా లాంటి కులోన్మాద, మతోన్మాద శక్తులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలని లేదంటే మీకు చేదు అనుభవాలు తప్పవని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టి నైతికబాధ్యత వహించి అమిత్ షా ను కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిజేపి పార్టీకి దేశవ్యాప్తంగా గుణపాఠం చెప్తామని అన్నారు. ఈకార్యక్రమంలో భైంసా చుట్టుపక్క గ్రామాల ప్రజలతో పాటు, పట్టణవాసులు మరియు నిర్మల్ లో పలువురు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలి



తెలంగాణ పత్రిక 20 మహబూబ్నగర్ జిల్లా గండేడ్ మండల కేంద్రంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పైన కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను ఖండిస్తూ వెంటనే క్యాబినెట్ పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన అంబేద్కర్ సంఘం నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హెూంమంత్రి అమిత్షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పేట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో అంబేత్కర్ వదులు దళిత సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ చిట్లపల్లి బాలయ్య,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోట్యానాయక్, చిట్లపల్లి మల్కయ్య, రంగారెడ్డి పల్లి వివేకానంద, చిట్లపల్లి మహేందర్,వేపురి శ్రీనివాస్, మహిపాల్ గౌడ్, బద్దుల రాములు, పసుల మైబు, హనుమయ్య,కొమ్ము వెంకటేష్, హస్నాబాద్ కృష్ణయ్య, గుముడాల నర్సయ్య, వడ్ల వీరన్న కొప్పుల మాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు హృద్రోగ పరీక్షలు

## -సత్యసాయి సంజీవిని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ పర్యవేక్షణలో ఔట్ రీచ్ క్యాంప్



కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):పుట్టుకతో గుండె సమస్యలు ఉన్న చిన్నారులను సంరక్షించడమే సత్య సాయి సంజీవిని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ ప్రధాన లక్ష్యమని ఆ సంస్థ చైర్మన్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. కొండపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని సుమారు వంద మంది చిన్నారులకు గురువారం నిర్వహించిన ఔట్ రీచ్ క్యాంపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ది స్టెత్ ద్వారా చిన్నారులకు గుండె సమస్యల నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పసిప్రాయంలో చిన్నారులు గుండె సమస్య ఉందో లేదో తెలుసుకోలేరని అన్నారు. బాల్యంలో నిరుపేదలు అనారోగ్యం పారిన పడి గడపకూడదని ఆయన పేర్కొన్నారు. తమ లక్ష్యసాధనలో పేద విద్యార్థులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. ప్రప్రదమంగా కొండపాకలో పేద విద్యార్థులకు ఔట్ రీచ్ క్యాంపు నిర్వహించినట్లు స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు హృద్రోగ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆఫీసర్ జగన్నాధ శర్మ, కాంటిజెనిటల్ హార్ట్ వైద్యుల బృందం, కార్డియాక్ సర్జన్లు తదితరులు పాల్గొన్నారు.

# నా పై కక్ష్యపురితంగా అసత్యపు వార్త కథనాలు ప్రచురించి రాజకీయ పబ్బం గడుపుకునే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం :పిఏసి చైర్మన్ గాంధీ

## - మీరు ఆరోపించినట్టు నిరూపిస్తే ఆ 30 ఎకరాల భూమిని మీకు గాని మీ పత్రిక సంస్థ కు గాని తిరిగి ఇవ్వడానికి నేను సిద్ధం..అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా కేసు వేస్తామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, తెలియచేసారు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక)సీలింగ్ భూములు సమర్పయామి అంటూ ఓ గులామీ పత్రిక, నపై లేనిపోని అవాస్తవాలు, అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన ఓ కథనాన్ని వడ్డి వార్చింది. మాకు పత్రికలు, అన్నా మీడియా అన్నా గౌరవం ఉంది, కానీ కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం నాపై బురదచల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం ఓ పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అసత్యం, అవాస్తవాలు అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పిఏసి చైర్మన్ గాంధీ, తెలియచేసారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ, మాట్లాడుతూ నను రాజకీయంగా ఎదురుకోలేక నా పరువుకు భంగం కల్పించేలా అసత్య వార్తలు ప్రచురించిన వారి పై చట్టపరమైన ,న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని పిఏసి చైర్మన్ గాంధీ, తెలియచేసారు. దాన్ని ఎవరు రాశారు. ఎందుకు రాశారు అనేది పక్కన పెడితే మేము 2000 సంవత్సరానికి ముందుగానే కుత్బుల్లాపూర్ మండలంలో మా కష్టార్జితంతో నేను రాజకీయాల్లోకి రాకముందే మా కష్టార్జితంతో అక్కడ స్థలాలు కొనుగోలు చేశాము,నా కుటుంబ సభ్యుల పేరు మీదుగా 4 ఎకరాలు మరియ ఇతరుల పేర్ల మీద 7 ఎకరాలు కొనుగోలు చేశాము. మొత్తం 11 ఎకరాలు క్లియర్ టైటిల్ ఉన్న భూమి ని మాత్రమే కొనుగోలు చేశాం,నేను కొన్న ఏ ఒక్క భూమి ఎకరం స్థలం కూడా ప్రభుత్వ భూమి కానీ, ఈనాం స్థలాలు కానీ లేవు. అలాంటి భూములను కొనుగోలు చేసే అవసరం నాకు లేదు. కుత్బుల్లాపూర్ మండలంలో తానేదో ఈనాం భూములను, జాగీరు భూములను కొనుగోలు చేసి, ఇంకొన్ని భూములు కబ్జా చేసినట్టు గులాంగిరి పత్రిక చేసిన ఆరోపణలు నిజం అని తేల్చే దమ్ముందా, మీరే ఆరోపణలు వినిపిస్తున్నాయని రాశారు. అంటే వాస్తవాలు కానివే ఆరోపణలు ఎవరికైనా అర్థం అయి ఉంటుంది,రాజకీయాల్లోకి వచ్చాక నా నియోజకవర్గం అయిన శేరిలింగంపల్లిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. నేను ఎక్కడైనా కనీసం గజం జాగా కూడా కబ్జా చేసినట్టు నిరూపించే దమ్ముందా, నేను పార్టీ మారిందే భూ కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకు అని రాశారు, నేను గత రెండు పర్యాయాలు, దాదాపు 9 సంవత్సరాల పాటు బీఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగాను అప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంతోమందిపై చాలా పత్రికల్లో భూ కబ్జాలకు సంబంధించిన వార్తలు కోకొల్లలుగా వచ్చాయి, నాపై ఎన్నడూ కబ్జాలకు సంబంధించిన వార్త అయినా వచ్చిన దాఖలాలు లేవు, కానీ నేను శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకోసం పార్టీ మారగానే నాపై గులాంగిరి పత్రికల అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన వార్తలు రాపించారు. మీరు ఆరోపిస్తున్నట్టు నేను 30 ఎకరాల భూమిని కబ్జా చేసినట్టు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే,ఆ భూమికి నాలా కన్వర్షన్ చేసి కొంతమేర అమ్మానని రాశారు,

నేను ఆ 30 ఎకరాలలో కబ్జా చేసినట్టు మీకు నిరూపించే దమ్ముందా,,మీరు ఆరోపించినట్టు నిరూపిస్తే ఆ 30 ఎకరాల భూమిని మీకు గాని మీ పత్రిక సంస్థ కు గాని తిరిగి ఇవ్వడానికి నేను సిద్ధం,లేదంటే మీరు రాసినవి అసత్యాలని ఒప్పుకోవడంతో పాటు క్షమాపణ చెప్పాలి. అలాగే మీతో ఎవరు ఎందుకు రాపించారో రాష్ట్ర ప్రజలకు వివరించాలి, లేదంటే మీపై మీ పత్రికపై పరువు నష్టం దావా వేసేందుకు ఏ మాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తున్నా, అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా వేస్తామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ , తెలియచేసారు..

# గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన ఇద్దరికీ చోటు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబరు 19: తెలంగాణ రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరికీ చోటు లభించిందని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన దుబాసి మాణిక్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్లీనరీ సమావేశాన్ని బుధవారం హైదరాబాద్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్లీనరీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయగా, అందులో కామారెడ్డి జిల్లా నుండి ఇద్దరికీ ప్రాధాన్యత లభించిందన్నారు. కార్యవర్గ సభ్యులుగా జి సంఘమేశ్వర్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. తను కామారెడ్డి జిల్లాలో సుమారు 2010 నుండి ఇప్పటివరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ కామారెడ్డి జిల్లాలోనూ డివిజన్, జిల్లా అధ్యక్ష పదవులు చేపట్టి వీఆర్వోల సమస్యల పట్ల ఎనలేని సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ సేవలను మా సంఘ నాయకులు గుర్తించి రాష్ట్ర కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా స్థానం కల్పించినందుకు సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. నా మీద పెట్టిన రాష్ట్ర కమిటీ బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ ఏ ఒక్క విఆర్ఓ సోదర, సోదరీమణులకు అన్యాయం జరగకుండా తన వంతు కృషి చేస్తానని తోటి ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

## సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్



పాలకుర్తి,డిసెంబర్19 (తెలంగాణ పత్రిక): సమగ్ర కుటుంబ సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావలసిన రెమ్యూనరేషన్ సర్వే పూర్తి చేసి 20 రోజులు దాటినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ అందలేదు. రెమ్యూనరేషన్ చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎంపీడీ వోలకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను

## మండల ప్రజలకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు

### ఏఎంసీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతి రెడ్డి

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం స్థానిక చర్చిలో క్రిస్మస్ అడ్వాన్స్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి పాల్గొని ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో చర్చిలో జరుగుతున్న ముందస్తు సంబరాలకు ప్రత్యేకంగా ఆహ్వానించిన సందర్భంగా ప్రభువు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించి పిల్ల పాపాలతో సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు, రైస్ బ్యాగులు ఏఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, చర్చి పాస్టర్ జేమ్స్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, పాస్టర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలో ప్రథమ బహుమతి పొందిన నవాబుపేట టీం

### అంతర్రాష్ట్ర పోటీలకు నవాబుపేట విద్యార్థుల ఎంపిక



తెలంగాణ పత్రిక ప్రతినిధి 20 నవాబుపేట మండల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో మొదటి బహుమతి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని నవాబుపేట మండల కోకో విద్యార్థుల టీం సభ్యులు సీల్డ్ తో పాటు మెడల్స్ అందుకున్నారు. జిల్లా స్థాయి టీంకు కోకో సభ్యుల నుండి ఇద్దరినీ లేక ముగ్గురిని ఎన్నుకోవడం జరుగుతుందని జిల్లా క్రీడల అథారిటీ మెంబర్స్ తెలియజేశారు. నవాబుపేట మండలం నుండి విద్యార్థులు చురుకైన క్రీడా స్ఫూర్తితో కసితో జిల్లా స్థాయిలో ఆడారని అందుకనే జిల్లా స్థాయిలో బహుమతి పొందారని ఫిజికల్ డైరెక్టర్ ఇప్పటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగరాజు తెలిపారు.

## రెజ్లింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయికి టిజీ ఎం.ఆర్.జె.సి. కళాశాల విద్యార్థి ఎంపిక



కోటగిరి (తెలంగాణపత్రిక) డిసెంబర్ 19. కోటగిరి మండల కేంద్రంలోని నిజామాబాదులో నిర్వహించిన సీఎం కప్ ఫైనల్ రెజ్లింగ్ పోటీల్లో మైనార్టీ గురుకుల కళాశాల ఎంపీసీ విద్యార్థి భాస్కర్ ప్రథమ బహుమతి సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ తెలిపారు. ఆ విద్యార్థికి ఫిజికల్ డైరెక్టర్ పి. సంజీవ్ కుమార్ కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తహసీల్దార్ పోస్టింగ్‌లకు అడ్డంకి..?!

పాడేరు: ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్అమల్లో ఉండడంతో అల్లూరి జిల్లాలో తహసీల్దార్ల పోస్టింగ్‌కు అడ్డంకిగా మారింది. దీంతో ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. అక్కడి నుంచి వచ్చే ఉత్తర్వుల మేరకు తహసీల్దార్ల పోస్టింగ్‌పై స్పష్టత రానుంది. గత వారం రోజులుగా పోస్టింగ్‌ల కోసం తహసీల్దార్లు ఎదురు చూస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యలలో జిల్లాలోని22మండలాలకు చెందిన తహసీల్దార్లను విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు బదిలీ చేశారు. ఎన్నికలు ముగియడంతో జూలై నెలాఖరులో ఎక్కడి తహసీల్దార్లను అక్కడికి తిరిగి పంపేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయా తహసీల్దార్లకు పోస్టింగ్‌లు ఇచ్చే క్రమంలో స్వల్ప మార్పులు చేస్తూ ప్రభుత్వం మరో ఉత్తర్వును జారీచేసింది. ఎన్నికలకు ముందు పనిచేసిన అసెంబ్లీ స్థానంలో కాకుండా జిల్లా యూనిట్‌గా తీసుకుని వేరే అసెంబ్లీ నియోజకవర్గంలో తహసీల్దార్లకు పోస్టింగ్‌లు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వివిధ జిల్లాలో పనిచేసిన తహసీల్దార్లు అక్కడ నుంచి రిలీవయ్యారు. అలాగే ఈ జిల్లాలో పనిచేస్తున్న ఆయా ప్రాంతాలకు చెందిన తహసీల్దార్లు ఇక్కడనుంచి రిలీవ్ అయి ఆయా జిల్లాల్లో విధుల్లో చేరారు. తమ పోస్టింగ్‌ల కోసం వారం నుంచి జిల్లాలోని తహసీల్దార్లు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ జిల్లాకు చెందిన తహసీల్దార్లు వారి ఆసక్తిని కనబరచి పలువురు అనకాపల్లి, మరికొంతమంది విశాఖపట్నం జిల్లాలకు పోస్టింగ్‌లు కావాలని కోరారు. వారం క్రితమే విశాఖ జిల్లాలో తహసీల్దార్ల పోస్టింగ్ ప్రక్రియ పూర్తికాగా, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో ఈప్రక్రియను చేపట్టే క్రమంలో సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

# సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ మనో చౌదరి అన్నారు.
జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులకు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పైన సేవల, పని తీరు పైన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.
గ్రామీణ ప్రాంతాలలో అందత్వ నివారణ కొరకు శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ లో పనిచేస్తుందని జిల్లాలో అందత్వ నివారణ కోసం చేపట్టే కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని 26 మండలాలలో శంకర ఐ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరుగుతుందని సుమారు 3వేల 750 మంది క్యాట్రాక్ట్ సర్జరీ లు అవసరం ఉన్నాయని, ప్రతి మండలంలో వీరందరికీ సర్జరీలు అందించాలన్నారు. దీనికోసం కోసం క్యాంపుల నిర్వహణ తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రతి గురువారం మండలంలో ఒక ప్రాంతంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ తర్వాత జిల్లాలోని వైద్య అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఓపి /ఐపి సంఖ్య పెంచాలనీ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చేపడుతున్న, కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు 100 శాతం టీకాలు అందే విధంగా చూడాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 85 శాతం ఓపి ఉందని, 70 శాతం గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దృష్టి సారించి మరింత ఓపిని పెంచాలని, ఈ-సంజీవనిలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వెనకబడి ఉన్నాయని వాటి పైన దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మాతా శిశు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా తల్లి బిడ్డల పైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించి సేవలు అందించాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, ఆరోగ్య మహిళా క్లినిక్ల ద్వారా ప్రతి మంగళవారం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమయపాలన పాటించాలని, పాటించని వారి పైన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆనంద్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీకళ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులు, ఎఎస్ఓ, డిఎస్ఓ లు పాల్గొన్నారు.




## భారాస పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని వేళలో అండగా ఉంటుంది

### :జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్

తెలంగాణ పత్రిక దిశంబర్ 19,(ములుగు జిల్లా ప్రతినిధి )జాకారం గ్రామానికి చెందిన కాలే సంపత్ గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక నాయకుల సమాచారంతో విషయం తెలుసుకొని అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఏమి అధైర్య పడవద్దు అని చెప్పి భరోసా ఇచ్చారు.
ఏదైనా అవసరం ఉంటే పార్టీ,పార్టీ తరపున నాయకులు మేము మీకు అండగా ఉంటాం అని అన్నారుభారాస మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అంకుష్ కుమారునికి యాక్సిడెంట్ కాగా అతని ఇంటికి వెళ్లి వారి కుమారుడిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.జిల్లాలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు,భాధలు,ఎమైన అవసరాలు ఉంటే వారికి ఎల్లవేళలా భారాస పార్టీ,పార్టీ నాయకులు అంటారు అని పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన,అధైర్య పడవద్దు అనిఅన్నారు.ఈకార్యక్రమంలో జాకారం గ్రామ శాఖ అధ్యక్షుడు గంద్రత్ దామోదర్,మాజీ సర్పంచ్ దాసరి రమేష్,ములుగు మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అంకూస్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాసమల్ల సురేందర్,బండారి రమేష్ కొమ్మరాజు వెంకన్న,సుధమల్ల రవీందర్,పల్లెర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు,





### మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో

# భాష్పావాయువు ప్రయోగం

### మాక్ డ్రిల్ల్ లో భాగంగా వజ్ర వాహనం తో టియర్ స్మోక్ గ్యాస్ గ్రీనేడ్ ప్రయోగించిన సాయుధ పోలీస్ అధికారులు.

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక)అవాంఛనియ సంఘటనలు, గొడవలు, ప్రజలను ఇబ్బంది పెట్టేలా ధర్నాలు చేసినపుడు శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ వారు ఎలాంటి విధులు నిర్వహించాలి వారిని ఎలా అదుపులో పెట్టాలి, గుంపును ఎలా చేదారగొట్టాలి అని అంశం పె మాక్ డ్రిల్ల్, మాబ్ ఆపరేషన్ డ్రిల్ల్ నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకన్ ఆదేశాలమేరకు సాయుధ అధికారులచె మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త పారెడ్ గ్రౌండ్ లొ వజ్రా వాహనం తో టియర్ స్మోక్ గ్యాస్ ను ప్రయోగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.
మహబూబాబాద్ జిల్లా చాలా శాంతియుతమైన జిల్లా. మన జిల్లా లొ అందరూ ప్రజలు కలిసి మెలసి జీవిస్తారు అని అన్నారు.శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్,విజయ్ ప్రతాప్,ఆర్.ఐలు అనిల్, సోములు, ఎస్. బి సీఐ చంద్రమౌళి, టాస్క్ ఫోర్స్ సీఐ హతిరం, ఎస్. ఐ తహార్ బాబా బెల్ అఫ్ అర్మ్ సిబ్బంది పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పటే భారతీయ జనతా పార్టీ లక్ష్యం

### -బూత్ నిర్మాణల పత్తిష్టతతో స్థానిక సంస్థల ఎలక్షన్ల విజయలు

పాలకుర్తి డిసెంబర్19(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో శివం గార్డెన్లో ఈరోజు మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన శక్తి కేంద్రం ఇంచార్జిల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ.పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేయాలని.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా సభ్యత నమోదు జరిగిందని.జిల్లాతో పాటు నియోజకవర్గంలో కూడా అత్యధికంగా సభ్యత నమోదు జరిగిందని.ఇకనుండి సంస్థాగత బూత్ కమిటీల ఎలక్షన్ నిర్వహించాలని వారు అన్నారు.బూత్ కమిటీల పత్తిష్టతతోనే పాలకుర్తి నియోజకవర్గం లో స్థానిక సంస్థల్లో విజయాలు అందుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్.జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్.జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్. జిల్లా సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్. మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి. పెద్దగోని రాజు,మండల ప్రధాన కార్యదర్శిలు మారం రవి, వేల్పుల దేవరాజ్ %టంఎం% డైరెక్టర్ ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇంటి సర్వే నిర్వహించాలి



మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక )మునగాల మండలం గణపవరం ,తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వేను సూర్యాపేట జిల్లా గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ సింగ్, మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా గురువారం పరిశీలించారు. అయన మాట్లాడుతూ ఈనెల 25 వరకు అందరూ ఇంటింటి సర్వేను పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకతతో ఇంటింటి సర్వే చేయాల్సిందిగా, వెంట వెంటనే రిపోర్ట్ సబ్మిట్ చేయాల్సిందిగా సూచించారు. ఎవరైనా లబ్ధిదారులు అందుబాటులో లేనట్లయితే వెంటనే టామ్ టామ్ లేదా ఫోను వాట్సాప్ ద్వారా ఇందిరమ్మ కమిటీల ద్వారా తెలియజేసి హాజరు అయ్యి ఫోటో దిగాల్సిందిగా తెలియజేశారు. అనంతరం మునగాల హెడ్ క్వార్టర్లు గృహ నిర్మాణ శాఖ మోడల్ ఇల్లు స్థల పరిశీలన, మండల పరిషత్ కార్యాలయం పక్కన, మునగాల ఎంఆర్ఓ ఆఫీస్ నందు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ ధారా సినివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గణపవరం పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి ,తిమ్మారెడ్డి గూడెం పంచాయతీ కార్యదర్శి జావేద్, కొక్కిరేణి గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల వాజేడు లో. తాత్కాలిక పద్ధతిలో బోధనకు దరఖాస్తులు ఆహ్వానం

వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబరు 19. వాజేడు మండల కేంద్రంలో ములుగు జిల్లా వాజేడు మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్నటువంటి పిజిసిఆర్టి సివిక్స్ , పిజిసిఆర్టి ఇంగ్లీష్, పిజిసిఆర్టి నర్సింగ్ 2 పోస్టులకు ఈ విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు స్థానికులు అయి ఉండి అర్హత గల
మహిళ అభ్యర్థులు వారి యొక్క ధ్రువీకరణ పత్రాలతో తేదీ 20-12-2024 నుండి21-12-2024 రోజున కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం వాజేడు యందు స్పెషల్ ఆఫీసర్ గారికి వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించ వలసినదిగా ఆహ్వానించడం అయినది. పూర్తి వివరాలకు కేజీబీవీ వాజేడు స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సుజాత గారిని 9010117750 నంబర్ ను సంప్రదించగలరు.

## ఎంఐజీ టౌన్‌షిప్‌లకు ఆదరణ కరవు..!

విశాఖపట్నం: విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మధ్య తరగతి ప్రజల కోసమంటూ ప్రారంభించిన 'ఎంఐజీ టౌన్‌షిప్'కు పెద్దగా ఆదరణ లభించలేదు. విశాఖ జిల్లాలో నాలుగుచోట్ల లేఅవుట్లు వేస్తే కేవలం ఒక్కచోట మాత్రమే ప్రజలు ఆసక్తి చూపించారు. అక్కడ కూడా మొత్తం ప్లాట్లలో నాలుగో వంతు మాత్రమే అమ్ముడయ్యాయి. మిగిలిన చోట్ల ఎక్కడా కనీసం 20 దరఖాస్తులు కూడా రాలేదు. దాంతో వారికి కూడా పాలవలసలోనే ప్లాట్లు కేటాయించాలని అధికారులు భావిస్తున్నారు. 2022 డిసెంబరులో ఆనందపురం మండలంలోని మూడు గ్రామాల్లో ఎంఐజీ టౌన్‌షిప్‌లు ప్రకటించారు. రైతుల నుంచి పూలింగ్ విధానంలో భూములు సేకరించి పాలవలస, రామవరం, గంగసాని అగ్రహారం-1, గంగసాని అగ్రహారం-2 పేరుతో లేఅవుట్లు వేశారు. దరఖాస్తులు ఆహ్వానించారు. ప్లాట్లను 150 గజాలు, 200 గజాలు, 240 గజాలుగా విభజించారు. ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు చేసుకుంటే 20శాతం రాయితీతో ఇస్తామని ప్రకటించారు. విస్తృత ప్రచారం చేశారు. అయితే ఈ నాలుగు లేఅవుట్లలో కేవలం పాలవలస లేఅవుట్‌పైనే పలువురు ఆసక్తి చూపారు. ఇది అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిలో టోల్‌గేట్‌కు సమీపాన ఉండడంతో ఎక్కువ మంది మక్కువ చూపారు. -పాలవలసలో 77.32 ఎకరాల విస్తీర్ణంలో 472 ప్లాట్లు వేశారు. చదరపు గజం ధర రూ.14,500 ఖరారు చేశారు. దరఖాస్తులు ఆహ్వానించారు. గడువు పెట్టారు. పెద్దగా ఆదరణ లేకపోవడంతో గడువు నిబంధన తొలగించారు. ఆసక్తి ఉన్నవారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రకటించారు. మొత్తంగా ఆ లేఅవుట్‌లో 164 ప్లాట్లను లాటరీ విధానంలో దరఖాస్తుదారులకు కేటాయించారు. ఇంకా 308 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. పాలవలస తప్ప మిగిలిన మూడు లేఅవుట్లకు పెద్దగా ఆదరణ లేకపోవడంతో వాటిని అభివృద్ధి చేయకుండా అలాగే ఉంచేశారు. ఆ మూడింటికి వచ్చిన 29 మంది దరఖాస్తుదారులకు పాలవలసలో ప్లాట్లు కేటాయించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆడ్ బిట్ల వేలంపై దృష్టిపెట్టిన అధికారులు ఆ తరువాత పాలవలసలో మిగిలిన ప్లాట్ల విక్రయానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు.

## హెూరాహెూరీగా స్థాయీ సంఘం పోరు!

విశాఖపట్నం: జీవీఎంసీ స్టాండింగ్ కమిటీకి ఎన్నిక జరగనున్నది. అందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. కౌన్సిల్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇంచుమించు సమానబలం ఉండడంతో ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. స్టాండింగ్ కమిటీలో పది స్థానాలు ఉండగా కూటమి నుంచి పది మంది, వైసీపీ నుంచి పది మంది పోటీలో నిలిచారు. వైసీపీకి చెందిన 12 మంది కార్పొరేటర్లు ఇటీవల టీడీపీ, జనసేనల్లో చేరారు. దీంతో కూటమి బలం ప్రస్తుతం 47కి పెరిగింది. అదే సమయంలో వైసీపీ బలం 48కి తగ్గింది. సీపీఐ, సీపీఎం కార్పొరేటర్ల వైఖరి ఇంకా తేలాల్సి ఉంది. కాగా కౌన్సిల్‌లో ప్రస్తుతం 97 మంది కార్పొరేటర్లు ఉండడంతో స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎవరైనా విజయం సాధించాలంటే కనీసం 49 ఓట్లు దక్కించుకోవాల్సి ఉంటుంది. అంటే వైసీపీకి ఒకరు, కూటమికి ఇద్దరు అదనంగా ఓటు వేయాల్సి ఉంటుంది. అయితే వైసీపీ నుంచి మరో ఆరుగురు కార్పొరేటర్లు మంగళవారం టీడీపీ, జనసేన పార్టీల్లో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అది వాస్తవమైతే కూటమి అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడకేనని అభిప్రాయం వ్యక్తమవుతున్నప్పటికీ క్రాస్ ఓటింగ్ భయం కూడా వెంటాడుతోంది. కొత్తగా ఆరుగురు కార్పొరేటర్లు టీడీపీ, జనసేనల్లో చేరుతున్నందున తమ బలం 53కి పెరుగుతుందని, తమలో ఒకరిద్దరు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినా ఇబ్బంది ఉండదని కూటమి నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

# రామగుండం సర్కిల్, మరియు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ శ్రీనివాస్ ఐపిఎస్

## -ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి-పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.



రామగుండం // డిసెంబర్ 19// తెలంగాణ పత్రిక వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్, రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గురువారం తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి , ఎసిపి తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు . అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్స్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి , సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖిల్లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్.,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండం ఎస్ఐ సంద్యారాణి ,ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ ,అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు

# నిండు రాజ్యసభలో అమితాషా క్షమాపణ చెప్పాలి

## - పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను రాజ్యసభ లో కించపరిచిన అమితాషా క్షమాపణ చెప్పాలని పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్.. అని ఇన్ని సార్లు భగవంతుడి పేరు తలచుకొంటే ఏడేడు జన్మలు వారికి స్వర్గంలో స్థానం లభించేదన్నారని హెూం మంత్రిగా అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు.బహిరంగ సభల్లో రాజ్యాంగ నిర్మాతను హేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్నారనే అహంకారంతో అంబేద్కర్ను అవమాన పరుస్తున్నారని తెలిపారు. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు బాధపడుతున్నారన్నారు.అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బైరు శైలందర్,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్,రాష్ట్ర కాంగ్రెస్ నా యకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలగాని బాలు గౌడ్, డిసిసి కార్యదర్శిలు రుద్రంగి రవి, నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్, చిరివెళ్ల శభరి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు నాని తదితరులు పాల్గొన్నారు.

# .. గ్రామాల అభివృద్ధి ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించడం లేదు..

## .. పూర్తి విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలి..

## ..కలెక్టర్ కు వినతి పత్రం అందించిన మంగలి చంద్రమౌళి.



..గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 19..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో సపాయి సిబ్బంది దాదాపుగా 25 మంది పనిచేస్తున్నారు వీరికి గత ఆగస్టు నెలలో సిబ్బంది డ్రెస్సుల కొనుగోలు కోసం గంభీరావుపేట గ్రామపంచాయతీ జీరో అకౌంట్ నుండి ఒక లక్ష 93 వేల రూపాయలను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తో పాటు పంచాయతీ కార్యదర్శి లు డబ్బులను డ్రా చేశారు అట్టి డబ్బులతో బట్టలను ఖరీదు చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిలువ చేశారు సిబ్బంది ఎన్నిసార్లు అడిగినా బట్టలు ఇవ్వక పొగ సిబ్బందికి సబ్బులు చేతి తొడుగులు ఇవ్వడం లేదు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆటోలు ట్రాక్టర్లు రిపేరు చేయించామని చెబుతున్నారు అట్టి ఆటోలకు ట్రాక్టర్లకు కంపెనీ వారంటీ ఉండగా బయట చేయడం ఎందుకు ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి గ్రామాలలో నివసించకుండా పక్క జిల్లాలో నివసించుకుంటూ ఇక్కడ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తూన్నారు మండల అధికారి సమయపాలన పాటించాలి విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి ప్రజలకు జవాబుదారీగా మండలంలోని గ్రామాల పారిశుద్ధ వీధి దీపాలు మరియు నీటి సరఫరా లో అసౌకర్యంగా పనులను పర్యవేక్షణ చేయాలి గ్రామాల అభివృద్ధి కార్యక్రమం ప్రజా పాలన ప్రోగ్రాం నిర్వహించాలి ఇట్టి విషయలలో పూర్తి విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చంద్రమౌళి కలెక్టర్ ని కోరారు

# కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై కేసు నమోదు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):-2022-23 సంవత్సరం రబీ సీజన్ కు సంబంధించి వేలంలో ధాన్యం కోటాను దక్కించుకున్న రైస్ మిల్లర్లు కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరం రబీ సీజన్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు 63 వేల 144 మెట్రిక్ టన్నుల ధాన్యంకు వేలం పాడుకోవడం జరిగిందని, ఈ నెల 18వ తేదీ వరకు 16 శాతంతో 10 వేల 268 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అందించడం జరిగిందని, ఇంకా 52 వేల 876 మెట్రిక్ టన్నులు బకాయి ఉన్నారని, లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లాలోని 23 రైస్ మిల్లర్లు వేలం సంబంధిత నగదు, నిర్దేశిత లక్ష్యం కనీసం 50 శాతం పూర్తి చేయని పక్షంలో ఈ నెల 21వ తేదీ శనివారం సంబంధిత మిల్లర్లు, పూచికత్తు ఉన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 2022-23 రబీకి సంబంధించి 103 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం బకాయి ఉన్నారని, ఈ విషయంపై తక్షణమే స్పందించని పక్షంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం

## - ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలి- విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరాలు అందుకోవాలి -రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి.చిన్నా రెడ్డి- రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి అన్నారు.డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని,వనపర్తిలోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్ లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మిదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు.ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు.జిల్లాలో విద్యా వికాసానికి తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ,మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు.రాష్ట స్త్రాయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు.అనంతరం క్రీడల్లో మొదటి,రెండవ,తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్ లు బహుకరించారు.జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి.కిరణ్,డి.పి ఆర్.ఒ సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19:గురువారం సోమార్ పేట గ్రామానికి చెందిన బిఆరెఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూగులోత్ రమేష్ అనారోగ్య రీత్యా చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే . ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ హుటాహుటిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 10000, పదివేల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. వారి వెంట మాజీ జడ్పీటీసీ మినుకురి రాంరెడ్డి గారు, మాజీ రైతు బంధు కన్వీనర్ భూక్య నర్సింలు,మండల జనరల్ సెక్రటరీ రాజాగౌడ్, మాజీ మండల కోప్షన్ అబ్దుల్ ఖాన్, మాజీ గజ్యానాయక్ తండా సర్పంచ్ హేంజినాయక్, మాజీ కాకుల గుట్ట సర్పంచ్ హేమ్లా నాయక్, మాజీ ఘన్పూర్ ఎంపీటీసీ శ్రీనివాస్, గజ్యా నాయక్ తండా గ్రామ జనరల్ సెక్రటరీ భూక్యా భాస్కర్ వారి వెంట ఉన్నారు.

# రేవంత్ కుట్రలు సాగవు

## - కేటీఆర్ పై అన్యాయంగా కేసులు నమోదు.- ప్రతిపక్షాల గొంతును అణిచేందుకు ప్రయత్నం.- అసెంబ్లీ వేదికగా కేటీఆర్ చేసిన సవాల్ కు పారిపోయిన సీఎం.- చర్చ పెడితే నిజాలు ప్రజలకు తెలుస్తాయని కాంగ్రెస్ కు భయం- కాంగ్రెస్ సర్కార్ నిరంకుశత్వంపై పోరాటం చేస్తాం- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక)భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కేటీఆర్ పై అక్రమంగా కేసులను బనాయిస్తున్నారన్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేసుతో హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ దాన్నీ జీర్ణించుకోలేక లేనిపోనివి సృష్టించి బద్నాం చేసే కుట్రలకు పాల్పడుతుందన్నారు. అసెంబ్లీ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారని, కానీ కాంగ్రెస్ బయపడి చర్చ పెట్టకుండా పారిపోయిందన్నారు. అసెంబ్లీలో చర్చ పెడితే ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఎక్కడ నిజాలు ప్రజలకు తెలిసిపోయి కాంగ్రెస్ కుట్రలు బయటపడతాయని, అందుకే చర్చ పెట్టకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ పై అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని, ఇది ముమ్మాటికి కుట్రపూరితమేనని విమర్శించారు. ఓఆర్ఆర్ పై సిట్ విచారణ అంటూ సీఎం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఔటర్ టెండర్ ల విషయంలో అవకతవకలు జరగలేదని, చట్ట ప్రకారంగా గత ప్రభుత్వం ముందుకు వెళ్లినట్లుగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై పోరాడేందుకు భారాస శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రానుంది భారాస సర్కార్ అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

# కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

## అధికారులకు ఆదేశాలు.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 19:ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె అన్నారు.

గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం బట్టు గూడెం, పెద్దఊర మండల కేంద్రాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ప్రజలు, సర్వే బృందాలకు సర్వే సందర్భంగా ఏవైనా సందేహాలు తలెత్తినా లేదా సాఫ్ట్ వేర్ సమస్యలు ఉత్పన్నమైనట్లయితే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని, అలాగేఈ -జిల్లా మేనేజర్ కు తెలియజేసి వాటిని అధిగమించాలని చెప్పారు. చిన్న చిన్న సమస్యలను స్థానిక ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన సందర్భంగా దరఖాస్తుదారు లేని సమయంలో పాక్షికంగా అప్లోడ్ చేయాలని, దరఖాస్తుదారుకు సమాచారం అందించి వారు అందుబాటులో ఉన్నప్పుడు ఫోటోతో సహా పూర్తి డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని సర్వే బృందాలకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే సందర్భంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసిన దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి అప్లోడ్ చేసిన వివరాలను ఆన్లైన్లో పరిశీలించారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దవూర ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇసుక క్వారీ నిర్వహణకు పిసా గ్రామ సభ ఆమోదం



వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబరు 19.ములుగు జిల్లాలోని వాజేడు మండలంలో చెరుకూరు గ్రామపంచాయతీలో పిసా గ్రామ సభ మండల పంచాయతీ శ్రీకాంత్ నాయుడు అధికారి అధ్యక్షతన నిర్వహించారు .గ్రామపంచాయి తి లో 501 గిరిజన ఓటర్లు ఉండగా గ్రామసభలో ఇసుక క్వారీ ని సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పూర్తి స్థాయి కోరం ఉందని అధికారులు ప్రకటించారు.చేతులెత్తి క్వారిని అమోదించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ,ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు,ఇంచార్జి పంచాయతీ సెక్రటరీ, హాజరయ్యారు.

## కస్తూర్బా గాంధీ పారశాల వాజేడు లో. తాత్కాలిక పద్ధతిలో బోధనకు దరఖాస్తులు ఆహ్వానం



వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబరు 19. వాజేడు మండల కేంద్రంలో ములుగు జిల్లా వాజేడు మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్నటువంటి పిజిసిఆర్టి సివిక్స్ , పిజిసిఆర్టి ఇంగ్లీష్, పిజిసిఆర్టి నర్సింగ్ 2 పోస్టులకు ఈ విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు స్థానికులు అయి ఉండి అర్హత గల మహిళ అభ్యర్థులు వారి యొక్క ధ్రువీకరణ పత్రాలతో తేదీ 20-12-2024 నుండి21-12-2024 రోజున కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం వాజేడు యందు స్పెషల్ ఆఫీసర్ గారికి వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించవలసినదిగా ఆహ్వానించడం అయినది. పూర్తి వివరాలకు కేజీబీవీ వాజేడు స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సుజాత గారిని 9010117750 నంబర్ ను సంప్రదించగలరు.

## కొండపాకలో సిఎంకప్ జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీలు ఘనంగా ప్రారంభం



కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ పోటీలు జోనల్ స్థాయిలో గురువారం కొండపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ శ్రీనివాసరెడ్డిలు హాజరయ్యారు. స్థానిక హెచ్ ఎం సముద్రాల శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్థానిక పిడి నర్ర భాస్కర్ రెడ్డి క్రీడలను పర్యవేక్షించారు. బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు కృష్ణ తదితరుల బృందం పాల్గొన్నారు. జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలు లాల్ బహదూర్ స్టేడియంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్పు లో ప్రధమ బహుమతి గెలుపొందిన తుంగతుర్తి మైనార్టీ విద్యార్థులు

తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్19: సూర్యాపేట జిల్లా : కేంద్రంలో మంగళవారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్పు ఆటల పోటీలలో తుంగతుర్తి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు సీఎం కప్పు లో మొదటి బహుమతి గెలుచుకున్నారు పోటీలో పాల్గొన్న ఏడుగురు విద్యార్థుల లొ రాష్ట్ర స్థాయి కి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. తుంగతుర్తి పిడి. మహేష్ సహకారంతో తుంగతుర్తి క్రీడాకారులు సయ్యద్. ఇషాక్, మల్లెపాక. దామోదర్, షైక్. ఇమామ్ పాషా, గణేష్, ఆటలొ కీలక పాత్ర పోషించి గెలుపొందారు.





## ఆలయాలను నిర్మిద్దాం...! సనాతన ధర్మాన్ని కాపాడుదాం...

## ఆలయాల నిర్మాణానికి అందరూ సహకరించాలి

### నమః శివాయ...

### ఆదర్శచార్యులు..





కేసముద్ర ప్రతినిధి, డిసెంబర్ 19( తెలంగాణ పత్రిక)కేసముద్రం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మరియు శివాలయం మరియు సరస్వతి దేవి దేవాలయాల నిర్మాణానికి గాను చందాలు వసూలు చేయడం జరుగుతున్నది చందాలో భాగంగా ఆరెందుల నమః శ్శివాయ.. వారి యొక్క తండ్రి జ్ఞాపకార్థం కీర్తిశేషులు. వీరభద్రా చారి జ్ఞాపకార్థం ఈ మూడు దేవాలయాల నిర్మాణానికి గాను ఆలయ నిర్మాణానికి మరియు అనంతరం నీటి వసతులు కల్పించాలని మంచి సంకల్పంతో బోరు వేయిస్తానని చందా బుక్ ద్వారా హామీ ఇవ్వడం జరిగింది.చందా బుక్ లో రాయడం జరిగింది.

అలాగే వారితో పాటు విలేజ్ పురోహితులు కందాలపు ఆదర్శ చార్యులు తండ్రి శ్రీనివాసచార్యులు వీరు ఆలయ నిర్మాణానికి 25000వేల రూపాయలు ఆలయాల నిర్మాణానికి విరాళం ఇవ్వడం జరిగింది.

అనంతరం వీరు ఇరువురు మాట్లాడుతూ ఆలయ నిర్మా ణాలకు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని మన సానా తన ధర్మాన్ని కాపాడుకోవాలని ఇది మన మన గుడి మన ఊరు గుడి అని అందరూ భావించాలని అలా అనుకున్నప్పుడే ఏదైనా సాధ్యం అవుతుందని ఈ గుడి నిర్మాణానికి కృషి చేస్తున్న ఉల్లి రాజేశ్వరరావు, చిట్టోజు రమణాచారి, ఉల్లి వెంకటేశ్వర్లు, బొల్లోజు శ్రీనివాస్ చారి, బొల్లోజు నరసింహ చారి, బుల్లోజు రమేష్ , కందుకూరి రమేష్ చిట్టోజు యాకయ్య చారి, మరియు సభ్యులు ఆలయ నిర్మాణానికి ఎంతో కృషి చేస్తున్నారని వారిని ప్రశంసిస్తూ ఆలయాల నిర్మాణ కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఇంకా మునుమందు ఆలయ నిర్మాణానికి ఎంతో తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆలయాల నిర్మాణానికి సహకారాలు అందిస్తున్న వారి కుటుంబ సభ్యులకు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఆ కుటుంబా నికి ఉండాలని అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు సిరిసంపదల అనుగ్రహం వారికి లభించాలని విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

## మాల మహానాడు అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోతంగల్ అధ్యక్షుడు రాహుల్ ముందస్తు అరెస్టు.

పోతంగల్( తెలంగాణ పత్రిక) డిసెంబర్ 19.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో పోతంగల్ మండలం మాల మహానాడు అధ్యక్షులు రాహుల్ సొన్ కాంబ్లే ను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. రాహుల్ మాట్లాడుతు.... కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తూ మహానాడు ఉద్యమానికి అణిచి వేసి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారో మాల సోదరులు చూస్తూ ఉన్నారనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒకటే హెచ్చరిక జారీ చేస్తునమని మా మాలల ఓట్లపై గద్దెనెక్కిన సిఎం రేవంత్ రెడ్డి ఈరోజు అదే మాలలను వర్గీకరణ పేరుతో అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీకి మాలల ఓట్లు వేసే పరిస్థితి ఉ




ండబోదని చెప్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

## ఆల్ మదత్ ఉమ్మతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక ):సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఆల్ మదత్ ఉమ్మతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను ప్రతినెల నిర్వహిస్తున్నారు. 11-11-2018 న సుమారు 2500 మంది సభ్యులతో ప్రారంభించారు. గజ్వేల్, సిద్దిపేట, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన సభ్యులు ఫౌండేషన్ తో డబ్బులు జమ చేసి నిరుపేద ముస్లిం 60 కుటుంబాలను దత్తత తీసుకుని ప్రతినెల 18 వందలు విలువచేసే నిత్యవసర సరుకులు అందజేస్తున్నారు. గజ్వేల్, తునికి ఖాల్సా, బంగ్లా వెంకటాపూర్, మక్త మాసాన్ పల్లి, నెంటూర్, వర్గల్, వడ్డేపల్లి, జగదేవ్ పూర్, మంగోల్, ప్రజ్ఞాపూర్ గ్రామాల్లో అందజేస్తున్నారు. అలాగే నిరుపేద వధువులకు లక్ష యాభై వేల రూపాయలు ఖర్చు చేసి వివాహాలు జరిపిస్తున్నారు. ఇప్పటికీ 43 వివాహాలు చేశారు. పేద వాళ్లకు వైద్య ఖర్చు నిమిత్తం కూడా డబ్బులు అందజేస్తున్నారు. ప్రతి రంజాన్ కు తొమ్మిది లక్ష రూపాయల వ్యయంతో 60 పేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 8000 రూపాయల నగదు నిత్యావసర సరుకులు వాలంటీర్ల ద్వారా అందజేస్తున్నారు.

- సంపాదించిన దాంట్లో పది శాతం నిరుపేదలకు



ఆల్ మదత్ ఉమ్మతి ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ పాష (అజార్) మాట్లాడుతూ ఆల్ మదత్ ఉమ్మతి ఫౌండేషన్ ఏర్పాటు చేసుకుని సభ్యులమంతా తాముసంపాదించిన దాంట్లో పది శాతం నిరుపేదలకు అందజేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల నుండి ఒక కోటి 86 లక్షల రూపాయలను సభ్యుల సహకారంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, నిరుపేద ముస్లిం వధువులకు వివాహాలు ఇప్పటివరకు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## మున్సిపల్ పరిధిలలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19: గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శానిటేషన్, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పన్నుల వసూళ్లు, అమృత్ పథకం, ఇంజనీరింగ్ పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకం, వీధి లైట్లు, ఇంటింటి చెత్త సేకరణ, అడ్వర్టైజ్మెంట్ల పై పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధుల్లో శానిటేషన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలని తెలిపారు. ముఖ్యంగా కమర్షియల్ ప్రాంతాల్లో చెత్తను రోజువారీ తీయాలని అన్నారు. నాటిన మొక్కలకు రోజువారీ వాటరింగ్ జరగాలని, రెండు షిఫ్ట్ లో వాటరింగ్ పోయాలని తెలిపారు. రూట్ వారీగా సిబ్బందికి డ్యూటీలు వేయాలని తెలిపారు. ఇంటి పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని తెలిపారు. రెగ్యులర్ తో పాటు పెండింగ్ ఏరియర్స్ కూడా వసూలు చేయాలని తెలిపారు. అలాగే ట్రేడ్ లైసెన్సుల పన్నులు వసూళ్లు చేయాలన్నారు. నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా నిరంతరం సరఫరా చేయాలనీ తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన




నిధులతో పనులు పూర్తిచేసి ఫోటోలు, నిధుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు. అధికారికంగా హోర్డింగ్ ఏర్పాటు చేసినట్లు గమనించామని, వాటిని తొలగించాలని, అడ్వర్టైజ్మెంట్ చార్జీలు వసూలు చేయాలని సూచించారు. అమృత్ పథకం, వివిధ పథకాల క్రింద మంజూరైన పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో అవసరమైన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని తెలిపారు. వీధి లైట్లు వెలిగే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు శ్రీహరి, స్పందన, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, మేనేజర్లు, పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ ఐటీ టవర్ ను సందర్శించిన ఐఏఎస్ అధికారి భవేశ్ మిశ్రా

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 19:నల్లగొండ ఐటీ టవర్ ద్వారా ఉద్యోగులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ సెక్రటరీ,ఐఏఎస్ అధికారి భవేశ్ మిశ్రా అన్నారు.గురువారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి హైదరాబాద్ రహదారిలో ఉన్న ఐ టి టవర్ ను సందర్శించారు.నల్లగొండ ఐటీ టవర్ చాలా బాగుందని,ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని,ఇందుకుగాను ఉద్యోగులను గుర్తించడంతోపాటు, 20 బ్యాచ్ లు గా విభజించి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ కు సూచించారు. జపాన్ కు చెందిన ఒక కంపెని తన కార్యకలాపాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఐటి టవర్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలను



త్వరితగతిన రూపొందించడమే కాకుండా, కంప్యూటర్ సాఫ్ట్వేర్ పనులు సులభతరం అవుతాయనిచెప్పారు .జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఐ టి టవర్ మేనేజర్ నాగరాజు, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్ ఉన్నారు.

## దట్టమైన మంచులో బోల్తాబడ్డ కోళ్ల సప్లై చేసే లారీ








తుంగతుర్తి : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 19 తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండల సమీపంలో మైబాద్ నుండి వరంగల్ కు వెళుతున్న కోళ్ల సప్లై చేసే టీఎస్ 06 యూ ఈ 1750 నెంబర్ గల లారీ ఉదయం 5:30 గంటల ప్రాంతంలో దట్టమైన పొగ మంచు వలన ప్రమాదవశాత్తు బోల్తా పడింది. లారీలో డ్రైవర్ తో పాటు ఇద్దరు వ్యక్తులు ఉన్నారు అదృష్టవశాత్తు లారీ లో ఉన్నవాళ్లు స్వల్ప గాయాలతో పెను ప్రమాదం నుండి బయటపడ్డారు కానీ రెండు లక్షల రూపాయల కోళ్ల నష్టం జరిగిందని అక్కడే ఉన్న లారీ డ్రైవర్ తెలియజేశారు.

## సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):-ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో ఎంపికైనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్-వరంగల్ తో కలిసి డ్రోన్ ఏరియల్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా అమృత్ 2.0 సంబంధించి నివేదిక అందిన మాస్టర్ ప్లాన్ లో మార్పులు చేసి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫా?న్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు బ్యాంకు రుణాల లక్ష్యాల విషయంపై సమీక్ష సమావేశం

### వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా స్వయం సహాయక మహిళా బృందాలకు సెర్ప్ ద్వారా అమలవుతున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల లక్ష్యాల విషయమై ఏపీఎంలు,సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ఇందిరా మహిళా శక్తి లో భాగంగా సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని ఆదేశించారు.డిసెంబర్ 31 లోపు 90 శాతం రుణ లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా,మహిళా సంఘాల్లో లేని వారిని గుర్తించి వారితో కొత్తగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని పానగల్ మండల ఏపీఎంను సస్పెండ్ చేయాలని,గోపాల్పేట మండలం ఏపీఎంకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ రుణాల మంజూరీ విషయంలో బ్యాంకుల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఎల్డీఎంకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి,లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ఏపీఎంలు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్

## - అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి- పాలడుగు నాగార్జున కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 19:దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు



చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా బొల్లు రవీందర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపక లక్ష్మీనారాయణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మనుపటి బిక్షం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ వ్యాకస జిల్లా నాయకులు మన్నెం బిక్షం నాయకులు పరిపూర్ణ చారీ అద్దంకి రవీందర్ జిల్లా అంజయ్య అవుటా రవీందర్ శంకర్ శివ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఫ్ చెక్కులు పంపిణీ

## - బీఆర్ఎస్ రాష్ట్రయువజన నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి



దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్19(తెలంగాణ పత్రిక):నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకంహొఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు.గురువారం దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలో లబ్ధిదారులకుహొముఖ్యమంత్రి సహాయని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన అరికల పెంటయ్య రూ.33 వేలు, వడ్డేపల్లి గ్రామానికి చెందిన జయమ్మ రూ.43,500 సీఎం సహాయనిది చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడంజరిగిందన్నారు.బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైట్క ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గురు ప్రసాద్, మైనార్టీ నాయకులు రఫీ,పుట్ట నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 19:ఇందిరమ్మ ఇండ్ల సర్వే, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, వివిధ రకాల జబ్బులతో వస్తున్న వారి వివరాలు, ప్రసవాలు, ఇతర పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్లు, మందులు అన్నిటిని పరిశీలించారు.గర్భిణీ స్త్రీలకు నిర్వహించే పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నెలనెలా రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. అదేవిధంగా చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు,వివిధ రకాల వ్యాధులతో వచ్చే ప్రజలకు సరైన వైద్య చికిత్సలు అందించాలని చెప్పారు. కాగా పీఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేరని తెలుసుకుని తక్షణమే డిప్యూటేషన్ పై స్టాఫ్ నర్స్ ను ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. అంతేకాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోనే స్టాఫ్ నర్స్ నివాసం ఉండేలా నివాస గృహాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆమె చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం పోతిరెడ్డిపల్లి లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్వే



సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, ఇతర వివరాలను ఆమె సర్వే బృందాలను అడిగి తెలుసుకున్నారు .సర్వేలో ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, అలాగే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4251442 కు ఫోన్ చేయాలని చెప్పారు .సర్వే విషయాన్ని ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లతో సహా సర్వే బృందాలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. గతంలో ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోనట్లయితే ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో ఉన్న ప్రజాపాలన మీ - సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రావు ,ఎం పి డి ఓ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల్లారా మీ డ్రామాలు ఆపండి..!

## - బిఆర్ఎస్ నేతల డ్రామాలను ప్రజలు ఎవరు నమ్మరు- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):గత బిఆర్ఎస్ పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోని, స్పందించని మీరు లగచర్ల రైతులను అడ్డం పెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేస్తారా అంటూ గజ్వేల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్ గౌడ్ బిఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాము అభివృద్ధి వైపు పయనిస్తుంటే అడుగడుగునా అడ్డుపడుతూ ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతల డ్రామాలు రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితి లో లేరని రమేష్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ గత పాలనలో చెరువులు, కుంటలు, కబ్జాలకుగురై అక్రమ నిర్మాణాలు వెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుని భవిష్యత్తు తరాలకు సహజ సంపదను సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని, కొంతమంది రాజకీయ ముసుగులో ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. గత పాలనలో మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల జీవితాలు అగమ్య గోచరంగా మారితే పరామర్శించే నాయకుడు, ఆదుకునే నాయకుడే లేడని అధికారం కోల్పోయాక లగచర్ల రైతులు గుర్తొచ్చారా అని గత ప్రభుత్వంపై, బిఆర్ఎస్ నేతలపై జంగం



రమేష్ గౌడ్ ఘాటుగా ప్రశ్నించారు. మల్లన్న సాగర్ భూనిర్వాసిత గ్రామమైన వేములగట్ గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి తనకు నష్టపరిహారం అందలేదని మనోవేదనతో తన ఇంటి వాసాలతోనే చితి పేర్చి ఆత్మహత్యకు పాల్పడింది మీ పాలనలో కాదా అని నిలదీశారు. నష్టపరిహారం అందక మీ పాలనలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడింది గుర్తులేదా గత పాలకులను ఘాటుగా ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక రైతుల పక్షాన పోరాడుతామని మొసలి కన్నీరు కారుస్తూ లగచర్లలో రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

నంగునూరు, డిసెంబర్ 19 (తెలంగాణ పత్రిక):విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి అని అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యుడు జానయ్య అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా పదవ తరగతి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా విధులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గా తేజేశ్, వైస్ ప్రిన్సిపాల్ గా రామ్ చరణ్, జిల్లా కలెక్టర్ గా శ్రీనాథ్, ఆదర్శ పాఠశాలల అడిషనల్ డైరెక్టర్ గా ప్రణీత, జిల్లా విద్యాశాఖ అధికారిగా సంజన, మండల విద్యాధికారిగా అర్షద్ వ్యవహరించారు. ఒకరోజు అధ్యాపక విధులు నిర్వహించిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు. అధ్యాపకులు ప్రతిరోజు నిర్వహిస్తున్న విధులు ఎంత కష్టతరమో తమ మాటల్లో చెబుతూ.... జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువులకు ఎందుకు ఇచ్చారో తమకు ఒక్కరోజు విధులు



నిర్వహించడం ద్వారా తెలిసిందని చెప్పారు. అధ్యాపకులు చూపిన మార్గంలో నడిచి భావి భారత పౌరులుగా ఎదుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, రజిని, శ్రీనివాస్, పవన్ , ప్రభాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ జానయ్య జ్ఞాపికలు అందజేశారు.

# గురుకుల విద్యార్థిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్19 (తెలంగాణ పత్రిక ) కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుకు గురైన విద్యార్థిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు కోరుట్ల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని కృష్ణారావు పరామర్శించి తగిన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు విద్యార్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం గురుకుల లా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు అంతకుముందు పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జువ్వాడి కృష్ణారావు సందర్శించి పాఠశాల విద్యార్థులతో భోజనము ఇతర వసతుల గురించిఅడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జెట్టి లింగం తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ నాగభూషణం లింబాద్రి నర్సయ్య ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

# హెూరా హెూరీగా కబడ్డీ పోటీలు

మఠంపల్లి, డిసెంబర్ 19(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామంలో ఇమ్మానియెల్ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు నియోజకవర్గాల కబడ్డీ పోటీలు గురువారం హెూరా హెూరీగా కొనసాగుతున్నాయి. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈయొక్క పోటీలు అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.



# ఆపదలో ఆదుకోవడమే నిజమైన స్నేహానికి అర్థం

దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్19(తెలంగాణ పత్రిక):స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్నట్లు స్నేహితులు ఆపదలో ఉంటే ఆదుకోవడమే నిజమైన స్నేహానికి అర్ధమని నిరూపించారు.ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు తమ స్నేహితురాలు బాల్ లక్ష్మి భర్త ఎర్రుల నర్సింలు ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకుని బాల్ లక్ష్మి కి చేదోడు వాదోడుగా నిలవాలని స్నేహితులందరూ కలసి గురువారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాల్ లక్ష్మి స్నేహితులు మాట్లాడుతూ స్నేహితులు అనగానే పార్టీలు సినిమాలు, షికారులు చేయడమే కాదు కష్టసుఖాలలో అండగా నిలవడమే నిజమైన స్నేహం అనిపిస్తుంది.2001- 2002 పదవ తరగతి బ్యాచ్ ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన స్నేహితురాలు బాల్ లక్ష్మి భర్త అకాల మరణం చాలా బాధాకరమని వారిద్దరి పిల్లలకు తండ్రి లేని లోటు తీర్చలేమన్నారు.ఇట్టి విషయం తెలుసుకుని వారి కుటుంబానికి స్నేహితులుగా అండగా నిలవాలని 5 లీ. మంచి నూనె, 50 కిలోల బియ్యం, రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.అధైర్య పడవద్దని పిల్లలను,



ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు తాడెంహొకనకయ్య, పొట్ట స్వామి, శ్రీరామ్, సత్యనారాయణ, యువనేస్ రాజు, శ్రీలత, రాజేశ్వరి, జ్యోతి, భార్గవి, సత్యలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న జరిగే తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సును విజయవంతం చేయండి

## జగిత్యాల ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్



తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 19 జగిత్యాల జిల్లా ప్రతినిధి: జగిత్యాల జిల్లా కేంద్రంలోని పత్రికా మిత్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ 21వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ హాల్లో జరగబోయే తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సుకు మన జగిత్యాల ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామీణ కళాకారులు ఉద్యమ కళాకారులు హాజరై తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యత చాటాలని కోరడం జరిగింది గత ప్రభుత్వాలు తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంత కళాకారులను చిన్నచూపు చూడడం వల్ల వారు సరైనటువంటి ఆదరణకు నోచుకోలేదు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు గ్రామీణ ప్రాంత కళాకారులకు సరైనటువంటి న్యాయం జరుగుతుందని సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల గ్రామీణ కళాకారుల

ఐక్యత చాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి జగిత్యాల జిల్లా ఉద్యమ కారులు ఉపాధ్యక్షులు రాగుల రాజు,తన్నీరు సత్యం రావు

జనగాం రాజి రెడ్డి కొండ్రా ప్రేమ్ కుమార్ అరుముల్లా ఉమేందర్ ,భారతపు లింగారెడ్డి గాజుల శ్రీనివాస్ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు బొక్క గంగాధర్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కందల్లే అంజి తదితరులు పాల్గొన్నారు.